శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రయిమరీ క్రెడిట్ సొసైటీస్‌కు యెన్నికలు జరగవు. అట్లాగే యీ చేనేత సొసైటీస్‌కు అప్పీలు ఉంది కనుక వీటికి కూడా యెన్నికలు జరగవు. ఇక చిన్న చిన్న సొసైటీస్‌కు యెన్నికలు జరుగుతాయి. తప్ప మిగిలిన వాటికి యెన్నికలు జరగవు. ఈ ప్రయిమరీ సొసైటీస్‌కు సింగిల్‌విండో పథకం యెప్పుడు వస్తుందో కాని అవి వచ్చినప్పుడే యెన్నికలు పెడతామంటే యీ లోగా రైతులు యిబ్బందిపడతారు. దయచేసి యీ ప్రయిమరీ సంస్థలకు యెన్నికలు జరిపించండి. ఈ సింగిల్‌విండో పథకం వచ్చినప్పుడు ఆ నాడు కండమన్నను. అటువంటి ప్రొవిజన్ పెట్టుకొని చేయండి. వీటిని యేమీ తెలియని అధికారులు చేతిలో పెట్టవద్దు. అది మానుకొని ప్రాథమిక సంస్థలకు వెంటనే యెన్నికలు జరిపిస్తారా ? సుగర్ ఫ్యాక్టరీస్ వంటి వాటికి పెట్టకండి. మాకు అభ్యంతరం లేదు. కనుక యీ సొసైటీస్‌కు యెన్నికలు జరిపించి, వీటికి అధికారులను పెట్టడం మానుకుంటారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇంతకు ముందే చెప్పడం జరిగింది, దీనివల్ల యీ ప్రయిమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీస్ ఆర్గనైజేషను చేయవలసి ఉంటుంది. ఈనాడు దాదాపు 6,662 సొసైటీస్ ఉంటే వీటిని ఆర్గనైజేషను చేసినప్పుడు కొంత నంబరు తగ్గడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల రెండుసార్లు యెన్నికలు జరపడం యిబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారిని పర్స్యూ చేయడం కూడా జరుగుతోంది. తొందరలోనే అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నాం. అందు వల్ల యెన్నికలు తొందరలోనే పెట్టడానికి, అది పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— కేవలం అప్రధానమైన వాటికే, నామకహా ఉన్న సొసైటీస్‌కు యెన్నికలు అక్టోబర్‌లో జరుపుతామని అంటున్నారు. గతంలో ప్రభుత్వం అక్టోబర్‌లో అన్ని కొఆపరేటివ్ సొసైటీకు యెన్నికలు జరుపుతామని వాగ్దానం చేసినారు. దీనిని వైలేట్ చేయడం కదా ? ఇప్పటికి దాదాపు సంవత్సరంనుంచి స్పెషల్ ఆఫీసర్స్ చేతిలో ఇంకా సొసైటీస్ ఉంటున్నాయి. దానివల్ల సొసైటీస్ చాలా దెబ్బతిన్నాయి. క్రెడిట్ సొసైటీస్‌లో రైతులకు క్రెడిట్ యిస్తూ ఉండేది యీ సంవత్సరం రైతులకు క్రెడిట్ యివ్వడం చాలా తగ్గిపోయింది. ఈ విధంగా దెబ్బతింటున్నప్పుడు యీ సింగిల్ విండో పథకం యెప్పుడు వస్తే అప్పుడు చూసుకోవచ్చును యీ లోపల పీఏసి ఎన్నికలు జరుపుతారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ ప్రశ్నకు యింతకు ముందే చెప్పడం జరిగింది అయితే యీ సింగిల్ విండో పథకం యెప్పుడు వస్తుందనేది గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారి మీద ఆధారపడి ఉంది. దీనిని తొందరగా పూర్తి చేయవలసి ఒక కమిటీని వేయడం జరిగింది. వారు స్టడీ చేస్తున్నారు. బహుశ కొద్ది మాసాలలో అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నాము. అది వచ్చిన తరువాత యెన్నికలు పెట్టడం సమంజసంగా ఉంటుందని- యెన్నికలు యిప్పుడొకసారి పెట్టడం, సింగిల్‌విండో పథకం అనుమతి వచ్చిన తర్వాత మరల యింకొకసారి యెన్నికలు పెట్టడం వల్ల ఖర్చులు యెక్కువ అవుతాయని ప్రస్తుతానికి యీ ఆఫీసర్స్‌ను యిన్‌ఛార్జిగా వేయడం మంచిదనే ఉద్దేశ్యంతో వీరిని వేయడం జరిగింది, కాని మరొక ఉద్దేశ్యంతో కాదని మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యుడు :— ఈ సహకార సంఘాలకు పాత సభ్యులే ఉన్నారు. క్రొత్త సభ్యులను చేర్చుకోవడానికి అక్కడ అధికారులకు ఆదేశాలు యిచ్చినారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇది ఓపెన్ మెంబరిషిప్. అందులో మెంబరుగా జాయిన్ కావచ్చును అక్కడున్న సొసైటీ ప్రసిడెంటు కాని, పర్సనల్ యిన్‌ఛార్జి కాని ఫారమ్ యివ్వనప్పుడు ఒకవేళ తిరస్కరించినప్పుడు వారు ఫారమ్-ఇ పూర్తి చేసి రూ. 11లు ఫీజ్ కడితే వారికి 14 రోజులలో అందులో మెంబర్‌షిప్ దొరుకుతుంది.

శ్రీ ఎం. నాగారెడ్డి :— ఇప్పుడు సహకార సంస్థలకు నాన్ ఆఫీషియల్స్ ఉంటేనే సక్సెస్‌ఫుల్ అవుతుందనేది నిర్వివాదమైన అంశం. అది ప్రభుత్వం తొందరగా చేయాలనేది నా ఉద్దేశ్యం. తమకు బాగా తెలుసు. తమరు యి మధ్యనే స్టడీ చేసి వచ్చినారు. ఈ సుగర్ ఫ్యాక్టరీస్‌లో కాని, స్పిన్నింగ్ మిల్స్‌లో కాని ఇటువంటివాటికి టెక్నికల్ ఆఫీసర్స్‌ను వేస్తామని మంత్రిగారు సెలవిచ్చినారు. కాని యిప్పుడు మహరాష్ట్రలో

ఉన్నట్టుగా వారికి డిపార్టుమెంటులో పని లేకుండా డు ఆర్ డై అంటారా ఆలోచిస్తారా ? ఇప్పుడిక ఒకటి, రెండు సంవత్సరములు ఉండి, తర్వాత డిపార్టుమెంటుకు రమ్మంటే వచ్చే వేదైతే ఉందో అది, లేక వారిని అక్కడే పర్మనెంటుగా పోస్టు చేసి ఏదు అక్కడివారే సక్సెస్‌ఫుల్‌గా పనిచేయి, లేకపోతే నీకు ఫ్యూచర్ ఉండదు అనే సిద్ధాంతాన్ని అనుసరిస్తారా ? చెప్పాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఎక్స్‌కార్టిక్స్‌ను వేయాలనే ఒక నిర్ణయం తీసు కోవడం జరిగింది. వారికి యింటక్స్టెన్స్ తీసుకరావనే కండక్టు చేస్తున్నాము, అన్ని స్పిన్నింగ్ మిల్స్‌లో షుగర్ ఫ్యాక్టరీస్‌లో ఎక్స్‌కార్టిక్స్‌ను వేసి వారిని మున్ముందు కాలం మిల్స్‌లోనే ఉండేటట్లు చూడడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## Enhancement of Milk Price

128—

*616-Q—Sri N. Indrasena Reddy (Malakpet) :— Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that A.P.D.D.C. has enhanced the sale and purchase prices on Milk recently;

(b) if so, the reasons therefor: and

(c) whether it is also a fact these rates are higher than the prices privailing in the neighbouring States ?

వ్యవసాయ, పశువర్ధక శాఖా మాత్యులు తరపున లఘు పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) 1. రాష్ట్రంలో పాలఉత్పత్తి వ్యయం, రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సంఘాల సమాఖ్య చెల్లించే సేకరణ ధరకంటే అధికంగా ఉంది. అందువల్ల, దానిని అమ్మకం ధరలో సర్దుబాటు చేయాల్సి ఉంది.

2 పాం ఉత్పత్తి ధరతో, అనుగుణంగా సేకరణ ధరను, పెంచవలసిందని పాల ఉత్పత్తిదార్ల సంఘాలు విన్నపం చేసుకున్నాయి.

3. "పాడి సంవృద్ధిగా ఉన్న రాష్ట్రాలైన " కర్నాటక, మహారాష్ట్ర గుజరాత్ ప్రాంతాలలో పాల సేకరణ ధరలు మన రాష్ట్రంలోని ధరల కంటే అధికంగా ఉన్నాయి.

4. కొనుగోలు ధర పెంచినందువల్ల అయిన అదనపు వ్యయంలో కనీసం కొంత భాగాన్నైనా భర్తీ చేసుకునేందుకు వినియోగదారుల ధరను పెంచడం తప్పని సరి అయింది. రాష్ట్రప్రభుత్వం 28-5-85 నుండి పాలసేకరణ ధరలను పెంచింది.

(సి) రాష్ట్రంలోని గేదె పాలసేకరణ ధరల కంటే మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లోని ధరలు ఎక్కువగా ఉంది అయితే తమిళనాడులో ఆ ధర కొంచెం తక్కువగా ఉంది. రాష్ట్రంలో ఆవుపాం సేకరణ ధర తమిళనాడు, గుజరాత్‌లో కంటే ఎక్కువగాను, మహారాష్ట్రలో కంటే తక్కువగాను ఉంది.

మహారాష్ట్రలో వెన్న తీసిన పాంధర లీటరుకు 3 రూపాయల 60 పైసలు వుంది. ఈ ధర మహారాష్ట్రలోని పట్టణాలలో అమ్మే వెన్న తీసిన పాలధరతో సమానం కాగా, బొంబాయి మునిసిపలు కార్పొరేషనులో అమ్మే పాల ధరకంటే తక్కువగా వుంది. బొంబాయిలో వెన్న తీసిన పాలరేటు లీటరుకు 3 రూపాయల 60 పైసలు. అదేవిధంగా ఈ ధర కర్నాటకలో అమ్మే వెన్న తీసిన పాలధరతో సమానంగా ఉంది.

9-30 a.m శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— మన రాష్ట్రములో ప్రొక్యూరుమెంటు ధర తక్కువగా ఉంది. దాని వలన అమ్మకం ధర కూడా ఎక్కువ చేయవలసి వచ్చింది. మిగతా రాష్ట్రాలలో ప్రొక్యూరుమెంటు లాస్ పూడ్చడానికి గవర్నమెంటు సబ్సిడీ ఇచ్చింది. సబ్సిడీ యివ్వడం వలన రైతులను ఎంకరేజ్ చేసిన వారమవుతాము, ఆ విధముగా ప్రభుత్వము సబ్సిడీ ఇచ్చి కన్‌జ్యూమరు మీద పడకుండా చూస్తారా ? సబ్సిడీ యిచ్చే పద్ధతి గురించి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— 1982 నుంచి 1985 సంవత్సరము వరకు పాల ధర ఏ రకంగాను పెంచలేదు. ఉత్పత్తిదారులకు పెంచిన సందర్భములో అమ్మకానికి ధర పెంచ లేదు. పౌడరు కొనుగోలు సందర్భములో... .

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— 1983 సంవత్సరములో పాల ధర పెంచారు మీరు వెరిఫై చేసి చెప్పండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— 1-3-1982 సంవత్సరములో 35 రూపాయలు ఉంది. 6-8-1983 సంవత్సరములో 40 రూపాయలు ఉంటే అదే 1-10-1983 సంవత్సరములో రు. 37-50 పైసలకు తగ్గించారు. తరువాత రు. 40-50 పైసలు, ఆ తరువాత 45 రూపాయలు చేశారు 1982 సంవత్సరములో పాలు లీటరు అమ్మకం ధర మూడు రూపాయలు ఉంటే ఆ తరువాత 3-20 చేశారు. ఆ తరువాత 1-6-1984 నాడు రు. 3-60 పైసలు చేశారు. పాల ఉత్పత్తిదారులకు ఈ ప్రభుత్వము సబ్సిడి క్రింద గత సంవత్సరము 5 కోట్ల రూపాయలు డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు కేటాయించింది.

డా.ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :— వనపర్తి పట్టణములో పాల సేకరణ కేంద్రము ప్రారంభించేందుకు ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— మన రాష్ట్రంలో పాల సేకరణ ధరకు కన్‌స్యూమరు సప్లయి చేసే ధరను చాలా తేడా ఉంది. అందువలన కార్పొరేషనుకు నష్టము రావలసిన అవసరం లేదు. మిస్ మేనేజిమెంటు వలన, ఓవరు రేటు తీసుకోవడం వలన ఉత్తరోత్తరా కొనుగోలు ధర అమ్మకం ధరలు పెంచిన విషయం ప్రభుత్వానికి తెలుసా ? దీని ఇంప్రూవ్‌మెంటు కోసము ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— కొనుగోలు ధర, అమ్మకం ధర పెంచింది. చార్జీలు, పౌడరు రేట్సు పెరిగిన కారణంగా........

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరికి రేట్సు పరిస్థితి తెలుసు. ఈ మధ్యనే బొంబాయి వెళ్ళి వచ్చారు. బొంబాయి డైరీ డెవలప్‌మెంటు కార్పోరేషను 4.5 శాతము ఫాట్ మిల్క్ రు. 3-30 పైసలకు లీటరు అమ్ముతున్నారు. హైదరాబాదు పట్టణములో 3 పర్సంటు ఫాట్ మిల్క్ రు. 4-50 పైసల చొప్పున కార్డుహోల్డర్సుకు కార్డ్సు లేని వారికి రు. 4-60 పైసలు లీటరు అమ్ముతున్నారు. కొనుగోలు ధర మహారాష్ట్రలో 7 పర్సంటు ఫాట్ మిల్క్ లీటరు రు. 4-20 పైసలు యిస్తున్నారు లోకల్ ట్రాన్స్‌పోర్టు చార్జెస్ 28 పైసలు యిస్తున్నారు, అక్కడ ఈ విధంగా రేట్సు యిస్తున్న తరువాత పెద్ద నష్టలు లేవు. మన కార్పోరేషను విషయంలో ఇన్‌కం ఎర్నింగు అని ఆలోచనతో గాని బిజినెస్ అనే ఆలోచనతో గాని ఆలోచించకుండా గవర్నమెంటు నెసిసిటిని గుర్తించి సబ్సిడీ ప్రభుత్వము యిస్తే బాగుంటుంది. కర్నాటక రాష్ట్రము మాకు పొరుగున ఉంది. ఇక్కడ కంటే అక్కడ అని మన రాష్ట్రము నుంచి అక్కడకు పాలు తీసుకొని పోయి అమ్ముకుంటున్నారు. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రంలో రైతులు

దగ్గర కొనుగోలు చేసే ధరకు ఎక్కువగా ఉంది. వారు ప్రజలకు సప్లయి చేసే ధర తక్కువగా ఉంది. నర్సిరెడ్డిగారు చెప్పినట్లు మిస్‌మేనేజిమెంటు, ఓవర్ రేట్సు ఉన్నాయేమో చూసి వాటి విషయములో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరెడ్డి :— 3 పర్సెంటు ఫాట్ ఉన్న పాలు లీటరు ఆంధ్ర ప్రదేశ్‌లో రు.3-60 పైసలు ఉంటే మహారాష్ట్రలో రు. 3-80 పైసలు ఖరీదు ఉంది. మన రాష్ట్రములో కొనుగోలు ధర 50 రూపాయలు చెల్లిస్తూ ఉంటే తమిళనాడులో 46 రూపాయలు, మహారాష్ట్రలో 52 రూపాయలు కర్నాటకలో 53 రూపాయలు, గుజరాతులో 50 రూపాయలు యిస్తున్నారు. గత సంవత్సరము ప్రభుత్వము 5 కోట్ల రూపాయలు సబ్సిడీ ప్రకటించింది. ప్రభుత్వము సేకరించడంలో ఏమైనా అవకతవకలు ఉంటే వాటిని విరోధించడంలో ఏ రకమైన ఆక్షేపణ లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మిగతా రాష్ట్రాలలో కొనుగోలు ధర ఎక్కువ చెల్లించి తక్కువ ధరకు అమ్ముతున్నారు. మహారాష్ట్రలో 52 రూపాయలు, గుజరాతులో 53 రూపాయలు అమ్ముతూ ఉంటే మనం 50 రూపాయలు కొనుగోలు ధర చెల్లిస్తున్నారు మన రాష్ట్రములో కొనుగోలు ధర తక్కువ చెల్లించి ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. మీరు యిచ్చే సబ్సిడీ 5 కోట్ల నుంచి 50 కోట్ల రూపాయలు పెంచే పేద రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— తమిళనాడులో 44 రూపాయలు ఉంటే మన రాష్ట్రములో 50 రూపాయలు యిస్తున్నాము. కర్నాటక రాష్ట్రములో 53 రూపాయలు యిస్తున్నారు. గుజరాతులో 50 రూపాయలు యిస్తున్నారు.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :— మంత్రిగారు తమిళనాడుతో కంపేరు చేస్తున్నారు. ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలతో కంపేరు చేసి చెప్పండి. తేడా ఉందో లేదో తెలుస్తుంది. అయిదు కోట్ల రూపాయలు ప్రకటించాము అని అన్నారు, ఆ మొత్తం పే చేశారా ?

శ్రీ ఎన్. రామచంద్ర రెడ్డి :— అయిదు కోట్ల రూపాయలు పే చేయడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— ఈ నాడు తెలుగుదేశం ప్రభుత్వం కల్తీలేని పాలు సరఫరా చేస్తుందా ? సిటిలో ఆటోమాటిక్ వెండింగు ద్వారా సప్లయి చేస్తారా ?

(సమాధానం లేదు)

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఈ ప్రశ్నను డిబేట్‌గా మార్చితే ఎట్లాగా? "ఇంకా చాలా ప్రశ్నలు వున్నాయి.

శ్రీ యం. బాగారెడ్డి :— ఈ రోజు మహారాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నది. మన రాష్ట్రంలో వున్నటువంటి పశువుల సంపద చూస్తున్నట్లయితే ఇరిగేషను విషయంలో చూస్తే గ్రీన్‌హౌస్‌పర్సు విషయం చూసినా ఆ రాష్ట్రంలోకన్నా మన రాష్ట్రములో ఎక్కువగా వున్నాయి. మనకున్న పశువుల ద్వారా లక్షల లీటర్ల పాలు సేకరించవచ్చు. 50 లక్షల లీటర్ల పాలు అయినా సేకరించవచ్చు. ఇప్పుడు మన రాష్ట్రంలో నిర్ణయించిన ధర రైతులకు అన్ఎకనామిక్‌గా వున్నదికాబట్టి వారికి గిట్టుబాటయ్యే రేటు ఫిక్స్‌చేసి పాలసేకరణ ఎక్కువ చేసినట్లయితే పర్చేజింగ్ ఖర్చు ఎక్కువైనప్పటికి తగ్గుతుంది. కాబట్టి పాల ఉత్పత్తి పెంచడానికి ప్రోత్సహించేందుకు ఎక్కువ రేటు ప్రమోన్ రైతులకు వచ్చేటట్లు ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— పరిశీలన చేస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— పాలధర పెంచాలని అంటున్నారు. ఇప్పటికే రెండుసార్లు పెంచారు. 83 ఫిబ్రవరిలో పెంచారు. మొన్న జూన్‌లో మంత్రి గారు ఒకచోట ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర లేదని అభిప్రాయపడ్డారు. పాలధర పెంచడం లేదని అన్నారట. చెప్పిన తరువాత ఒక నెలలోనే జూలైలో ధరలు పెరిగాయి. ఇవి అత్యవసరమైన వస్తువు. బాగారెడ్డిగారు చెప్పినట్లుగా లగ్జరీ వస్తువు కాదు. ఇపుడు నా ప్రశ్న ఏమిటంటే ధరలు తగ్గించి, సామాన్యుడికి పాలు అందుబాటులో వుండేటట్లు, ఉత్పత్తిదారులకు ధర పెంచే పరిస్థితిని కల్పిస్తారా ? 28 శాతం ఓవర్‌హెడ్స్ వున్నాయి అడ్మినిస్ట్రేటివ్ ఖర్చు వుంది. 28 శాతం ఎందుకు వుంది ? దీనివలనే నష్టము వస్తున్నది ఈ 28 శాతం కొనుగోలు దారుని మీద వేశారు. కొనుగోలు ధరను తగ్గించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— గ్రాసం, దాణా ధరలు పెరిగాయి, పెట్టిననటి ఖర్చు పెరగడంవల్ల ఉత్పత్తిదారులు ధరలు పెంచాలని అడిగిన తరువాత పాలరేటు పెంచాము. కొనుగోలు, అమ్మకం ధరలు రెండూ సమానంగా వున్నాయి. ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు వచ్చినపుడు, దాన్ని సర్దుబాటు చేయటానికి గత సంవత్సరంలో 6 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. బాగారెడ్డిగారు సూచించిన మేరకు రైతుకు గిట్టుబాటు ధర రావడానికి ప్రభుత్వము పరిశీలన చేస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు :— టాన్డ్ మిల్క్‌లో స్కిమ్ మిల్క్ కలిపి అమ్ముతున్నారు. సంగం డెయిరీలో జరిగింది. నేను మేనేజింగు డైరెక్టరుకు కంప్లైంటు చేస్తే వారుకూడా ఒప్పుకున్నారు. ఇటువంటి ఫ్రాడ్ జరుగకుండా చూస్తారా?

(జవాబు లేదు)

## Rama Chandra Reddy Commission

129—

*1`7—Q.—Sarvasri N. Raghava Reddy (Nakrekal) :— A. Lakshminarayana (Miryalaguda) :— and P. Venkatapathy :—Will the Minister for Home be pleased to strte;

(a) whether the Report of the Ramachandra Reddy's One Man police Commission be placed on the Table of the House; and

(b) the details of the recommen dations that were accepted and implemented; and the recommendations that were accepted but not implemented and those were rejected ?

హోం శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు)

(ఎ) అవునండి. నివేదికను సభాసమక్షంలో ఉంచడం జరిగింది.

(Copies were Circulated to Members)

(బి) ఏకసభ్య పోలీస్ సంఘం చేసిన 407 సిఫారసులలో నుంచి, 5 సిఫారసులను అంగీకరించి, ఉత్తర్వులు జారీచేయడమయింది. వాటిని అమలుపరచడం మిగిలిన సిఫారసులను తిరస్కరించలేదు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాదు) :— తెలుగు కాపీని తెలుగు సభ్యులకు సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను. మొత్తం ఇంగ్లీషులో నడిపిస్తున్నట్లుగా వుంది.

మిస్టర్ స్పీకర్ :— తెలుగులో చేయించండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇంగ్లీషు లేకుండా చేయాలని ప్రయత్నంలో వున్నప్పుడు ఇంగ్లీషులో సప్లయి చేయడం సమంజసంగా లేదు,

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్న పోస్ట్ పోన్ చేయడమైనది.

## New Schemes for Handloom Industry

130—

*586—Q.—Sarvasri M.B. Chowhan (Devarakonda) :— Will the Minister for Small Scale Industries, Textiles, Commerce and Marketing be pleased to state :

(a) whether the Government propose to introduce New Schemes to boost Handloom Industries in our state ;

(b) if so, the details of those schemes : and

(c the time by which they will be implemented ?

చిన్న తరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి)

(ఎ) అవునండీ.

(బి) 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రెండు కొత్త పథకాలను ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించడమయింది, అవేమంటే :

(1) చేనేత సహకార సంఘాల సభ్యులు తమ నైపుణ్యాన్ని పెంపొందించు కొనేందుకు వీలుగా, వారి కోసం ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేంద్రాలను ప్రారంభించే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం :

(సి) చేనేత సహకార సంఘాల సభ్యులకు వర్క్-షెడ్డు-ఇళ్ళ నిర్మాణానికి సహాయం చేయడం;

(2) ఈ రెండు పథకాలను 1985-86 నుండి ప్రారంభమయ్యే ఏడవ పంచవర్ష ప్రణాళిక నుండి అమలుచేయాలని ప్రతిపాదించడమయింది.

L.A Q. Postponed from 19-8-1982

Eucalyptus Plantations

47—

*610—Q.—Sri M. Goaplakrishna (Kakinada) ;- Will the Minister for Forests be plased to state

(a) whether it is a fact that the Government of Andhra Pradesh has evolved a plan to Eucalyptus plants in fertile lands under several schemes ?

(b) whether it is also a fact that no other plant will be able to survive in the lands where Eucalyptus plants are grown ?

(c) If so whether the Government consida to stop Eucalyptus plantations and evolve a new scheme

Sri K. Jana Reddy on behalf of the Minister for froest Minister for thans port

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— యూకలిప్టస్ ప్లాంటేషన్ లేదని అన్నారు. ఆర్థిక శాఖా మాత్యులు బడ్జెటు స్పీచ్‌లో యూకలిప్టస్ మొక్కల పెంపకము ఎక్కువ చేస్తామని అన్నారు పేపర్లలో ఈ మొక్కలు నష్టదాయకమని శాస్త్రవేత్తలు అంటున్నారు. రైతులు చాలా ఆందోళన వ్యక్తము చేస్తున్నారు. పేపరు మిల్సుకు ఉపయోగపడుతుందని అంటున్నారు. మంత్రి గారి సమాధానము విరుద్ధంగా వుంది. ఇటువంటి తప్పుడు సమాచారము...

శ్రీ కె. జానారెడ్డి — సారవంతమైన భూములలో యూకలిప్టస్ మొక్కలను వేస్తున్నారా అన్న ప్రశ్న దానికి సమాధానంగా సారవంతమైన భూములలో కాదని చెప్పాను. అంతేగాని, యూకలిప్టస్ వేయడం లేదని జవాబు కాదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— ప్రభుత్వం వేస్తున్నది ప్రతి సభ్యుడికి తెలుసు.

శ్రీ కె. జానారెడ్డి.— సారవంతమైన భూములలో వేయడం లేదు. ప్రయివేటు వ్యక్తులు వేసి వుండవచ్చు ఆ విషయానికి మాకు సంబంధము లేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి.— యూకలిప్టస్ చేస్తునందువల్ల వాటర్ లెవెల్ తగ్గుతుందని జనరల్‌గా వస్తున్న విషయం ఎక్కువగా కొంతమంది పంట పొలాలలో వేస్తున్నారు దాన్ని ఆపిస్తారా? ఎక్కడో మారుమూల ప్రాంతములో పనికిరాని చోట వేస్తే బాగుంటుంది మాగాణి భూములలో తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో వేస్తున్నారు. గుంటూరు జిల్లాలో కూడా వేయడం వుంది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— సారవంతమైన ఇతర ప్రయివేటు భూములలో అనేక చోట్ల వేస్తున్నారు దాన్ని ద్వారా నీరు ఇంకిపోతుందని ఇతర నష్టాలున్నాయని పేపర్లో వార్తలు చూడడం గాని పరిశోధనద్వారా గాని ఇతరత్రా గాని డిపార్టుమెంటుకు అలాటి సమాచారము లేదు. అది మా శాఖ నిర్ణయించవలసిన విషయం.

శ్రీ జె. ఉత్తరంజన్ దాస్ (కల్వకుర్తి) :— యూకలిప్టస్ ప్లాంట్స్ వల్ల వాటర్ తగ్గుతుందని అనటానికి కర్నాటకలో పూర్తి ఆధారాలున్నాయి. మైసూరు, బెంగుళూరు ప్రాంతాలలో యూకలిప్టస్‌ను పూర్తిగా కొట్టివేస్తున్నారు. ఈ విషయం పేపరుతో చూసాము రైతులలో భయాందోళన వుంది. కర్నాటకలోని ఈ మొక్కలపై బ్యాన్ వార్త ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? యూకలిప్టస్ మొక్కలు సప్లయి చేస్తున్నారు

కప్పితే, ఎన్ని పెరుగుతున్నాయి. ? ఎన్ని చచ్చిపోతున్నాయి అనేది డిపార్టుమెంటు చూడడం లేదు. ఏమి చర్యలు తీసుకొంటున్నారు ?

శ్రీ కె. జానారెడ్డి :-- పేపరులో ఈ వార్త వచ్చిన మాట వాస్తవమే. కానీ శాఖా పరంగా అటువంటి సమాచారం లేదు. అయితే సభ్యుల ఆవేదన ప్రకారం తగిన విధంగా వెంటనే పరిశోధన జరిపి, ఒక వేళ నష్టదాయకం వుంటే ప్రజలకు ఆ సమాచారాన్ని అందిస్తాము. కర్నాటకలో బ్యాన్ చేసినట్లు డిపార్టుమెంటుకు సమాచారం లేదు. ప్రయివేటు వ్యక్తులు యిచ్చినపుడు ఇది ఎంతవరకు బ్రతుకుతాయి అనేది చూస్తే 50 శాతం సర్వైవల్ అవుతున్నాయని సమాచారం వుంది. అది కూడా రైతులను బట్టి వుంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— యూకలిప్టస్ ట్రీస్‌ని ఫారెస్టు ఏరియాస్‌లో పెంచడం లేదు అంటున్నారు. అందులో నిజం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో స్వయంగా ఫారెస్టు డిపార్టుమెంటు వారు ఈ నర్సరీస్ రెయిజు చేసి ఫారెస్టు ఏరియాలలో పెంచుతూ ఉన్నారు. మంత్రిగారికి ఈ సంగతి తెలియదా ? తెలిసి చెప్పడం లేదా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఫారెస్టు భూములలో వేస్తూ ఉన్నాము. సుమారు 65 వేల హెక్టార్సులో వేసి ఉన్నాము. కాని సారవంతమైనటువంటి భూములలో కాదు. చిట్టడవులలో, మార్జిన్ భూములలో అడవి పెరగనటువంటి ప్రాంతాలలో వాటిని పెంచుతూ ఉన్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఫారెస్టు ఏరియాస్‌లో సారవంతము కాని భూమి అని సారవంతమయిన భూమి అని కనుక్కోవడం చాల కష్టం. అసలు ఫారెస్టు ఏరియాస్‌లో ఈ డిస్క్రిమినేషన్ ఉందా అని, ఏది సారవంతమయిన భూమి ఏది సారవంతము కానిది అనేది లేదు కదా ? కాబట్టి లేదు అని చెప్పడం తప్పు సమాచారాన్ని అందించినట్లు అవుతుంది కదా ?

శ్రీ కె. శ్రీనివాసరావు (ఉంగుటూరు) :— అధ్యక్షా, తెలిసో తెలియకో ఇపుడు సభ్యులు చెప్పినట్లు సారవంతమైన భూములలో రైతులు చాలా మంది ఈ చెట్లను పెంచారు. కాబట్టి ప్రభుత్వము వారు వీరి సరుకులు కొనుక్కోవడానికి మార్కెటింగు సదుపాయం ఏమైనా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? అటవీ శాఖ వారి ఇబ్బంది లేకుండా పర్మిట్ సిస్టమ్ లేకుండా చేసుకోవడానికి ప్రభుత్వం ఏమైనా చేస్తుందా?

శ్రీ కె. జానారెడ్డి :— తప్పకుండా ఆలోచిస్తాము. సారవంతము కాని భూమి అంటే ఎక్కడైతే కలప, ఇతర పెద్ద పెద్ద చెట్లు పెరగవో అది సారవంతము గాని

భూమి. సారవంతం కాని భూములలోను మార్జిన్ భూములలోను వీటిని వేయడం జరుగుతోంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— సారవంతమైన భూమి అనేది తెలుసుకో వడానికి ఏదైనా మెషినరీ ఉందా ? ఏదైనా వీలుందా ?

మిస్టర్ స్పీకర్ :— ఫారెస్టు భూములలో క్లాసిఫికేషన్ ఉండదు. ప్రయివేటు భూములలో సారవంతమైనవి ఉంటాయి. ఫారెస్టు భూములలో అట్లా క్లాసిఫికేషన్ ఉండదు

శ్రీ కె. జానారెడ్డి :— ఇది చాలా సింపుల్ అధ్యక్షా, ఎక్కడైతే సారవంత మైన భూములు ఉంటాయో అక్కడ కలప పెద్ద పెద్ద వృక్షాలుగా బాగా పెరుగుతాయి. సారవంతం కాని ప్రాంతాలలో చిట్టడవులు, చిన్న చిన్న చెట్లు ఉంటాయి. అటువంటి ప్రాంతాలలో దీనిని ఎక్కువగా వేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ చెట్లు కార్బన్ డైఆక్సైడు తీసుకుని చాల తక్కువ ఆక్సిజన్‌ను వదులుతాయి. ఆక్సిజన్ మనుషులు పీల్చుకుంటారు. ప్రపంచంలో ఆక్సిజన్‌ను క్వాంటిటి దిన దినము తగ్గుతున్నదని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మధ్యన కొందరు రైతులు చెప్పినది ఏమిటంటే ఈ యూకలిప్టస్ చెట్లు ఆక్సిజన్‌ని చాల తక్కువ క్వాంటిటి వదులుతాయి అని, 4,5 పర్సంటు కూడా ఆక్సిజన్ చే వదలవు. కాబట్టి దీనివల్ల ఆక్సిజన్ తగ్గిపోయి జీవులకు అందరికి కూడా చాల నష్టము అవుతుందిఅనే ఒక ఆలోచన కొందరికి ఉన్నది. దీనిని పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— ఈ చెట్లలో 50, 60 రకాలు ఉన్నాయి. ఈ యూకలిప్టస్ చెట్లు అటువంటి నష్టాన్ని కలగజేస్తుంది తెలియదుగాని పేపర్లలో చూశాము డిపార్టుమెంటుకి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో కూడా ఏకీభవించి వెంటనే తగిన పరిశోధన జరిపి ఎటువంటి నష్టాలు ఉన్నాయో కనుగొని వాటి మీద ఏమి చర్య తీసుకోవాలో అది ప్రభుత్వము తప్పకుండా తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Sudden Death of Children (Below 15 Years of AGE) In Husnabad Samithi

130—A

SNQ No. 1349-N :— Sri Desini China Mallaiah (Indurthi) :— Will the Minister for Health and Medical be pleased to a state :

(a) whether it is a fact that the Children below the age of 15 years ore dying suddenly since last one week in Husnabad, Patharam, Bommanpalli etc., Villages in Husnabad Samithi area;

(b) whether it is also a fact that the disease is "Encephalitis":

(c) If so, the steps taken by the Government to eradicate the same : and

(d) the measures that have been taken to prevent the spreading of the said disease to other children ?

డా. ఎం. ఎన్.ఎస్. కోటేశ్వరరావు :— హుస్నాబాదు సమితి ప్రాంతంలో ఏడు రోజుల నుండి కాదు గాని గత 7 నెలల కాలంలో పది మంది పోయినట్లు తెలియవచ్చింది.

బి. అవునండి. పది మంది 9 మంది పిల్లలు మెదడు వాపు వ్యాధివల్ల చనిపోయారు.

(సి డి) వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ ప్రాంతంలో ఈ వ్యాధి సోకినట్లు అనుమానించిన రోగులను హాస్పటలులో చేర్పించి జాగ్రత్తగా ట్రీట్ చేయించడం జరుగుతున్నది.

శ్రీ డి. చిన్న మల్లయ్య :— ఈ వ్యాధి మహా ప్రమాదమైన వ్యాధి. ఇది రావడానికి గల కారణాలు ఏమిటి ? ఈ వ్యాధి రాకుండా నిరోధించడానికి మన ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తుందా ? ఈ వ్యాధి సోకగానే అతి త్వరలో మందులు అందించడానికి గ్రామాలలో గ్రామీణ ప్రజలకు గ్రామ పంచాయతీల ద్వారా గాని మరి ఏ విధంగా అయినా గాని అది తొందరగా అందించడానికి ఏమైనా చర్య తీసుకుంటారా?

డా॥ ఎం. ఎన్. ఎస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, ఈ వ్యాధి వైరస్‌వల్ల వస్తుంది. జపాన్ ఎన్‌కెఫలైటిస్ అని అంటారు. ఈ వైరస్ పశువులలో ముఖ్యంగా పందులలో పెరుగుతూ ఉంటుంది. దోమ కాటువల్ల మనిషికి వ్యాపిస్తూ ఉంటుంది. వ్యాధి నిరోధానికి ఇంత వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 28, 800 డోసులు ఎన్‌కెఫలైటిస్ ఇవ్వడం జరిగింది. ఇది గుంటూరు ప్రకాశము. అనంతపూరు జిల్లాలలో ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 5 లక్షల డోసుల మందుకోసం జపాన్ నుంచి తెప్పించుకోవడానికి అనుమతికి వ్రాశాము. కేంద్ర ప్రభుత్వము మీరే ఏర్పాట్లు చేసుకోవాలి అని పశ్చిమ బెంగాల్ మెడికల్ అండ్ హెల్తు డైరెక్టరంని అడిగి ఎడ్రస్ తెలుసుకోవాలని రిప్లయి ఇవ్వడం జరిగింది. కావలసిన వాక్సిన్‌ని తెప్పించి మేము ఒక నివారణ

చర్యగా దీనిని ఇవ్వడం జరుగుతుంది. అయితే దీనిని రెండు డోసులుగా ఇవ్వాలి. రెండు డోసులు కలిపి 25 రూపాయలు ఖర్చు అవుతుంది మొత్తం మన రాష్ట్రంలో 18 జిల్లాలలో ఈ వ్యాధి ఉండడం కనిపిస్తూ ఉంది. దోమల వల్ల వ్యాప్తి చెందుతూ ఉన్నది దోమలను నిరోధించడానికి మా ప్రయత్నలు మేము చేస్తాము.

డా॥ ఎన్. చంద్రమౌళి :— ఈ వ్యాధి నిరోధక పద్ధతి ప్రకారం హోమియోపతి డాక్టర్లు ఇవ్వడం జరిగింది. దాని ప్రివెంటివ్ ఎఫెక్టు ఎస్టాబ్లిష్ అయిందా? వేక్సిన్ అనేది ప్రివెంటివ్‌గా ఇవ్వడానికి అవకాశం ఉందా? అది ఎక్కువ ఖరీదు అయినందువల్ల కావలసినటువంటి డోసులు తెప్పించుకోడానికి అవకాశం లేకుండా పోతున్నది. దీనిని ఎక్కువ తెప్పించుకోడానికి అవకాశం కల్పిస్తారా? ము దవది, దీనికి స్పెసిఫిక్ క్యూరేటివ్ వాక్సిన్ ట్రీట్‌మెంటులేదు. కాని ఏర్పాటు చేశారని తెలుస్తూ వుంది. కాబట్టి క్యూరేటివ వాక్సిన్ కూడా తెప్పించుకొని ట్రీట్‌మెంటు మొదలు పెడతారా?

శ్రీ ఎం. ఎన్. ఎన్. కోటేశ్వరరావు :— ఈ వేక్సిన్ కొరతే కాకుండా దీని వల్ల ఆరు మాసాలవరకే వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. హోమియోపతి మందు విషయం అడిగారు. గ్రామాలలో ఇవ్వడం జరుగుతున్నది అయితే దాని యొక్క నిరోధక శక్తి ఎంత అనేది ఎస్టాబ్లిష్ కావడం మాత్రం జరగలేదు.

శ్రీ కె. జయరాం :— గుంటూరు జిల్లాలో ఇది ఎక్కువగా ఉన్నదనే విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

డా॥ ఎం. ఎన్. ఎన్. కోటేశ్వరరావు :— మన రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్న గుంటూరు జిల్లాలో ఎక్కువగా ఈ వ్యాధి సోకడం జరిగింది. అయితే 1979 నుంచి కూడా ప్రతి సంవత్సరం గుంటూరు జిల్లాలో కొంతమంది ఈ వ్యాధికి గురి కావడం జరుగుతోంది. కాని ఎక్కడ తీసుకున్నా గాని ఈ వ్యాధి నిరోధక చర్యగా దోమకాటును నివారించడం తప్పితే ఏమీలేదు. మేము ఈ వాక్సిన్ తెప్పించుకోడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. జయరాం (సింగనమల) :— దాదాపు చాల సంవత్సరాల నుంచి మనం ప్రివెన్షన్ కొరకు తెప్పించమని అడుగుతూనే ఉన్నాము. వారు చెబుతూనే ఉన్నారు. చేసింది ఏమీ లేదు కాబట్టి ఈ సారి అయినా దయచేసి ప్రివెన్షన్‌కోసం ఏమైనా గట్టిగా ప్రయత్నం చేస్తారా?

డా. ఎం. ఎన్. ఎస్. కోటేశ్వరరావు :— ఇంతకు ముందు వచ్చినటువంటి 28,800 డోసులలో అనంతపురం, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో వినియోగించడం జరిగింది. ఇకముందు కూడా వేక్సిన్ తెప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. అనంతపూరు జిల్లాలో ఈ ఇన్సిడెన్సులు ఎక్కువగా వున్నాయి.

10-00 a.m.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ :— నల్లగొండ జిల్లాలో యీ వ్యాధి ప్రబలినట్లు రిపోర్టు వుందా?

ఒక గౌరవ సభ్యులు ఈ జబ్బు మన రాష్ట్రములో 360 రోగులు ఏదో ఒక ప్రాంతములో వుండడం జరుగుతున్నది. యీ వాక్సిన్ రేర్‌గా లభిస్తున్నది. ఇంత కామన్‌గా వుండే డిసీజుకు రాష్ట్రములోనే ఆ వాక్సిన్ తయారు చేసే వుద్దేశం వుందా ?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— ఈ వాక్సిన్ గురించి కేంద్ర ప్రభుత్వమే, మేము ఏమీ చేయలేము. మీ తిప్పలు మీరు పడండి అని చెప్లయి యివ్వడం జరిగింది. అటువంటి పరిస్థితులలో మన రాష్ట్రములో యీ వాక్సిన్‌ను తయారు చేయడం సాధ్యం అయ్యే పని కాదు. ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి యీ వాక్సిన్ త్వరగా తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. నల్లగొండ జిల్లాలో 1981లో 73 కేసులు రిపోర్టు అయినాయి, 1982 లో 26 కేసులు 1984 లో 6 కేసులు రిపోర్టు అయినవి.

S.N.Q Postponed from 20-8-1985,

10—B

### Closure of Power Loom Complex at Nellore

S N.Q. No. 1346-E:— Sarvasri K V. Subba Reddy (Nellore) :— B, Sundararami Reddy, M Raja Mohan Reddy (Udayagiri), and P. Janaradhan Reddy (Khairtabad) :— will the Minister for S.S.I., Textiles and Commerce be pleased to state :

(a) whether it is a fact that power loom complex at Nellore started for Cyclone Refugees has been closed down all of a sudden without any prior notice, and

(b) the reasons for the closure and the attempt to reopen the complex ?

లఘు పరిశ్రమలు, జౌళి వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి)

(ఎ) అవునండి.

(బి) (1) కాందిశీకులు తక్కువ ఉత్పత్తి చేయటం వల్ల

(2) నిర్వహణ మూలధనం చాలినంతగా లేకపోవడంవల్ల.

(3) వాటి మూలంగా నష్టాలు వస్తున్నందువల్ల,
ఆ యూనిటును మూసివేశారు.

ఆ విషయాన్ని సవివరంగా పరిశీలించి, యూనిటు పనిని మెరుగుపరచటానికి సూచన చేసే బాధ్యతను కలెక్టరు, జాయింటు కలెక్టరుకు అప్పగించారు. నివేదిక అందిన వెంటనే యూనిటును తిరిగి తెరిచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ కె వి సుబ్బారెడ్డి :— అధ్యక్షా, మినిస్టరు గారి అన్సర్ చూస్తే చాలా విచిత్రంగా వుంది. దీనిని 79 లో స్టార్టు చేశారు. కేవలం సిలోను నుండి వచ్చిన కాందిశీకులకు ఉపాధి కల్పించే నిమిత్తం దాదాపు 40. 50 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సహాయం చేసింది 100 నుండి 150 మంది కాందిశీకులు అందులో పని చేస్తున్నారు. వంద మరమగ్గాలు పెట్టారు. ఉత్పత్తి పెంచలేదు. నైపుణ్యం పెంచ లేదు. అన్నప్పుడు 1979 నుండి ఇప్పటివరకు అవి సరిగా పని చేయడం లేదు. ఏ విధంగా ఉత్పత్తి పెంచాలనేది ప్రభుత్వ బాధ్యత. సరైన టెక్నీషియన్సు లేనందువల్ల వారి ఉపాధి దెబ్బ తింటున్నది. వారు సిలోను నుండి వచ్చినవారు. వారు కుటుంబాలకు ఉపాధి కల్పించి ఆదుకోవలసిన అవసరం వుంది. 1979 నుండి అప్పుడప్పుడు యీ విధంగా మూసివేయడం, తెరవడం అప్పుడప్పుడు డబ్బు మంజూరు చేయడం జరుగుతున్నది. అసలు ఉత్పత్తి అనేది లేదు దీనిని ఆషామాషీగా తీసుకోకుండా వారికి ఉపాధి కల్పించాలి కేంద్ర ప్రభుత్వమువారు సహాయం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా నిడిపే బాధ్యతను తీసుకొని కాందిశీకులకు ఉపాధి కల్పించవలసిన అవసరం వుంది. వారికి ఉపాధి ఆరు నెలల నుండి జీతాలు లేవు. ఇంతకుముందు రెండు మూడు వందల జీతం యిచ్చేవారు ఇప్పుడు జీతాలు లేవు. వారికి వేరే ఉపాధి లేదు. దీని మీదనే ఆధారపడి వున్నారు. కలెక్టరుగారు చైర్మన్ జాయింట్ కలక్టరు పర్యవేక్షిస్తున్నారు. మొదటి నుండి కూడ యీ కార్యక్రమం మందకొడితనంగా వుంది. దీని మీద యింటరెస్టు వుందా, కేవలం సెంట్రల్ గవర్నమెంటు డబ్బు యిచ్చిరు గాబట్టి పుంచాము అన్నట్లుగా వుంది. రాష్ట్ర ప్రభుత్వం యింకా కొంత డబ్బును పెట్టించి సక్రమంగా చేసి ఆ మరమగ్గాల ద్వారా సరైన క్వాలిటీని సప్లై చేయిస్తే వారికి ఉపాధి కలుగుతుంది. అందువల్ల మంత్రిగారు కలెక్టరు, జాయింటు కలెక్టరు అనకుండా దానిని సక్రమంగా చేసే బాధ్యతను అని అడుగుతున్నాను. టెక్స్టైలు డిపార్టుమెంటు అనేకసార్లు చూచింది. కనీసం వారు తీసుకుంటారా జీతాలు లేకుండా వున్నారు సిలోను నుండి వచ్చారు. వారిని ఆదుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఆ కాందిశీకులకు పని కల్పించే ధృఢ సంకల్పంతో గతములో చైర్మన్‌గా వున్నటువంటి కలక్టరు గారు కావలసిన అన్ని కార్యక్రమాలు చేశారు. 1981లో ప్రారంభం కావలసి వుండగా ఎస్టాబ్లిష్ చేయడం గాని కమిషన్ చేయడం గాని జరిగిందా లేదా అనేది పూర్తిగా తెలుసుకోకుండానే ముందే అంటే ఒక సంవత్సరము ముందే 1980వ సంవత్సరంలోనే కాందిశీకులు

అక్కడికి రావడం వల్ల దాదాపు 7,8 నెలలు, నెలకు 325 రూపాయల చొప్పున వారికి డబ్బు ఇవ్వడం జరిగింది. 7 నెలలు ముందుగా యివ్వడం జరిగింది- వారితో పని చేయించుకోలేక పోయాము. అక్కడ కావలసిన ట్రైనింగు లేకపోవడం ఉత్పత్తితో సంబంధం లేకుండా తప్పనిసరిగా స్లాబ్ రేటు ప్రకారము జీతాలు యివ్వాలనే అభిప్రాయం వ్యక్తపరచడం వల్ల కలక్టరు గారు పై వేటువారితో బ్యాంకర్సుతో మాట్లాడి మార్కెటు సౌకర్యాలు కల్పించడానికి చూడనా కార్మికుల ఉత్పదక శక్తిని పెంచడానికి కావలసిన ఆర్థిక వనరుల కొరకు సర్వ విధాల కృషి సలిపిన తరువాత సాధ్యం కాని సందర్భంలో దానిని మూసివేశారు. పూర్తిగా యినస్పెక్టు చేసి డిటేల్డు రిపోర్టు పంపించమని చెప్పాము. పంపిన తక్షణమే చూస్తాము. కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయాలని గాని రాష్ట్ర ప్రభుత్వానికి వారి పట్ల శ్రద్ధలేదని గాని చెప్పడములో వాస్తవం లేదు తప్పనిసరిగా పరిశీలించి దానిని సాధ్యమైనంత త్వరలో ఓపెన్ చేసి వారికి పని కల్పించబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సుందర రామిరెడ్డి (ఆత్మకూర్) :— అధ్యక్షా, సిలోసు రీహాబ్రిటేట్సు కొరకు కోటి 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కోఆపరేటివ్ సెక్టారులో అక్కడ స్థాపించిన మరమగ్గాల సముదాయము ప్రతి రోజు ఏడు వేల మీటరు వుత్పత్తి చేయాలనేది టార్గెటు. కనీసం 500 మీటర్లు కూడ ఉత్పత్తి చేయలేని దగ్గరిలో ఆ సముదాయం పడిపోయింది. దేనివల్ల ప్రొడక్షను తగ్గిపోయిందనేది ఆలోచన చేసినప్పుడు దానికి అనేక కారణాలు వున్నవి. అందులో ప్రధానంగా మిస్‌మేనేజుమెంటు అనేది ఒకటి వుంది. టెక్సుటైలు సంస్థకు చెందిన హ్యాండ్లూమ్సు డిప్యూటీ డైరెక్టరు అక్కడ వుంటాడు కలక్టరు చెర్మన్ అయినా దానిని ప్రత్యక్షంగా మేనేజ్ చేసేది టెక్సుటైల్ డిపార్టుమెంటు వారు. దానివల్ల మిస్‌మేనేజుమెంటు వుంది. సిలోసు నుండి వచ్చి స్థిరపడిపోయిన కాందిశీకులకు కావలసిన సాంకేతిక శిక్షణ లేకుండా పోవడం, అందులో మగ్గాల పని చేసేదానికి వీవింగు మాస్టరు సరార్వైజన్ లేకుండా పోవడం. అక్కడ ఉత్పత్తి చేసే బట్ట నాసిరకంగా వుండడం, దానికి మార్కెటులో ధర లేకుండా పోవడం కొన్ని కారణాలు అని మనవి చేస్తున్నాను. ఇటీవల కలక్టరు గారితో మాట్లాడ్డం జరిగింది. ఈ సముదాయాన్ని ఏ విధంగా రివైవ్ చేయడానికి అవకాశం వుందన్నప్పుడు వారు చెప్పారు. దాని ఎస్టాబ్లిష్‌మెంటుకు నెలకు 20 రూపాయలు ఖర్చు అవుతుంది. 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఏదో విధంగా-ప్రభుత్వపరంగా గాని బ్యాంకుల ద్వారా గాని ధన సహాయం యీనాడు అందించగలిగితే- దానిని రివైవ్ చేయడానికి అవకాశం వుంది. ప్రతి నెల ఎస్టాబ్లిషుమెంట్ ఖర్చులు రు. 20 వేలు అవుతుంది. అంత ఆదాయం వచ్చే పరిస్థితి లేదు. కాని రివైవ్ చేయాలి. ఈ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ కావలసిన ఎక్స్‌పర్టయిజును ఏర్పాటు చేసుకొని దాని పనిపాలనా సామర్థ్యాన్ని పెంచుకుంటే

రివైవ్ చేయడానికి అవకాశం వుంటుంది. ముఖ్యంగా కార్మికులు చాలా యిబ్బందుల్లో వున్నారు. వెంటనే వారికి రీహాబిలిటేట్ చేయవలసిన అవసరం వుంది. వారికి న్యాయం చేయవలసిన అవసరం వుంది. దానికి సంబంధించిన రిపోర్టును కలక్టరు గారు పంపించామని చెప్పారు. కలక్టరు గారిని నేను అడగడం జరిగింది. రిపోర్టు ప్రభుత్వానికి వచ్చింది. వెంటనే నిర్ణయం తీసుకొని దానిని రివైవ్ చేయడానికి తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తునాటును.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, కలెక్టరుగారు, టెక్సుటైల్ డెవలప్ మెంటు కార్పొరేషన్‌వారూ కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన తరువాత కూడా ఉత్పాదన శక్తి 1982 లో 10.78 ఉంటే 1983-84 లో 13.42 పర్సెంటు అయింది. జాతీయం చేయబడిన బ్యాంకువారు దీనికి కావలసిన మూలధనం కోసం రుణ సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా లేని సందర్భంలో కలెక్టరు గారు నూలు సరఫరా చేసే పనినీ ఉత్పత్తి అయిన చేనేత వస్త్రాలను కొనుగోలుచేసే పనినీ ప్రైవేటు పార్టీలకు అప్పగించారు అయినా ప్రైవేటు పార్టీలు కోరిన గడువులోగా వస్త్రాలు తయారు చేయబడని కారణంగా ప్రైవేటు పార్టీలవారు కూడా విరమించుకోవడం జరిగింది. సభ్యులు చెప్పినట్లు ఉత్పాదక శక్తిని పెంచేందుకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చడానికి జాయింటు కలెక్టరును రిపోర్టు ఇవ్వమని అడగడం జరిగింది. ఆయన నుంచి ఎంక్వయరీ రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం తక్షణం చర్య తీసుకొంటుంది.

శ్రీ బి. సుందరామిరెడ్డి: — కలెక్టరు రిపోర్టు పంపించారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— కలెక్టరు రిపోర్టు పంపిన మాట వాస్తవమే అయితే మేము పరిశీలిస్తాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— అక్కడి కార్మికులకు ఆరు నెలలనుంచి జీతాలు రావడం లేదు వారికి జీతాలు ఇప్పించాలి. ఇప్పటి పరిస్థితి ఏర్పాడడానికి కార్మికుల పొరపాటు కాదు. అక్కడ ప్రొడక్షన్ తగ్గిపోయినందువల్ల ఫ్యాక్టరీ క్లోజ్ చేసామన్నారు. దానిపై విచారణ జరుగుతోందని చెప్పారు. కాబట్టి ఫ్యాక్టరీ తెరవడానికి వెంటనే తగు చర్య తీసుకొని విచారణ రిపోర్టు వచ్చిన తరువాత దానిగురించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఫ్యాక్టరీని తెరవడానికి మూలధనం ఎంత అవసరం. ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి మున్నగు విషయాలపై కలెక్టరుగారిని రిపోర్టు పంపమని అడగడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చిన తక్షణం పరిశీలిస్తామని సభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— ఇది కార్మికుల పొరపాటు కాదు. అందువల్ల రిపోర్టు రాకముందే ఫ్యాక్టరీని తెరవండి.

మిస్టర్ స్పీకర్ :— రిపోర్టు రాకముందే ఎలా తెరుస్తారు ?

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :— కలెక్టరు రిపోర్టు స్పష్టంగా ఉంది, అందులో పొరపాటు లేదు. అయితే ఇది కార్మికుల తప్పు కాదు. ఆఫీసర్లకు తప్పురా వర్కర్స్‌కు విషయం తెలిసినా ఆఫీసర్లకు మాత్రం టెక్నికల్ నాలెడ్జ్ లేకపోవడంవల్ల సామర్థ్యం తగ్గిపోతూవస్తుంది. అందువల్ల వారికి శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టాలి. అంతేకాక ప్రభుత్వం మూలధనం మొత్తాన్ని పెంచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వెయ్యి మంది కార్మికులు పనిచేయవలసిన ఫ్యాక్టరీ అది. వెయ్యి మంది పనిచేస్తారని దానిని స్థాపిస్తే అక్కడ సరియైన పెట్టుబడి పెట్టకపోగా, కావలసిన సరకు కూడా లేకుండా పోయింది. కార్మికులకు జీతాలు లేవు. అలాంటి పరిస్థితులలో ఫ్యాక్టరీని ప్రారంభించడానికి ఎప్పటిలోగా చర్య తీసుకొంటారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ప్రొడక్షన్ కెపాసిటీ మొదలైనవి గమనించి, అక్కడ తర్ఫీదు ఇవ్వడానికి కూడా ఇదివరలో ఆఫీసర్సును వేసాము. ఇంకా ఎక్కువ మంది టెక్నోక్రాట్స్ అవసరమయితే రిపోర్టు వచ్చిన తరువాత మరి కొంత మందికి తర్ఫీదు ఇచ్చి, ఫ్యాక్టరీకి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేసి పూర్తి ఉత్పాదిక శక్తిని పెంచడానికి ప్రభుత్వానికి ఆక్షేపణ లేదు.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి : — జీతాలగురించి ఏమి చెపుతారు ?

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (రాపూరు):— పవర్‌లూమ్స్ మూసివేయడంవల్ల కార్మికులకు ఉపాధిలేకుండా పోయింది. కార్మికులు శ్రీలంకనుంచి వచ్చిన శాంతిశీకులనే విషయం మీకు తెలుసు. దీనిని గతంలో అనేకసార్లు మూసివేయడం మళ్ళి రాష్ట్ర ప్రభుత్వం కొంత డబ్బు ఇచ్చి నడిపించడం, మళ్ళి మూసివేయడం-ఇలా అనేకసార్లు జరుగుతూ వచ్చింది. దీనిని పునః ప్రారంభించడానికి జిల్లా అధికారులకు కొంత డబ్బు ఇచ్చినట్లయితే అది గత 6.7 నెలలుగా కార్మికులకు పడ్డ బకాయీ చెల్లించడానికే సరిపోతుంది తప్ప ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికిగానీ, ప్రత్తి కొనుగోలు చేయడానికి గానీ సరిపోదు. అందువల్ల కార్మికుల బకాయిలు చెల్లించడానికే కాక ప్రత్తి, నూలు కొనుగోలు చేసి, బట్టలు నేయడానికి తగిన సదుపాయాలు ఏర్పాటుచేయడానికి కావలసిన నిధులు సమకూర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— అనుకోన్న సమయంలో ఫ్యాక్టరీ ప్రారంభం కాకపోవడంవల్ల, ఈలోగా కొంత కాలం అనవసరంగా కార్మికులకు జీతాలు ఇవ్వడం వల్లా, తరువాత తక్కువ ఉత్పాదక శక్తి మొదలైన కారణాలవల్ల నష్టాలు వచ్చాయి. ఉత్పాదక శక్తిని పెంచి, కార్మికులకు పని కల్పించు వర్కింగు ఫెసిలిటీస్‌ను కూడా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. కాకపోతే రిపోర్టు కోసం నిరీక్షిస్తున్నాం.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి :— ఫ్యాక్టరీ ఎప్పుడు ఓపెన్ చేస్తారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రిపోర్టు వచ్చిన వెంటనే సాధ్యమైనంత త్వరలో ఓపెన్ చేయిస్తామంటున్నాను కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :— అధ్యక్షా, నాది ఒక సబ్మిషన్. రిటైర్ అయిన ఉద్యోగుల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తామన్నారు. మేము మొత్తం జడ్జిమెంటును చదవడం జరిగింది. అందులో ముఖ్యమంత్రిగారిపైనా, రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగంపైనా సుప్రీం కోర్టు ఖండించరాని అభిప్రాయాలు వెలిబుచ్చింది. అంతేకాక వేలాదిమంది ఉద్యోగస్థులకూ, ఈ సభకూ తెలియని అనేక విషయాలు ఆంధ్ర ప్రదేశ్‌లో అందరికీ తెలుస్తున్నాయి. దీని విషయంలో ఉద్యోగులకు అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

శ్రీ మహమ్మద్ జానీ :— నిన్న మేము ఈ విషయంగురించి ప్రస్తావించాము.

M.R. Speaker :— I will look into it

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— దీని వల్ల ఉద్యోగులకు జీతాల బకాయీలు చెల్లించవలసివస్తుంది. అయితే ప్రభుత్వం రివిజన్ వేస్తుందనీ, ఆ తరువాతే బకాయీలు చెల్లిస్తారనీ, లేక పదవీ విరమణ గురించి ప్రభుత్వంలో పునరాలోచనవుంటుందనీ-ఇలా రక రకాల భయాందోళనలు ఉద్యోగస్తులలో వస్తున్నాయి. అందువల్ల ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ముఖ్యమంత్రిగారు ఈ రోజే ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది.

MR. Speaker :— Already Mr. Mohd. Janee has given notice and we are also giving date.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— దీనికి నోటీసు అవసరం లేదు. ఎందుకంటే సభలో ప్రకటన చేస్తామని ముఖ్యమంత్రిగారే అన్నారు. కాబట్టి వారిని ప్రకటన చేయమనండి. ఈ విషయాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాం.

శ్రీ మహమ్మద్ జానీ :— నిన్న నేను స్పెసిఫిక్‌గా అడిగితే మీరు డిసలౌ చేశారు. నోటీసు ఇవ్వమన్నారు. ఇచ్చాం.

మిస్టర్ స్పీకర్ :— నేను డేట్ ఫిక్స్ చేస్తానని అంటుంటే మీరు తొందర పడితే ఎలా ? రెండు సంవత్సరాల తరువాత సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చింది, తొందర లేదు.

SRI MD. Jani :— Sri. you have allowed........

MR. Speaker :— I have not allowed. Yesterday, I heard y u. To-day also I am hearing.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :— ముఖ్యమంత్రిగారు రేపో, ఎల్లుండో సుప్రీం కోర్టులో రివిజన్ పిటిషన్ వేసి కోర్టులో పెండింగు ఉంది కాబట్టి సమాధానం చెప్పలేము అంటారు. అందువల్ల వారు ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

MR. Speaker :— I am fixing up a date for discussion. ఎవరైనా పోవచ్చు సుప్రీం కోర్టుకు. దానిని ఎవరూ ఆపడానికి వీలు లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— 28 లేక 29వ తారీఖును స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని తమరు ప్రామిస్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :— దానిగురించి బి.ఏ.సి. లో కూడా డిస్కషన్ జరిగింది.

(అంతరాయము)

శ్రీ మహమ్మద్ జానీ :— సభకు తెలియని విషయాలు బయట తెలుస్తున్నాయి సభకు తెలియని విషయాలు బయట ప్రెస్‌కు ఎలా తెలుస్తున్నాయి ? మేమేమో. డార్క్‌లో ఉన్నాము.

(అంతరాయము)

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— కొన్ని విషయాలు పేపర్లో వస్తున్నాయి. అయితే ఎవరూ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— చాలా తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఇలా వదలి వేస్తే అనుమానాలు పెరిగి అనవసరమైన ఆందోళనకు దారితీస్తుంది. అందువల్ల ఆందోళనకు తావులేకుండా స్టేట్‌మెంట్ ఇప్పించండి.

M.R Speaker :— He has promised that he will make a statement.

మిస్టర్ స్పీకర్ :— అనేకొపంది అపోజిషన్ లీడర్స్ అందరం కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— పేపర్లలో వస్తున్న వార్తలు చిత్రంగా వున్నాయి. వేలకొలది ఎంప్లాయిస్ ఆందోళన చెందుతున్నారు.

శ్రీ డి.చినమల్లయ్య :— యిపుడు జరుగుతున్నటువంటి శాసనసభలో మేము యిక్కడ వుండి నిజంగా అడుగుతున్నట్లుగా వుంటుంది కదా.

شری محمد امان اللہ۔ سپریم کورٹ کا فیصلہ آکر تقریباً دس 10 روز ہو گئے ہیں۔ یہ چیز بازاروں، گلیوں میں یہ معلوم ہو رہا ہے۔ لال بہادر شاستری اور نیلم سنجیوا ریڈی صاحب ایک معمولی واقعہ پر اپنا استعفیٰ پیش کرتے ہیں۔ یہاں پر 2 سو کروڑ روپیہ کا معاملہ ہے۔ اس پر چیف منسٹر کو چاہیئے کہ وہ اپنا استعفیٰ دے دیں۔

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, 11 రోజులు గడిచిపోయింది. సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎంప్లాయిస్ ఆందోళన చెందుతున్న విషయం కట్టుకథల పేరుతో చాలావిషయాలు లీకేజీ పరిస్థితిలో వున్నాయి. సభనిమాత్రం డార్క్‌లో వుంచడం జరిగింది. దీనిపై వెంటనే ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకో వలసి వుంటుంది. లేకపోతే సభను నిర్లక్ష్యం చేసినవారవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మారావు :— అధ్యక్షా, చాలా ఆఫీసర్స్ పోస్టులు ఖాళీ వున్నాయి. కోర్టుల్లో 100 ఖాళీలు వున్నాయి. తెనాలిలో ముగ్గురు మున్సిఫ్‌లు వుంటే ఒకరు మాత్రమే పని చేస్తున్నట్లున్నాడు. ఒక్క ప్రక్కన ఎడ్మినిస్ట్రేషన్ స్థంభించిపోయింది. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోకుండా యీ రకంగా విలంబన చేస్తుంటే, ఎడ్మినిస్ట్రేషన్ స్థంభించిపోతుంది అన్న విషయాన్ని తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను తక్షణమే ప్రకటన చేయాలి. ఈ ఆందోళన సర్దుబాటు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, యిపుడు రోజూ ఒక పత్రికలో యీ విషయం వస్తున్నది. దీనివల్ల అపార్థం వస్తున్నది, ఆ పత్రికలకు ఎందుకు లీక్ అవుతుంది ప్రభుత్వం ఎప్పుడు ప్రకటిస్తుందో చెబితే సరిపోతుంది కదా ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ప్రకటన చేస్తే సమంజసంగా వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, పత్రికలలో ప్రకటనకు ప్రభుత్వ నిర్ణయాలకు ఏమీ సంబంధం లేదు. తమకు తెలుసు మొన్న బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో మేము యింకా న్యాయపరంగా విషయ పరిశీలన చేస్తున్నాము అంటే, అందరు, గౌరవ నీయులయిన ప్రతిపక్షనాయకులు కూడా అంగీకరించారు ఆ రోజున. కాబట్టి నేను న్యాయంగా సమీక్షించుకుని పూర్తిగా ఆ వివరాలన్నిటినీ కూడా సంక్షిప్తంగా అవగాహన చేసుకోగలిగి సరైన నిర్ణయం తీసుకున్న తరువాత ప్రభుత్వపరమైన నిర్ణయం తెలియ చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

شری محمد امان اللہ خان ۔ فیصلہ آکر کافی دن ہو گئے ہیں۔ میں اس تعلق سے سارے اخبارات اور گلیوں میں اس فیصلہ کا چرچہ ہو رہا ہے لیکن ہمارے چیف منسٹر صاحب اس سپریم کورٹ کے فیصلہ کے تعلق سے کچھ نہیں کہہ رہے ہیں ۔

شری اسپیکر صاحب ۔ 2 سال کے بعد سپریم کورٹ نے اپنا ججمینٹ دیا ہے۔ اس تعلق سے کوئی نقصان تو نہیں ہو رہا ہے۔

شری محمد جانی ۔ 100 کروڑ روپیہ کا معاملہ ہے۔

شری اسپیکر ۔ فیصلہ کا سب ہی اپلائیز پر عمل ہوتا ہے ۔

మిస్టర్ స్పీకర్ :— సుప్రీం కోర్టు తీర్పు అందరికి వర్తిస్తుంది. వేరే ఆలోచనలేదు. దాంట్లో నష్టం అయ్యేది లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు సెలవు యిచ్చిన విషయం ప్రభుత్వం వైపు నుండి కూడా వస్తే బాగుంటుంది. ఆరోజు నిర్ణయం బిఏసిలో చెప్పడం జరిగింది. కాని నేను ఆరోజు కూడా యిది పేపర్లలో వస్తున్నది, వచ్చినందువల్ల బయట అంతా దానికి అర్థాలు వేరే తీసుకునే అవకాశం వుంది అని మనవిచేశాను. గవర్నమెంటు బాధ్యత ఏమిటంటే, క్లియర్ చేసి ఎపుడు యిస్తారో డేట్ అయినా చెపితే బాగుంటుంది. క్లియర్‌గా పేపర్‌లో వచ్చిన వార్త నిజం కాదా ? ఎందు కంటే ప్రజలు ఈ గర్‌గా వున్నారు....

جیسے آپنے فرمایا ہے کہ کیا کوئی آسمان تو نہیں ٹوٹ رہا ہے۔ آپ پر اور ہم پر نہیں ٹوٹ رہا ہے بلکہ ہزاروں لوگوں پر ٹوٹ رہا ہے۔

శ్రీ ఎన్ టి. రామ రావు :— అధ్యక్షా, గౌరవనీయ సభా సమావేశము జరుగుచున్నది. కాబట్టి స్పష్టంగా సభకు చెప్పకుండా, పత్రికం వారికి యివ్వడం జరగదు. ఏవిధమైన అభిప్రాయం గాని, పాలసీగాని, సిద్ధాంతం గాని వ్యక్తపరచడం జరగదని సవినయంగా మనవి చేస్తున్నాను. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో స్పష్టం చేశాను. వారు కూడా అంగీకరించారు. న్యాయ పరంగా ఆలోచించి సరి అయిన స్టేట్‌మెంటు తయారు చేసుకొని దాని విషయం ప్రకటిస్తామని కూడా యీనాడు మనవి చేస్తున్నాను,

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్ టి రామారావు :— అధ్యక్షా, ఇది ఎంతో ముఖ్యమైన విషయం తారీఖు చెప్పాలంటే సమాలోచన చేయవలసి వుంటుంది. దాని విషయం నిర్ణయం తీసు కోవడం జరిగిన తరువాత వెల్లడిచేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, యిప్పుడు ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలు అనేటటువంటివి పత్రికలో ప్రకటనలు ఇవ్వడమనేది. ప్రభుత్వ అధికారుల పక్షాన గాని జరగదని అన్నారు కాని ముఖ్యమంత్రిగారి ఇంటిలో ప్రతిపక్ష నాయకులు కలిసిన రోజున వారు చేసినటువంటి స్టేటుమెంటు, చదివి వినిపించినటు వంటిది. డిటోగా పత్రికలో ఎట్లా ప్రింటు అయింది ? దాని వల్ల అనుమానాలకు దారి తీస్తుంది. అందుకని నేను మనవిచేసేది విషయం యింకా తీవ్రం కాకుండా స్టేట్‌మెంటు యివ్వండి. ప్రభుత్వ ఆలోచన ఏముందో, సభ. ముందు పెట్టండి. కాబట్టి యిపుడు వారు ఆకాశం విరిగి పడడం లేదు అనడం అనేది సమంజసమైనది కాదు. తమరు ఆస్థానంలో వుండి ఆకాశం విరిగి పడడం కాదు.... ...

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు యిస్తామన్న తరువాత ...

శ్రీ ఎ. నరేంద్ర :— యిక్కడ 30 వేల మంది జీవితాలకు సంబంధించినది. తలక్రిందులు అయిపోతుంది. ఎడ్మినిస్ట్రేషన్ డంప్ అయినది.

శ్రీ ఎం. ఓంకార్ :— నిన్న బిఎసి సమావేశాన్ని బట్టి దానిని అమలు జరిపే విషయాలు, తత్సంబంధమైన యితర విషయాలు నిపుణులతో ఆలోచిస్తున్నామని వారం 10 రోజుల టైమ్ పెట్టినట్లు నెక్స్టు వీక్‌లో చేస్తామని అవగాహన మాకు ఇచ్చినటుగా నాకు అర్థం అయింది. తరువాత చేస్తారు అన్నారు కాని ఆ మాట నిన్న స్పష్టంగాచెబితే యింత గందరగోళం జరిగేది కాదు. యిప్పటికైనా సుమారు నెక్స్టు వీక్ అనే అవగాహన సభకు కలిగించి ఈ చర్చ ఇంతటితో ఆపి వేస్తే బాగుంటుంది.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— గౌరవసభ్యులు నరేంద్ర గారు మాట్లాడుతూ మీరు 10-30 a.m. ప్రతిపక్షనాయకుల ముందు చదివి వినిపించింది దిటోగా వచ్చింది అన్నారు. కానీ మాకు చదివి వినిపించింది ఏమీ లేదు. ఇది చాలా అన్యాయం. చాలా విచిత్రంగా కనబడుతోంది. నేను చెప్పదలచుకున్నది. ఏమిటంటే విషయాన్ని గందరగోళపరచవద్దని, చదివి వినిపించింది ఏమీ లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :— గౌరవనీయ రాఘవరెడ్డిగారు నరేంద్ర గారి మీద అన్నారు. ఆ విషయం క్లారిఫై చేయదలచుకున్నాను. నరేంద్రగారు అన్నది "పత్రికలలో వచ్చింది-రామారావుగారు చెప్పినట్లు తెలుస్తోంది" అన్నారు. అంతేకానీ దిటోగా రావడం కాదు.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఆ దిటో ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రతిపక్షనాయకులకు కూడా చదివి వినిపించమనండి

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి :— అనవసరంగా ముఖ్యమంత్రి గారు ప్రాబ్లం క్రియేట్ చేస్తున్నారు. వారిని స్టేట్‌మెంటు చేయమనండి, సరిపోతుంది.

(బెల్) (ఇంటరప్షన్)

శ్రీ యస్. విజయరామరాజు :— మీరు మాకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ యస్. నరసింహారెడ్డి :— ముఖ్యమంత్రిగారు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఫస్ట్ తరువాత స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. ఇందులో ప్రతిపక్ష నాయకులకు రహస్యంగా, సెపరేట్‌గా చెప్పింది ఏమీ లేదు. ఇందులో అనుకోవడానికి ఏమీ లేదు. అది పబ్లిక్ డాక్యుమెంట్. హౌస్‌లో అందరికీ చదివి వినిపించండన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అపోజిషన్ లీడర్స్‌ను అందరినీ మాట్లాడ నివ్వండి.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— మీరు డిస్కషన్‌కు అలా చేస్తున్నారు, అధ్యక్షా.

శ్రీ యస్. విజయరామరాజు :— అసలు పాయింట్‌ను విడిచిపెట్టి మిత్ర పక్షాలవారు కుమ్ములాడుకుంటున్నారు. న్యాయం చేకూర్చడంలో ఆలస్యం జరుగుతే అన్యాయం చేసినట్లు అవుతుంది. ఈవాళ ముఖ్యమంత్రి గారికి ఒక స్టేట్‌మెంట్ యివ్వ డంలో వున్న యిబ్బంది ఏమిటో తెలియడం లేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు ఈరోజే స్టేట్‌మెంట్ యివ్వడానికి తమరు ప్రయత్నం చేయాలి. సభా గౌరవాన్ని తమరు కాపాడాలి. ముఖ్యమంత్రిగారి చేత ఈవేళ స్టేట్‌మెంట్ యిప్పించాలి.

(శ్రీ మహమ్మద్‌జానీ, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి, శ్రీ యం. బాగారెడ్డి తదితరులు ఒకేసారి లేచినిలబడ్డారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. బాగారెడ్డి :— గౌరవ ముఖ్యమంత్రిగారు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చెప్పినమాటనే యిక్కడకూడా చెబితే సరిపోతుందికదా, ఆ మాట ప్రకారమే చెప్పమనండి.

శ్రీ యన్.టి. రామారావు తమ సన్నిధానంలో కూడా యిదే ప్లాను-సుప్రీం కోర్టు విషయంలో మాకు అత్యధికమైన గౌరవం వుంది. నాకు యిచ్చిన తీర్పును న్యాయపరంగా పరిశీలించడం జరుగుతున్నది. ఆ పరిశీలన పూర్తి అయిన తరువాత ప్రకటన చేయడం జరుగుతుందని-నేను తమకు మనవి చేశాను. అదే ఈనాడు గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. న్యాయపరిశీలన జరిగిన తరువాత తప్పకుండా నేను ప్రకటన చేయడం జరుగుతుంది. ఇందులో అనుమానించవలసిన విషయం ఏమీ లేదు, అని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను

(ప్రతిపక్ష సభ్యులు మూకుమ్మడిగా లేచి నిలబడి ఎప్పుడు, ఎప్పుడు, డేట్ చెప్పండంటూ కోరారు)

(ఇంటరప్షన్)

ఒక గౌరవసభ్యుడు ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఫైనాన్షియల్ డిఫికల్టీస్, ఇంకా చాలా విషయాలు విచారించిన తరువాత స్టేట్‌మెంటు యివ్వవలసి వస్తుంది. ఇప్పుడు అనగానే యిప్పుడే యివ్వడానికి కుదరదు. కొన్ని నిర్ణయాలను తీసుకున్న తరువాత స్టేట్‌మెంటు యివ్వడం జరుగుతుంది.

Mr. Speaker :— You please, do not try to brow beat me. You cannot compel the Chair.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా, జీరో అవర్‌లో ఏదయినా విషయం సభ దృష్టికి తీసుకురావచ్చునుగానీ, జీరో అవర్ రిప్లయి తీసుకోవడానికి కాదు.

(ఇంటరప్షన్స్)

జీరో అవర్ కానప్పుడు డిస్కషనే అవసరంలేదు. డైరెక్టుగా రూలు 329 విషయం తీసుకోండి.

(శ్రీయుతులు పి. జనార్ధన్‌రెడ్డి, మహమ్మద్ జానీ, జి. మల్లేష్, సి. హెచ్. రాజేశ్వరరావు తదితర ప్రతిపక్ష సభ్యులు లేచిని ల్చారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ముఖ్యమంత్రిగారికి తెలుసు, తమకు కూడా తెలుసు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చర్చకు వచ్చింది. రాష్ట్రవ్యాపితంగా ఆందోళనకరంగా, ప్రధాన సమస్యగా ప్రచారంలో వున్నప్పుడు, ముఖ్యంగా ఆర్థిక భారం మన రాష్ట్రంమీద పడుతుందన్నప్పుడు ముఖ్యమంత్రిగారు న్యాయపరమైన విచారణ సంపూర్ణంగా చేయించి సంతృప్తి కలిగే తీరులో ఒక తారీకును 4 లేక 5వ తారీకు అనే ఈ పద్ధతిలో చెబితే ప్రజలకు సంతృప్తిగా వుంటుంది. ఆయన ఈ పద్ధతిలో చెప్పగలిగితే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారే అతి ముఖ్య విషయం అని అంగీకరించారు. అతి ముఖ్యమైనదానిని అంత తేలికగా ప్రకటన చేయండని అనడం ఏమీ బాగుండదని మనవి చేస్తున్నాను. దాని విషయంలో జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఒక నిర్ణయానికి వచ్చినమీదట సభముందు పెట్టడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యుడు : 2 సంవత్సరాలనుండి సుప్రీంకోర్టులో పెండింగ్‌లో వున్నప్పుడు ఎవరూ ఎలిగేషన్ చేయలేదుకదా ? ఏమీ అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు ఏమి తొందర వచ్చింది ?

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఒక తారీకు చెప్పమనండి. టుడే ఆర్ మన్ డే

Mr. Speaker :— Hon'ble Chief Minister has categerically stated that after examining the pros and cons, decision will be taken. Again what is that you are asking?

శ్రీ సి.హెచ్ విద్యాసాగర్‌రావు :— రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం మీద పూర్తిగా నమ్మకం లేకుండా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌లో ఎన్నో అభియోగాలు చేశారు. ముఖ్యమంత్రిగారి మీద కూడా చేశారు. ముఖ్యమంత్రి మీద అభియోగం వచ్చినప్పుడు అది చర్చించే అవకాశం ఇవ్వకూడదా ? దాచుకుంటామా ?

Mr. Speaker :— You wait for the Statement.

Sri Ch. Vidyasagara Rao :— It is with me The details are here.

Mr Speaker :— You cannot compel me to give an assurance as to date and time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— ముఖ్యమంత్రిగారు సరయిన జవాబు ఇవ్వకపోతే మేము వెళ్ళిపోతాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— 329-సాంబశివరాజు గారు.

శ్రీ ఎ. నరేంద్ర :— 329 విషయం తీసుకోబోయే ముందు మంత్రుల చేత స్టేట్‌మెంట్స్ ఇప్పించారు. ప్రతిపక్ష నాయకులు చెప్పిన మీద ఇది ప్రధాన సమస్య పరిశీలన చేయవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. సుప్రీంకోర్టు రెండు సంవత్సరాలు పరిశీలించి జడ్జిమెంటు ఇచ్చింది. ఈ జడ్జ్‌మెంటు మీకు వ్యతిరేకంగా వస్తుందని మీరు ఆలోచించుకోలేదా ? రెండు సంవత్సరాలు కోర్టులో ఉంటే ఏమి చేశారని అధికారపక్ష సభ్యులు అంటున్నారు. కోర్టులో ఉంటే ఏమి చేస్తారు?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ ఇస్యూ మీద అల్లరి, గొడవ పెట్టాలని ఎవరి ఉద్దేశం కాదు. అపోజిషన్ వారమయినా మా అందరి ఉద్దేశం ఈ ప్రబ్లమ్ తొందరగా సాల్వ్ చేస్తే బాగుంటుంది బయట వేలాది మంది నిరీక్షిస్తున్నాం. మన రాష్ట్రం మీద

ఎంత బర్డెన్ పడుతుంది. పత్రికలలో వివిధ రకాలుగా వస్తోందని రాజేశ్వరరావుగారు చెప్పారు. ఈ ప్రాబ్లమ్ సాల్వ్ చేసేటందుకు వారు ఒక సజెషన్ ఇచ్చారు. ఇష్టం వచ్చినప్పుడు కాకుండా ఒక డేటు చెపితే బాగుంటుంది.

Mr Speaker :— Government have to consider all the implications of Supreme Court Judgement. They have to take a decision, then only the Chief Minister may be able to make a statement.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :— ఈ విషయం పత్రికలో వచ్చింది. అసలు రిటైరయినవారిని మళ్ళీ రిటర్న్ తీసుకోమని, సాలరీస్ ఇస్తామని వచ్చింది. ఈ విధంగా రావడంవల్ల అనుమానాలు ఎక్కువగా వస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు 4, 5 తేదీలలో చేస్తారా, ఎప్పుడు చేస్తారనే విషయములో ఒక డేట్ చబితే అందరికి సంతృప్తిగా వుంటుంది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— డెసిషన్ వచ్చి ఇప్పటికి 10 రోజులు అయింది. ఇంకా ఎన్ని రోజులు పడుతుంది ? అసలు దీనిని ఎక్సరసైజ్ చేయడానికి ఫైనాన్సియల్ కమిటుమెంటు ఎంత ? ఇది చెప్పడానికి ఎన్ని రోజులు పడుతుంది ? ఇది ముఖ్యమైన సమస్య కాబట్టి ఎన్నో రోజులు పడుతుంది అంటున్నారు. ఇలా అనడం న్యాయంగా, ధర్మంగా ఉందా ?

M.R. Speaker :— As this is an important matter, it is under consideration of the Government. The Government canno be compelled to do this or that.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ప్రజలు ప్రతి రోజూ చూస్తున్నారు అసలు ఈ రిటైర్డైన వారిని తీసుకుంటారా ? దీనికి రు. 60 కోట్లని రు. 40 కోట్లని రు. 80 కోట్లని రకరకాలుగా వస్తోంది. ఇది స్టేటు గవర్నమెంటు డబ్బా లేకపోతే ముఖ్యమంత్రిగారి స్వంత డబ్బు ఏమయినా ఉందా ? ధర్మకర్తనంటాడు. ధర్మకర్త చేసే పనా ఇది ?

(ఇంటరప్షన్స్)

M R. Speaker :— I am not permitting anybody to discuss. The Chief Minister has already stated. If you want further disession, give notice.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ గవర్నమెంటుకి రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదు.

M.R. Speaker :— Mr Rajasekhara Reddy, if you persist like this and stand like this, I will send you out of the House. You cannot go on making noise, like this. There seems to be no respect for the House.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మన రాష్ట్రి శాసనసభకు ఎటువంటి తీవ్ర పరిస్థితులలోను మనం అగౌరవపరచకూడదు. ప్రభుత్వ పక్షం వారికి ఇతర పక్షాలకు ముఖ్యంగా నా ప్రక్కన్న ఉన్న సభ్యులకు విన్నవిస్తున్నాను తీవ్రప్రయత్నం చర్చించకు పూనుకోకుండా సభా గౌరవాన్ని కాపాడాలి ముఖ్యమంత్రి గారు మరొకసారి ఆలోచించాలి. ఇది ఏదో కొంపలు అంటుకుపోయేది కాదు. వారు ధైర్యముతో, ఆత్మ విశ్వాసముతో ఎదుర్కోవాలి. దయచేసి వారు మరల ఆలోచించి కనీసం ఒక డేటు చెప్పాలి.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఏ విషమైన ఫైనాన్సియల్ ఇన్వాల్వ్‌మెంటు అనేది వుంది. అనేవిషయంలో అంచనాలు అన్నీ తయారు కావలసి వున్నాయి. ఇది సామాన్యమైన విషయం కాదు. కాబట్టి దీని విషయము లో నిర్ణయం పరిశీలన చేయడం జరుగుతోంది. నేను సెప్టెంబరు 15వ తేదీలోపల దీని విషయం ప్రకటించడం జరుగుతుంది.

(కాంగ్రెసు పక్ష సభ్యులు కొందరు షేమ్ షేమ్ అని అరిచారు)

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇంకా 15 రోజులు అంటే ఇది ఇనెఫిషియంటు గవర్నమెంటా ?

(Sri H. B. Narse Gowd in the Chair)

శ్రీ ఎ. నరేంద్ర :— ముఖ్యమంత్రిగారు చాలా పటందాతో ధైర్యముతో చెప్పారు. 15వ తేదీ లోపల చేస్తామని. ఇప్పుడు సభకు ఒక హామీ కావాలి. ఈలోపల సుప్రీం కోర్టులో రెవ్యూ పిటీషన్ వేస్తారనే అనుమానం వుంది అలా చేస్తే మీ గోతులు మీరె తవ్వుకున్నట్లు అవుతుంది. దయచేసి రెవ్యూ పిటీషన్ వెయ్యము అని సభకు హామీ ఇవ్వాలి. అలా చేస్తే అప్రతిష్టపాలయి పోతుంది.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, మిత్రులు నరేంద్రగారు అడిగిన పాయింట్‌కు సమాధానం రాలేదు బిజినెస్ ఎడ్వైజరి కమిటీలో జరిగిన విషయాన్ని

మనవిచేయకతప్పదు. ముఖ్యమంత్రిగారు నేను ఢిల్లీ వెడుతున్నాను, వచ్చిన తరువాత ఫస్ట్ తరువాత నేను సమాధానం చెబుతాను అని చెప్పారు. దీనిపై బయట రకరకాల వార్తలు వస్తున్నాయి. ఉద్యోగులను తీసుకోవడం లేదని కొన్ని పత్రికలు వ్రాస్తావుంటే డబ్బు ఇస్తే సరిపోతుందని కొన్ని పత్రికలు వ్రాస్తున్నాయి. ఈ విషయాలు సభకు తెలియకుండా బయట ముందు తెలియడం సభకు అగౌరవమని మనవిచేస్తున్నాను. ఇటువంటి వూహాగానాలకు తావు లేకుండా గవర్నమెంటు దీనికి టాప్ ప్రెయారిటి ఇచ్చి పలానాతేదినాడు ప్రకటన చేస్తామనీ, దీనిపై రెవ్యూ పిటిషన్ వేయము అని ముఖ్య మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు :— ప్రతిపక్షనాయకులు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి సమాధానం చెప్పడం సభమర్యాద. ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :— న్యాయపరమైన సలహా తీసుకోవడం జరుగుతూ వున్నదని మనవిచేస్తున్నాను. ఏవిధమైన చర్య తీసకోవాలో పూర్తిగా దీని విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. దీని విషయంలో హౌసులో కమిట్‌మెంట్ చేయడం జరగదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— న్యాయపరంగా నిర్ణయించాలని, న్యాయపరమైన సలహా తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పడం న్యాయం కాదు. సుప్రీంకోర్టు జడ్జీలు ఇచ్చిన న్యాయపరమైన తీర్పు తరువాత ఇంకా న్యాయపరంగా ఆలోచించడం ఏమిటి ?

శ్రీ ఎస్ రాఘవరెడ్డి :— ముఖ్యమంత్రిగారు 15వ తేదీ లోగా చేస్తామని చెబుతున్నారు. బి.ఏ.సి లో నాలుగో తేది ఢిల్లీ వెళ్ళి వచ్చిన తరువాత ప్రకటిస్తామని చెప్పినతరువాత ఎప్పుడు చేస్తారో చెప్పమంటే ఎలా సాధ్యం ?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, నేను మరోవిషయం తమదృష్టికి తీసుకు రాదలచుకున్నాను. భూసంస్కరణ సంబంధించి సుప్రింకోర్టు తీర్పుఇచ్చినదృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఎమెండ్‌మెండ్ తీసుకువచ్చి భూమి లేని పేదలకు భూమి పంచాలి, రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలు, బలహీనవర్గాల వారు ఆందోళన చేస్తున్నారు, ప్రదర్శనలు జరుపుతున్నారు. దానిగురించి నేను నోటీసు ఇచ్చాను. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు దీనిని గురించి సుప్రింకోర్టు తీర్పుననుసరించి, ఒక సవరణ తీసుకువచ్చి భూమి పంపకం జరపాలని కోరుతున్నాను.

## MATTER UNDER RULE 329

re Murder of three persons by organised Goondas in a Hotel at Vizianagaram during July 1985.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :— అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఆంధ్రటానరీస్ మిల్లు మూతపడివుందని, లాకౌటు లో వుందని తమకు రూల్ 329 క్రింద ఒక నోటీసు ఇచ్చాను. దానిని తమరు రిజెక్టు చేసినట్లు తెలిసింది. రెండు నెలల నుండి లాకౌటులో వుండటం వల్ల అక్కడి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దానిని రిజెక్టు చేయడం మంచిది కాదనీ, దానిని పునః పరిశీలించవలసిందిగా తమను కోరుతున్నాను. ఇక, అధ్యక్షా, ఇప్పటి సబ్జెక్టు విషయానికి వస్తే విజయనగరంలో రామోహన గుప్త హత్య జరిగి నెల రోజులు కాకముందే మరొక హత్య జరగడం ఘోరమైన విషయమని మనవిచేస్తున్నాను. విజయనగరంలో కన్యకాపరమేశ్వరి ఆలయం టౌన్ మధ్యలో వుంది. అక్కడే మనోరమా లాడ్జి వుంది. అందులో గుండాలు గది తీసుకొని వున్నారు. అదే లాడ్జిలో పని చేసే కొండలరావును రాత్రి పదిగంటల సమయంలో తమ రూముకు పిలిచి మీ యజమాని ఆస్థి వివరాలు చెప్పవలసిందని అడగడం. అతను చెప్పకపోవడం వల్ల అతనిని పొడిచి చంపడం జరిగింది. అలాగే మేనేజరను, కాకినాడ నుంచి వచ్చి మరో గదిలో వుంటున్న చలపతిరావు అనే వ్యక్తిని పొడిచి వారు పారిపోవడం జరిగింది. దోషులను వెంటనే పట్టుకోవాలని హత్యకు గురి అయిన కొండలరావు, అప్పలరాజు కుటుంబాలకు ముఖ్యమంత్రి ఫండ్‌నుండి సహాయం చేయాలని కోరుతున్నాను.

హోం, శాసన నిర్మాణ వ్యవహారాలశాఖమంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు):— విజయనగరంలోని మనోరమా లాడ్జిలో 19/20-7-1985 తేదీ రాత్రి ఒంటిగంట ముప్పై నిమిషాలకు విజయనగరానికి చెందిన రూంబాయ్ అయిన ఉడత కొండలరావు, ఆ లాడ్జిలో ఉంటున్న కాకినాడ వాస్తవ్యుడు లింగమళ్ళ చలపతిరావు, గజపతి నగరం గ్రామానికి చెందిన కందుల అప్పలరాజు అనే ముగ్గురిని పొడిచి చంపారు. అంతేకాకుండా ఆ లాడ్జిలో ఉంటున్న బూరా ఆనందరెడ్డి అనే వ్యక్తిని నడుములో పొడిచి అతనినుండి పదివేల మూడువందల రూపాయల విలువగల నగదు, నగలు దొంగిలించారు. ఈ సంఘటనకు సంగం రవి, ప్రసాద్ అనే ప్రసన్నకుమార్, ఎం. జి. ఎస్. కుమార్, శంకర

re : Murder of three persons by organised Goondas in a Hotel at Vizianagaram during Julp 1985.

ప్రసాద్. పల్ని ఆర్ముగం, ముక్కాల నరసయ్య ఆనేవాళ్లు బాధ్యులు. ఎం. జి. యస్. కుమార్‌ను రిక్షావాళ్ళు పట్టుకున్నారు. శంకరప్రసాద్, పల్ని ఆర్ముగం, ముక్కాల నరసయ్యను 399 నెం. హెడ్‌కానిస్టేబులు ఇ పట్టణంలోనే అరెస్టుచేశారు. 23-7-85 తేదీన సంగం రవిని బొంబాయిలో అరెస్టుచేయగా. ప్రసన్నకుమార్‌ను విజయనగరం సర్కిల్ ఇన్‌స్పెక్టరు విశాఖపట్టణంలో అరెస్టుచేసి అతనినుండి రూ. 3000/-ల నగదును బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఐపిసి 302, 341, 395, 326, 324 సెక్షనుల క్రింద విజయనగరం వన్‌టౌన్ పోలీసుస్టేషనులో నేరం నెం. 150/85గా ఒక నేరాన్ని రిజిస్టరుచేసి సకాలంలో చర్య తీసుకోవడం జరిగింది.

ఈ నేరం మనోరమా లాడ్జి మొదటి అంతస్తులో జరిగింది. నిందితులు 16-7-85 తేదీనుండి మనోరమా లాడ్జిలోని 112వ నెంబరు గదిలో వుంటున్నట్లు దర్యాప్తులో వెల్లడయింది. 19-7-1985 తేదీన నిందితులు రాత్రి పొద్దుపోయేవరకు మద్యం సేవిస్తూ మరణించిన రూమ్‌బాయ్‌ని తమ గదిలోకి తీసుకొనివెళ్ళి, లాడ్జి యజమాని ఇల్లు ఎక్కడ వుందో చెప్పవలసిందిగా అడిగారు. సంగం రవి అతని కాళ్ళను తాడుతో బంధించి కొట్టాడు. అతను పెద్దగా అరవగా ప్రసాద్ అనే ప్రసన్నకుమార్ ఆతన్ని పొడిచి చంపాడు. వారు ఆ లాడ్జి యజమాని ఇంట్లో దొంగతనం చేయాలనే ఉద్దేశంతో వున్నందున ఆ లాడ్జి మేనేజరు అయిన తనికెళ్ళ సోమేశ్వరరావును తమ గదికి తీసుకొని వచ్చి లాడ్జి యజమాని ఇల్లు ఎక్కడ వుందో చూపించవలసిందిగా అతనిని కత్తితో బెదిరించారు. మేనేజరు గట్టిగా అరవగా నిందితులు అతనిని కొబ్బరి తాడుతో బంధించారు. ప్రసన్నకుమార్ అతని ప్యాంటు జేబులో వున్న రూ. 500/-లను లాక్కున్నారు. ఆ తరువాత, తమను లాడ్జి యజమాని ఇంటికి తీసుకువెళ్ళమని చెప్పి నిందితులు మేనేజరును గదినుండి బయటకు తీసుకుని వచ్చారు. ఆ సమయంలో, కాకినాడ వాస్తవ్యుడు లింగమళ్ళ చలపతిరావు తను వుంటున్న 116వ నెంబరు గదినుంచి టాయిలెట్‌కోసం ఆ గదిని దాటి వెళుతూ వున్నాడు. అతడు నిందితులను ప్రశ్నించగా ప్రసన్నకుమార్ ఆతన్ని పట్టుకోగా, సంగం రవి అతనిని కూడ కత్తితో పొడవటంతో అతడు అక్కడికక్కడే చనిపోయాడు. ఈలోగా కౌంటరుదగ్గర నిద్రపోతున్న గజపతినగరం వాస్తవ్యుడు కలిదుల అప్పలరాజు మేల్కొన్నారు. సంగం రవి ఆయనను కూడ కత్తితో పొడవగా ఆయన అక్కడికక్కడే మరణించాడు.

పై మూడు మృతదేహాలను ముగ్గురు వైద్య అధికారులు పోస్టుమార్టం జరిపారు. షాకువల్ల, అనేక గాయాల మూలంగా విపరీతంగా రక్తస్రావం జరిగినందున మరణం సంభవించిందని వారు అభిప్రాయపడ్డారు.

ఆ గదిలో ఒక ఫోల్డింగు కత్తి, ఒక నాటుపిస్తోలు, ఒక స్టీరియో క్యాసెటు, కొన్ని కొబ్బరికాయలు, ఖాళీ బ్రాండీ సీసా, ఒక గ్లాసు, స్పానర్ల సెట్టు, ఒక ట్ట పైపును కనుకొని వాటిని స్వాధీనం చేసుకొన్నారు.

నిందితులందర్ని నిర్బంధించడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో వుంది. రసాయన పరీక్షకుని నివేదిక రావలసి వుంది. అంతేకాకుండా వేలిముద్ర నిపుణుల నివేదిక కూడ రావలసి వుంది. సాధ్యమైనంత త్వరగా చార్జిషీటు దాఖలు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ పి. సాంబశివరాజు :— వారి కుటుంబాలకు రిలీఫ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. వారు పేదవారుకనుక వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి ఫండ్‌నుండి రెండువేల రూపాయలు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

11-00 a.m. శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రస్తుతం వున్న రూల్స్‌ప్రకారం అటువంటి అవకాశంలేదు. ఏమైనా జిల్లా కలెక్టరు వారి పరిస్థితులు తెలుసుకొని, అర్హత వుంటే తప్పక పరిశీలించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

re : Brutal murder of three persons and attack on a Picnic party at Mylaram village near Ditchpally, Nizamabad district cn 25-8-1985.

శ్రీ వి. రామ్‌భూపాల్‌చౌదరి (కర్నూల్) :— అధ్యక్షా, మన రాష్ట్రం కూడా పంజాబు మాదిరిగా తయారవుతున్నదనిపిస్తున్నది. 25-8-1985వ తేదీ మైలారం గ్రామానికి చెందిన దాదాపు 90 కుటుంబాలవారు సల్లాగిరి గ్రామంలో వున్న రాజరాజేశ్వరి దేవాలయం దగ్గరకు వన భోజనానికి వెళ్ళారు. అక్కడకు అకస్మాత్తుగా పీపుల్స్‌వార్

గ్రూపుకు చెందినవారు, నక్సలైట్స్ 15 మంది పిస్టల్స్, రైఫిల్స్‌తో వచ్చి దారుణంగా దాడి జరపడంవల్ల ఒకరు అక్కడికక్కడే చనిపోవడం, ఇద్దరు హాస్పిటల్‌లో చనిపోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎం.ఎల్.ఏ.లకు భద్రత లేనప్పుడు ఇక సామాన్య మానవులకు రక్షణ ఎక్కడ వుందని అడుగుతున్నాను. లా అండ్ ఆర్డర్ పూర్తిగా బ్రేక్ అయింది. ఏ పార్టీకి, ఏ గ్రూపుకు చెందినవారైనప్పటికీ దోషులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ రాష్ట్రం మరో పంజాబుగా మారుతుందేమోనన్న భయం కలుగుతున్నది. కనుక శాంతిభద్రతలను రక్షించడంలో ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, గ్రామాలలో వర్షాలుపడిన తరువాత వనభోజనాలకు చెట్ల క్రిందకు వెళ్ళడం ఒక అలవాటుగా వుంది. అదే విధంగా 200 మంది పేద రైతులు దగ్గరలో వున్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం దగ్గరకు వెళ్ళి కమ్మగా వంటలు వేసుకుని, తినబోతూ వుండగా ఒక్కసారి ఉప్పెన మాదిరి పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందినవారు వచ్చి పది కాల్పులు జరిపి గంగారాం, భీమయ్య అనే వారిని చేతులు వెనక్కు విరిచి, కట్టివేసి కాల్చి చంపడం జరిగింది. చాలామందిని గాయపరచడం జరిగింది. అక్కడ చేరినవారు తమ వంటకాలను ఎక్కడివి అక్కడే వదిలి చెల్లాచెదరు కావడం జరిగింది. పీపూల్స్ వార్ గ్రూపుకు, నక్షలైట్సుకు చెందిన వారి కార్య కలాపాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌ను, హూమ్ గార్డును చంపారు. అదిలాబాదులో సబ్ ఇన్స్‌పెక్టర్‌ను చంపారు. రాష్ట్రంలో పోలీసువారికి రక్షణ లేనప్పుడు ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ వుంటుందో అర్థం కావడం లేదు. మన రాష్ట్రంలో శాంతిభద్రతను పోలీసులు కాపాడలేకపోతే బి. ఎస్. ఎఫ్‌కు, మిలిటరికి అప్పగించడం అవసరమేమోనని కూడా నేను భావిస్తున్నాను. అదిలాబాద్‌లో కలెక్టరును ఘెరావ్ చేసి ఆయనను కదలకుండా చేశారు. మంత్రిగారు ఐరన్ హ్యాండ్‌లో డీల్ చేస్తామని స్టేటుమెంటు ఇచ్చారు. స్టేటుమెంటు ఇచ్చిన తరువాతనే పోలీసులను, సబ్‌ఇన్స్‌పెక్టరును చంపడం జరిగింది. ఈ రాష్ట్రములో లా అండ్ ఆర్డరు సిట్యుయేషన్ దిగజారిపోతున్నది. ఇది పంజాబు రాష్ట్రంగా

re : Brutal murder of three persons and attack on a picnic party at Mylaram Nizamabad district on 25-8-1985.

మారకుండా చూడాలి. అవసరమైతే అన్ని చర్యలు తీసుకోవాలి. నేను చెప్పినట్లుగా అవసరమైతే కొన్ని ప్రాంతాలను మిలటరీకి అప్పజెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, 25-8-1985 నాడు ఎల్లారెడ్డిపల్లి తాలూకా మైలవరం గ్రామములో 90 పేద కుటుంబాలవారు-పాపం-వనభోజనాలకు సిద్ధులగుట్ట వద్దకు వెళ్ళారు. గౌరవసభ్యులు యిరుపురు చెప్పినట్లుగా భోజనాలు ఏర్పాటు చేసుకొని తిని కూర్చున్నటువంటి సమయములో అక్కడికి సుధాకర్ అనే పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన దళ నాయకుడు మరో 14 మంది కలిసి వచ్చి వారి మీద దాడి చేయడం జరిగింది. దాడి చేసినప్పుడు అక్కడికక్కడ ఏమిటి అని అడుగలేదు. ఘర్షణ లేదు. చర్చ జరుగలేదు. వారు భోజనం చేసి కూర్చున్నారు. సాయంత్రం మూడు గంటలకు టీ త్రాగి యిండ్లకు వెళ్ళాలనుకునే సమయం. అప్పుడు యీ 15 మంది వచ్చి బాంబులు విసరడం, తుపాకులతో కాల్చడం జరిగిన మాట వాస్తవం. వెంటనే 50 సంవత్సరాల కొల్లి పెద్ద గంగారాం అక్కడికక్కడే చనిపోయాడు. ఏనుగు, గంగమ్మ, కోలి భూమయ్య, మామిడి బోదన్న, గడ్డం సర్పయ్య కొలి గంగమ్మ అనే స్త్రీ, యీ అయిదుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి తరువాత ఏనుగు గంగారాం చనిపోవడం జరిగింది. గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమంటే ఆంధ్ర దేశములో యిటీవలి కాలములో ఉగ్రవాద దళాలు ఉధృతం ఎక్కువ అయిన మాట వాస్తవం. ముఖ్యంగా నిన్న మొన్న పైలా వాసుదేవ రావు ఒక ప్రకటన చేశాడు-కొండపల్లి సీతారామయ్య పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందినటువంటి వారు-మనము యీ రకంగా హత్యా రాజకీయాలలో పాల్గొంటే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావా లనుకుంటున్నది అని ఉగ్రవాద దళానికి చెందిన నాయకుడు ఒక ప్రకటన చేయడం జరిగింది. ఆంధ్రదేశములో ముఖ్యంగా అదిలాబాదు, కరీంనగరం, నిజామాబాదు, వరంగల్ జిల్లాలలో యీ పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన దళాలు విస్తృతంగా వారి కార్యక్రమాలను యిటీవలి కాలములో ఉధృతం చేసిన మాట వాస్తవం. దానికి యీ రాష్ట్ర ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటున్నది అని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు చెబుతాను. నేను అదిలాబాదు, కరీంనగరం, నిజామాబాదు, వరంగల్ ప్రాంతాలలో పర్యటన చేసి అక్కడి పోలీసులతో చర్చలు జరిపి, ప్రజలతో ఆత్మస్థైర్యం కలగ డానికి, పోలీసు దళాల్లో ఆత్మస్థైర్యం కలగడానికి అనేక మంది ప్రజా ప్రతినిధులతో కూడ చర్చలు జరిపాను. ఈ దళాల యొక్క చర్యలను ప్రభుత్వం గమనిస్తున్నది

re : Brutal murder of three persons and attack on a picnic party at Mylaram village near Ditchpally, Nizamabad district on 25-8-1985.

ఎక్కడ ఈ కార్యక్రమాలు సాగుతున్నవనే విషయములో-1984కు ముందు నుండి కూడా కొండపల్లి సీతారామయ్య అధ్వర్యములో వున్న గ్రూప్‌వారు అరాచకాలను పెంచారు. సమాజములో వున్న ఆర్థిక సాంఘిక అసమానతలను తొలగించడానికి చేసే ప్రయత్నముగా గాకుండా ఈ దళమువారు అక్కడ వున్నటువంటి ఎక్సైజు కాంట్రాక్టర్లను మిగతా వారిని బెదిరించడం జరుగుతున్నది. వారి కార్యక్రమాలు ఎలా వున్నవో యీనాడు మైలవరంలో జరిగిన సంఘటనే తెలుపుతున్నది. అక్కడి ప్రజలు పోలీసులకు యిన్‌ఫార్మర్లు చేరారని కాదు, ఆ చంపబడినటువంటి వారు కేవలము తాటాకు గుడిసెల్లో వుంటే పేద కష్టజీవులు, ఎందుకు యీ రకంగా వారు కార్యక్రమాలు చేస్తున్నారంటే, యీ మైలవరం గ్రామములో ఎక్స్‌ట్రీమిస్టు యాక్టివిటీస్ పెంచడం కొరకు యీ దళనాయకులు అక్కడ తలదాల్చుకుంటామని చెప్పినప్పుడు ఆ గ్రామ ప్రజలు మొత్తం వారిని నిరాకరించి, మా గ్రామములో ఎక్స్‌ట్రీమిస్టు దళాలు వుండడానికి వీలు లేదని చెప్పినందున వారు కక్షతో, మీరు మమ్ములను నిరాకరిస్తారా అని చంపనే యీ కార్యక్రమం తీసుకున్నారు. అదే రకంగా నిజామాబాదు, అదిలాబాదు కరీంనగరం, వరంగల్ జిల్లాల్లో వారి ఆగడాలు పెరుగుతున్నవి, ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది. నేను మనవి చేసేది-ప్రజల్లో, పోలీసుల్లో, ఆత్మస్థయిర్యం పెంచడానికి యీ సభ యావత్తు అన్ని పక్షాల నాయకులు యీ ప్రభుత్వం తీసుకునేటటువంటి చర్యలకు మద్దత్తును ప్రకటించాలి. నేను అదిలాబాదు, కరీంనగరం ప్రాంతాలకు వెళ్ళి వచ్చిన తరువాత ఆగష్టు నెలలో మైలవరం కేసు జరిగితే, ఎస్.ఐ మర్డరు 8వ నెలలో జరిగితే, సోమన్న అనే కానిస్టేబులును 7వ నెలలో చంపితే, హోంగార్డును 7వ నెలలో చంపితే, పాపం, అర్థరాత్రిలో గాంధీ యువజన సంఘానికి చెందిన ప్రకాశరావును 7వ నెలలో చంపితే, యీ విధంగా ఎక్స్‌ట్రీమిస్టు యాక్టివిటీస్ యీస్ట్ గోదావరి నుండి అదిలాబాదు వరకు జరుగుతుంటే పోలీసులు చర్యలు తీసుకుంటుంటే పౌర హక్కుల సంఘం అని పేరు పెట్టుకున్నవారు పోలీసుల గురించి ప్రశ్నిస్తున్నారని మనవి చేస్తున్నాను మనమందరం కూడ ప్రజలను ఉత్తేజపరచవలసిన అవసరం వుంది. ఇది ఒక పార్టీ సమస్య కాదు. ఆంధ్ర దేశములో పౌర జీవనానికి సంబంధించిన విషయమని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తరఫున కఠినమైనటువంటి చర్యలు తీసుకోడం జరుగుతున్నది. కేంద్రము నుండి హోం మినిస్టరు గారు వచ్చినప్పుడు ఆయనకు కూడ

re : Brutal murder of three persons and attack on picnic party at Mylaram village near Ditchpally Nizamabad district on 25-8-1985.

చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్‌కు రెండు బెటాలియన్స్‌ను పంపించమని అడగడం జరిగింది. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నక్సలైటు తీవ్రవాద కార్యక్రమాలు పెచ్చుపెరిగిపోతున్నవి. వారు ఆర్థికంగా సాంఘికంగా పేద ప్రజల అభివృద్ధి కోరడం గాకుండా, సంఘాన్ని భయపెట్టి విచ్చలవిడిగా రౌడి చర్యల ద్వారా ఉగ్రవాద కార్యక్రమాలు సాగిస్తున్నారని ఎస్.బి.చవాన్ గారు హైదరాబాదు వచ్చినప్పుడు నేను ముఖ్యమంత్రిగారు రెండు బెటాలియన్స్‌ను పంపించమని కోరడం జరిగింది. ఈ ఎక్స్‌ట్రీమిస్టు యాక్టివిటీస్‌ను అణచివేయడానికి యీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి దళాలను ఏర్పాటు చేసింది. మైలవరంలో ఆ సంఘటన జరిగిన వెంటనే ఎస్.పి.డి ఐ జి.గారు వెళ్ళడం జరిగింది. ఎస్.పి.డి ఎస్ పి సి స్పెషల్ పోర్టీస్‌ను ఏర్పాటు చేసి నేరస్థుల ఆచూకీ తీయడానికి తీవ్రముగా గాలిస్తున్నారు. ఈ పని దర్యాప్తులో ఒక మనివి. ఆ నాలుగు జిల్లాల్లో ప్రజలు ఏ ఒక్కరు కూడా ఆ దళాల ఆచూకి చెప్పడానికి ముందుకు రావడం లేదు. కరీంనగర్, అదిలాబాదు, నిజామాబాదు, వరంగల్‌లలో దళం నాయకులు కనబడితే చెప్పండి అని పోలీసులు అడిగితే చెప్పే పరిస్థితిలో ప్రజలు లేరు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ప్రజలు చెప్పిన తరువాత మీరు చేసేవి ఏమిటి ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పరిస్థితిని అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మసాల ఈరన్న :— నాటు బాంబులను, నాటు పిస్తోళ్ళను కంట్రోలు చేయండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈరన్న గారు సహకరిస్తే తప్పకుండా కంట్రోలు చేస్తాము. నేను ఏ విషయాన్ని సభకు దాచడం లేదు. ఉన్నటువంటి పరిస్థితిని సభకు చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగ్రవాద దళాలను అరికట్టడానికి చర్య తీసుకుంటున్నది. వారు చెప్పే ఆర్థిక సాంఘిక అసమానతలను తొలగించడానికి యీ ప్రభుత్వం ఆ జిల్లాల్లో అనేక కార్యక్రమాలను తీసుకుంటున్నది. ఈ నేరస్థులను

re : Brutal murder of three persons and attack on a picnic party at Mylaram village near Ditchpally Nizamabad district on 25-8-1985

పట్టుకోడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోలీసు శాఖ అవిరళ కృషి చేస్తున్నది. మీ అందరి సహకారాన్ని కూడ అందించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. తప్పకుండా ఉగ్రవాద కార్యక్రమాలను అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) :— ప్రశాంతంగా ఉన్నటువంటి నిజామాబాద్ జిల్లా ఈ పరిస్థితికి రావడం చాలా బాధాకరంగా ఉంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పింది, హోం మినిష్టరుగారు చెప్పింది నిజం. ప్రజలు సపోర్టు ఇవ్వడంలేదని మంత్రిగారు చెప్పారు. ప్రజలకు ధైర్యాన్ని కలిగించవలసిన అవసరం ఉంది. పోలీసు వారు ఖాకీ బట్టలు వేసుకొని ప్రజలను దోచుకొంటున్నారనే అభిప్రాయం ప్రజలలో ఉంది. ఈ విషయం చెప్పడానికి నేను విచారిస్తున్నాను ఎప్పటినుంచో ఆ వ్యవస్థ అలాగుంది. ఇప్పుడు హోం మినిష్టరుగారు ధైర్యంగా ఆ జిల్లాలన్నీ తిరుగుతున్నారు. ప్రజలనుంచి సపోర్టు రావాలని అంటే వారిని నైతికంగా మెరుగుపరచవలసిన అవసరం ఉంది. మా ప్రాంతంలో ప్రశాంత వాతావరణాన్ని కలిగించడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాంభూపాల్‌చౌదరి :— టెర్రరిస్టులు వచ్చారని మంత్రిగారు అన్నారు. మన రాష్ట్రంలో యాంటి టెర్రరిస్టు యాక్టు ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా ? 15 మంది విచ్చలవిడిగా హత్యలు చేస్తే అందులో ఒక్కరినయినా ప్రభుత్వం అరెస్టు చేసిందా ? పంజాబు రాష్ట్రంలో మాదిరిగా తయారుకాకుండా యీ రాష్ట్రాన్ని శాంతియుతంగా ఉంచడానికి ప్రభుత్వం యాంటి టెర్రరిస్టు యాక్టును ప్రవేశపెడుతుందా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మంత్రిగారు చెబుతూ పౌర హక్కుల సంఘం పేరుమీద కొంతమంది ప్రెషరైజు చేస్తున్నారని అన్నారు. పౌరహక్కులసంఘం పేరు మీద కొంతమంది నక్సలైట్లు తిరుగుతున్నారని గత సంవత్సరం 10 వేలమంది జనం ఒక ప్రొసెషను చేసి ఒక మెమొరాండం ఇచ్చారు. దానిమీద ప్రభుత్వం ఏమి యాక్షను తీసుకున్నారు ? ప్రజలు చెప్పడంలేదు. అందువల్ల యాక్షను తీసుకోలేకపోతున్నామని

re : Brutal murder of three persons and attack on a picnic party at Mylaram village near Ditchpally Nizamabad district on 25 8-1985.

మంత్రిగారు చెబుతున్నారు 15 రోజులక్రితం కామారెడ్డిదగ్గర గ్రామంలోని కొంతమంది ప్రజలు పోలీసుస్టేషనుకు వెళ్ళి మా గ్రామంలోకి నక్సలైట్సు వచ్చి బెదిరిస్తున్నారు. మీరు వచ్చి రక్షణ కల్పించాలి అంటే, మీరు పొండి అని బాధ్యతలేకుండా పోలీసువారు ప్రవర్తించారు. పోలీసువారికి ఇన్‌ఫారం చేశారని అక్కడ వారిని నక్సలైట్సు చంపడం జరిగింది. దీనికి ప్రభుత్వం ఏమి చేయుతున్నది? ఆర్థికంగా, సాంఘికంగా చాలా కార్యక్రమాలు తీసుకున్నామని అన్నారు. ఏమి కార్యక్రమాలు తీసుకున్నారు. అక్కడ వున్నటువంటి ప్రోగ్రాము మీరు ఎంక్వేరీ చేయాలి. అక్కడున్నటువంటి పేదవారిని, గిరిజనులను కానిస్టేబుల్సుగా రిక్రూట్ చేసుకొని 1, 2 బెటాలియన్నును అక్కడ వుంచండి వారు ఆ గ్రామాలలో వుంటారు. ఆ ఏరియా అంతా వారికి పరిచయం వుంటుంది. అందుచేత ఆ ప్రాంతాలనుంచి 1, 2 బెటాలియన్నును సెలెక్టు చేస్తారా? అక్కడ ఇప్పుడు మీరు తీసుకున్నటువంటి సాంఘిక చర్యలేమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ విషయం ఉధృతం గురించి చెప్పడానికి చెప్పాను శ్రీ రాంభూపాల్ చౌదరిగారు, శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు చెప్పిన విషయాలు పరిశీలిస్తున్నాము. యాంటి టెర్రరిస్టు బిల్లు తీసుకొని వచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. నక్సలైట్సు యాక్టివిటీసు అరికట్టుటకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఎవరిగురించి అయినా ఇన్ఫర్మేషను వస్తే వారిని పట్టుకొనడానికి పోలీసులు వెళ్ళడం. ఆ పోలీసువారిపై ఆ నక్సలైట్లు ఎదురుకాల్పులు జరపడం మనం చూస్తూనే వున్నాము, ఎవరు ఎక్స్ట్రిమిస్ట్సో వారి విషయాలు తెలుసుకున్నాము. వారిని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు గౌరవసభ్యుల సహకారాన్ని అర్థిస్తాను మేము కావలసిన కార్యక్రమాలు చేస్తున్నాము. ఆయా ప్రాంతాలకు స్పెషల్ ఫోర్సును పంపిస్తున్నాము. ఈ సమస్య తీవ్రతను అందరూ అర్థం చేసుకోవాలని చెప్పాను. తీవ్రవాదుల చర్యలను అరికట్టడానికి కావలసిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మంత్రిగారు సరైన చర్యలు తీసుకుంటున్నాం, సత్వరమైన చర్యలు తీసుకొంటున్నామని అంటున్నారు. గ్రామాలలోని ప్రజలు ఇన్ఫర్మేషను చెప్పుటకు ఎవరూ ముందుకు రావడంలేదని మంత్రిగారు చెప్పారు. ముందుకు

re : Brutal murder of three persons and attack on a picntc party at Mylaram village near Ditchpally Nizamabad district on 25-8-1985.

వచ్చినవారిని నక్సలైట్లు చంపారని అంటే మంత్రిగారు ఏమి చర్యను తీసుకున్నారు ? నేను పౌరహక్కుల సంఘం గురించి చెప్పాను. దానిని గురించి ఏమి చెప్పలేదు. అలాగే స్థానికులను కానిస్టేబుల్సుగా రిక్రూట్ చేసుకుని అక్కడ పుంచడం గురించి చెప్పాను. దానిని గురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అక్కడ స్థానికులను- ట్రైబల్సును పోలీసు ఉద్యోగాలలోకి తీసుకోనుటకు చర్యలు ప్రారంభించాము. కరీంనగరం, అదిలాబాదు, నిజామాబాదు, మొదలైనచోట్ల స్థానికులను-ట్రైబల్సును తీసుకొని అక్కడ వారిని వేసి చేస్తున్నాము. నిజామాబాదు జిల్లాలో కామారెడ్డి సమీపంలోని గ్రామంలోకి తీవ్రవాదులు వచ్చి భయపెడుతున్నారని ఆ గ్రామంలోనివారు వెళ్ళి పోలీసు స్టేషనులో చెబితే పోలీసులు ఏమి చర్య తిసుకోలేదని, ఆ ఇన్ఫర్మేషన్ ఇచ్చినవారిని తీవ్రవాదులు చంపారని ఇంద్రసేనారెడ్డి గారు అంటున్నారు. ఆ పోలీసుల మీద దర్యాప్తు చేయిస్తున్నాము. వెంటనే డిఐజి వెళ్ళి ఎంక్వయిరీ చేస్తున్నారు. ఇన్ఫర్మేషన్ ఇచ్చినా సకాలంలో ఎందుకు సక్రమంగా వ్యవహరించలేదనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ సంఘటనలో ఇద్దరు చనిపోయారు. అటువంటప్పుడు ఆ పోలీసులను ఎందుకు సస్పెండు చేయలేదు ఆ ప్రాంతంలో కాన్ఫిడెన్సు క్రియేట్ చేయుటకు మీరు వెంటనే యాక్టు చేయాలి. చేయకుండా పోలీసులు వారిని వదిలిపెడుతున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కామారెడ్డి పోలీసు సంఘటనపై దర్యాప్తు చేయించి ఏం చర్యలు తీసుకున్నామో శ్రీ ఇంద్రసేనారెడ్డిగారికి నేనుస్వయంగా చెబుతాను.

... ...

ఛైర్మన్ :— మెటీరియల్ రాకపోవడంచేత కాలింగు అటెన్షను నెం 1,2 పోస్టుపోన్ చేస్తున్నాను.

.... ....

11-30 a.m శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— హౌసులో ఒక ప్రొసీజర్ పాటిస్తున్నాము. సూచాయిటోగా చైర్మన్ ఒక నిర్ణయం తీసుకుని హౌసు మీద రుద్దడానికి వీలులేదు.

Chairman :— I am postponing that. I have announced that the materials is not with the Minister and the Minister requested for the postponement. That is what I have announced.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఒకసారి ఎజెండాలో పెట్టిన తరువాత సమాచారం లేదు అనడానికి వీలులేదు.

Chairman :— Hereafter I request the Minister to get ready with the material It will not be postponed hereafter.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఒక డేట్‌కు పోస్ట్ చేసిన తరువాత ముందుగా రిప్లయి పంపించాలని డిపార్టుమెంటుకు పంపిస్తారు-ఎవరైతే పంపలేదో వారి పై ఏక్షను తీసుకోండి.

చైర్మన్ :— చెపుతున్నాను కాదా.

## PAPERS LAID ON THE TABLE

Annual report & accounts of the Singareni Collieries Company Limited for 1984-85.

Minister for Home (Sri Vasantha Nageswara Rao) :— Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table :

"A copy of the Annual Report and Accounts for 1984-85 of the Singareni Collieries Company Limited together with the Audit Report and Comments of the Comptroller and Auditor-General of India thereon, in compliance with section 619-A3 of the Companies Act, 1956."

Annnal Reports of the Godavar Fiertilisers & Chemicals Ltd. for the years 1981-83 & 1983-84.

Sri Vasantha Nageswara Rao :— Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table :

"Copies of the Annual Reports of the Godavari Fertilisers and Chemicals Limited for the years 1981-83 and 1983-84 together with the Audit Reports and the Comments of the Comptroller and Auditor-General of India thereon, in Compliance with section 619-A(3) of the Companies Act, 1956.

Annual Report of the Nagarjuna Fertilisers & Chemicals Ltd. for the year 1983-84

Sri Vasantha Nageswara Rao — Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table :

"A copy of the Annual Report of the Nagarjuna Fertilisers and Chemicals Limited for the year 1983-84 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619-A (3) of the Companies Act, 1956".

Sixth Anuual Report of the A. P. Dairy Development Corporation Limited for the period ended 30-9-1980.

Minister for Education (M- S. S. Koteswara Rao) :— Sir, on behalf of the Minister for Agriculture and Animal Husbandry. I beg to lay an the Table :

"A copy of Sixth Annual Report and Accounts on the working of Andhra Pradesh Dairy Development Corporation Limited together with the Auditor's Report and the Report of the Comptroller, and Auditor-General of India for the period ended 30-9-1980, in persuance of section 619-A of the Companies Act, 1956".

G.O. Ms. No. M & H (E2) Dept., Dated 19-1-1985.

---

Dr. M.S.S. Koteswara Rao :— Sir, I beg to lay on the Table :

"A copy of the amendments issued to rules relating to admission of candidates into Post Graduate Courses in Medical Colleges in the State issued in G. O. Ms No- 33, M. & H. Dept. dated 19-1-1985, as required under section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983."

G.O.Ms. No. 107, M. & H. Dept., dated 14-9-1985.

---

Dr M. S. S. Koteswara Rao :— Sir, I beg to lay on the Table :

"A copy of the order issued in G.O.Ms. No. 107, M. & H. Department, dated 14-2-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Article 371-D of the Constitutions of Inqia/"

Chairman :— Papers laid on the Table.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1985-86

### Voting of demands for grants

### Industries. Village Small Seale Indtstries, Mines and Minerals, Labour and Employment.

శ్రీ జి. మల్లేష :— అధ్యక్షా, కార్మిక శాఖకు, ఉపాధి కల్పనా శాఖకు, పరిశ్రమల శాఖకు సంబంధించిన ఈ బడ్జెటు కేవలం వాగ్దానాలు చేస్తున్నదిగా వుంది తప్ప ఇందులో ఇంకేమి లేదు. నిరుద్యోగులకు, కార్మికులకు, పరిశ్రమలకు పంగనామాలు పెడుతూ, వాగాండబరంతో ఉన్న బడ్జెటు తప్ప ఇందులో ఏమీ లేదు. మన రాష్ట్రంలో ఎంప్లాయి మెంటు ఆఫీసులో 24 లక్షల మంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేయించుకున్నవారు ఉన్నారు ఎంప్లాయి మెంటులో పేర్లు నమోదు చేయించుకొని వారు మరో 80 లక్షల మంది వున్నారు. కోటికి పైన నిరుద్యోగులు మన రాష్ట్రంలో ఉన్నప్పుడు-ఆ నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడానికి మార్గాలు లేక-నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక పరిశ్రమలు మూతపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఐ.ఎల్.టి.డి. లో చీరాల, పరుచూరు ప్రాంతాలలో అనేకమంది కార్మికులు పనిచేసేచోట, ఈ మూతపడే కార్యక్రమం అప్పుడే నుంచే ప్రారంభమైంది. ఆ కంపెనీ మూతపడింది-ఇప్పటికీ అలాగే వుంది. ఈ రాష్ట్రంలో ఉన్న అసంఖ్యాక కార్మికులు-అసంఘటితమైన కార్మికులు థియేటర్లలో, హోటళ్ళలో మోటారులలో, లారీలలో పనిచేసేవారు, వృత్తులు చేసుకునే వారు, గీత కార్మికులు-వీరికి వేతనాలు నిర్ణయించలేదు. రెండు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు చట్టప్రకారం మార్చాలని నిబంధన ఉన్నా-కొన్ని పరిశ్రమలకు 3, 5, 6 సంవత్సరాలకు కూడా కనీస వేతనాల చట్టం అమలుపర్చకపోవడం దారుణమైన విషయం. మన రాష్ట్రం లో పరిశ్రమల పరిస్థితి ఎలా ఉందంటే-పది వేల మంది కార్మికులు పనిచేస్తున్న డి.బి.ఆర్. మిల్స్‌లో అక్రమంగా లాకౌట్ పెట్టారు. సర్‌సిల్క్ మిల్స్ కార్మికులు అక్రమ లాకౌట్‌కు గురయ్యారు. ఐ.ఎల్.టి.డి. విజయ స్పిన్నింగ్ మిల్స్‌లలో పెట్టుబడిదారులైన యాజమాన్యాలు కార్మిక సమస్యలు పరిష్కరించకుండా 12 వేల మంది కార్మికులు పనిచేస్తుంటే 180 మందిని మాత్రమే పర్మినెంట్ కార్మికులుగా నియమించడం జరిగింది. పెళ్ళి చేసుకోమని అంటేనే, పిల్లల్ని కనకుండా ఉంటామని అంటేనే ఉద్యోగాలు ఇస్తామని విజయ స్పిన్నింగ్ మిల్స్‌వారు అంటున్నారు ఘోరమైన నిబంధనలు పెట్టి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పెట్టుబడిదారులు సంక్షేమం చేసే ప్రభుత్వమా లేక కార్మికుల సంక్షేమం చూసే ప్రభుత్వమా అని అడుగుతున్నాను. జరాట్ మిల్స్‌లో ఎన్నోసార్లు లాకౌట్లు ప్రకటించారు. ఆ లాకౌట్స్ కాలానికి నెలవు జీతం ఇపిస్తుందా ఈ ప్రభుత్వం? 130 పరిశ్రమలలో కనీస వేతనాలు నిర్ణయించాలని కనీస వేతన బోర్డు సిఫార్సు చేసినా-అదంతా కాగితాల మీదే ఉంది తప్ప, ఇంతవరకు అమలు జరగలేదు. అవిధంగా డైరీ ఫారమ్, కోళ్ళఫారమ్స్ మత్స్యకారులు మున్నగు 130 ట్రేడ్స్‌కు

సంబంధించిన వారికి మినిమమ్ వేజెస్ దొరకడం లేదు. వ్యవసాయ కార్మికులకు 1983 నుంచి ఇప్పటివరకు జీతాలు పెరగక, పెంచిన జీతాలు అమలు జరగక చాలా దారుణంగా దోపిడీకి గురౌతున్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు- సమస్యలు అలాగే వున్నాయి-పరిష్కారం కాక వారు బాధపడుతున్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచడానికి లేబర్ ఆఫీసర్లను నియమించవలసిన అవసరం వుంది. అయితే అసిస్టెంట్ లేబర్ యిన్స్పెక్టర్లను నియమిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. అది నెరవేరడం లేదు. ఈ వ్యవసాయ కూలీలకు సంబంధించి అత్యంత ప్రధానమైన జీతాలకు సంబంధించినవి అమలు జరగాలంటే లేబర్ యిన్స్పెక్టర్‌ను నియమించాలి. మన రాష్ట్రంలో సమర్థవంతమైన లేబర్ కమీషనర్ పార్థసారధిగా ఉండేవారు. వారిని ఆ డిపార్టుమెంటు నుంచి సడన్‌గా యెందుకు తొలగించినారో అర్థం కావడం లేదు. గుంటూరు జిల్లాలో పొగాకు కార్మికులకు న్యాయం చేసినటువంటి, రాష్ట్రంలో కార్మికులకు చట్టబద్ధంగా న్యాయం చేసినటువంటి పార్థసారధిగారిని ప్రభుత్వం ఎలా పెట్టుబడిదారీ వారి ఒత్తిడికి లొంగి అక్కడ నుంచి తొలగించడం జరిగింది. ప్రభుత్వం పెట్టుబడిదారి వారి ఒత్తిడికి లొంగిపోయి పార్థసారధిని అక్కడ నుంచి తొలగించవలసిన పరిస్థితి ఎందుకు దాపురించింది ? మన రాష్ట్రంలో ప్రజలు యేవయితే ఆశలు పెట్టుకున్నారో ఆ ఆశలన్నీ నెరవేర్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం రద్దు చేసిన కనస్ట్రక్షన్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులు సుప్రీం కోర్టుకు వెళ్ళినారు. సుప్రీం కోర్టు స్టే యిస్తే దీని ఆధారంగా ఒక కోటి 50 లక్షల రూపాయల వరకు అక్కడ ఉద్యోగులకు పేమెంటు చేస్తున్నారు. కనస్ట్రక్షన్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులకు పని కల్పించడం లేదు. వారికి అక్కడ పని కల్పించమని అడిగితే అక్కడ పని కల్పించకుండా దానిని నిర్వీర్యం చేసి, దానిని పంగనామాలు పెట్టి దానిని కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్న పని సరియైనది కాదు. అటువంటి పెట్టుబడిదారీ కాంట్రాక్టర్లకు సిరాశ, పరిశ్రమలకు పంగనామాలు ఇది దివాళాకోరు బడ్జెట్ తప్ప దీనిలో ఉండేవి యేమీ లేదు. "హళ్ళికి హళ్ళి" సున్నకు సున్నగా ఉండేటటువంటి ఈ బడ్జెట్‌లో అంకెల మార్పు తప్ప దీనిలో కన్పించేదేమీ లేదు. ఈనాడు ఎన్నో చిన్న పరిశ్రమలు మూతపడి వున్నాయి. ఈ విధంగా మన రాష్ట్రంలో 3,000 పరిశ్రమలు మూతపడి వున్నాయి. రోజుకు డజన్ల కొలది చిన్న పరిశ్రమలకు సంబంధించిన వారు మూత వేసుకోనే పరిస్థితి వుంది. వారికి సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారు. ఇటు పరిశ్రమల అభివృద్ధికి

అటు నిరుద్యోగులకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం లేకుండా ఉపాధి కల్పన చట్టాలను ఉల్లంఘించే మేనేజిమెంట్సు ఉన్నాయి. ఈనాడు సింగరేణికాలరీస్‌లో ఉపాధి కల్పన ఉల్లంఘిస్తున్నారు. రాష్ట్రంలో నిజమైన నిరుద్యోగులు ఎవరయితే ఉన్నారో వారికి అన్యాయం చేసే కొన్ని పరిశ్రమలలో జరిగేటువంటి అక్రమ రిక్రూట్‌మెంటు ఆపడానికి హైకోర్టు స్టేలు ఎత్తివేసిందని చెప్పినారు. మొత్తం రాష్ట్రంలో వస్తున్నటువంటి అన్ని ఉద్యోగాలకు న్యాయం చేసేటువంటి హైకోర్టు స్టే ఎత్తివేసిన ఫలితంగా సింగరేణి కాలరీస్ రిక్రూట్‌మెంటును ఆపడం ప్రభుత్వం ప్రధానమైన పనిగా తీసుకోవాలి. గనులలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పనకు ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం యివ్వాలని, రాష్ట్రంలో నిరుద్యోగులను నిరాశపరచకుండా చేయవలెను అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C. Ramachandraiah (Cuddapah) :— Speaker Sir, The economic activity of a particular region will have a direct bearing on the economic soundess or otherwise of that particular region. Thanks to the earlier regime, we have created a very good edifice in the industrial field on which the present Govenment also is continuing.

Industrialisation is an indicating factor for the backwardness or otherwise of a particular region. Andhra Pradesh has been endowed with very good resources like minerals, power, water and agricultural produce. In this respect, our financial lending institutions like the A.P.I.D.C and the A P S.F.C. have played a vital role. In fact, A.P I.D.C. is appreciated by the I.D.B.I. because it stood first in the country in creating a congenial atmosphere. But unfortunately, the allocation that has been made to the A.P I.D.C. is only Rs. 7 crores as against a demand of Rs. 10 crores for the financial year 1985-86, because in view of the setting uq of very large and medium industries in the state such as two Fertilizer units, one ordinance Factory and one major steel factory at Visakhapatnam and a host of other industries, naturally it will create a potentiality of promoting medium industries also. To finance all these projects,

the allocation to the lending institutions should be more. So, I request the Minister to keep this inview of this increased allocation.

Secondly, one of the cardinal principles of industrialisation is regional balanced development. Though the edifice has been created, it is not according to the requirements of the regional development. Out of the total of 594 medium and large industries, that have been promoted, only 94 units have been promoted in Rayalaseema. As per the population basis or the surface area, this is very meagre, and that too very scanty rainfall is in our area and most of our people have to depend for their livelihood upon the industries and the rural industries.

One more thing that has to be emphasised at this stage is, industries cannot be sanctioned on political considerations. Some of the units that have gone sick were not located on a rational basis So, that point also has to be kept in view while promoting the industries. Particularly, in my district that atmosphere is not prevailing and the Government has to be congratulated for maintaining the congenial atmosphere and making the activity in complete buoyancy in our district.

With regard to the allocations, particularly, to the industries, Rs. 44 crores is very meagre. For A.P,E.D.C. etc. Rs. 7 crores grant is not at all sufficient. Secondly, A.P.I.D.C. to keep up its tempo, a separate Managing Director has to be appointed for A.P.E.D C. because now one Managing Director is acting for both the Institutions. As the Government is contemplating to make rapid strides in Electronic field, a separate Director is necessary. Three areas have been notified for its development. I request the Government to locate Electronic Complex in every

district because areas like Rayalaseema where the commercial activity is very low, where agricultural activity is very low, we need industries of electronic nature.

Secondly, the attitude of the Central Government in giving industries to Andhra Pradesh is rather discouraging. We have been deprived of the Vizag Alumina Plant. Recently, we received a letter stating that due to paucity of funds it could be taken up. This is inspite of the fact that 80% of the country's bauxite resources are ava lable at Vizag and Srikakulam. The A.P.I D.C. and S.F.C.-financial institutions-are functioning well They stood first in the past five years in the country S.T.C. which is a big organisation is dealing with distribution of note-books to students and cool to the tobacco growers. They should have ndertaken their activities in big activities like exports. There are abundant minerals in the mineral field which we could easily export. While the private mine owners could make substantial profits, the government secotor has failed. Therefore, the administration of STC has to be streamlined and diversified. With regard to the public sector undertakings which are very sick, efforts have to be initiated to make them more viable.

Only Rs. 2 to 3 crores have been allocated for sugar industry and all the cooperative mills are incurring losses. What has been said about cash losses is far from truth. Out of 32 units, 18 of them are in the cooperative sector. A minimum of Rs.10 crores at least has to be allocated for financing the sick units. A regular Managing Director would also have to be appointed to make them more viable. It is ironical that in Managampet where 90% is available and the areas are nationalised, maximum resources are swallowed by private entrepremeurs. With regard to sugar factories, there is plenty of raw material available for setting up distillieries and paper mills.

Though we are getting Rs. 5-6 crores in the shape of excise and commercial taxes, from the products of sugar factories, which is unfortunate. So, I appeal to the Government to allocate at least 10% of the income towards the sugar factories.

With regard to Sericulture, Rayalaseema is one of the greatest beneficiary where 90% of cultivate area isfrom Rayalaseema. There is ample employment potentiality in sericulture. So, allocation could have been doubled in the field of sericulture.

(Bell, Bell)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :— అధ్యక్షా, మన రాష్ట్రములో అత్యంత ముఖ్యమైన మైనింగు డిపార్టుమెంటుకు చాలా తక్కువ ఎలొకేట్ చేశారు. మన రాష్ట్రానికి ఫారెస్ట్ ఎక్సైజు సంపాదించే ఈ మైనింగు డిపార్టుమెంటుకు, లేబరు పొటెన్షియల్ ఎక్కువగా ఉండే ఈ డిపార్టుమెంటుకు చాలా తక్కువ మొత్తాన్ని ఎలొకేట్ చేశారు. ఈ ఎలొకేట్ చేసిన మొత్తం ఏమాత్రం సరిపోయేది కాదు ఇది ఓట్లకు సంబంధించినది కాదు కనుక తక్కువనట్లు ఈ డిపార్టుమెంటుకి ఎలొకేట్ చేశారు. సామాన్య ప్రజలకు ఈ డిపార్టుమెంటు గురించి తెలియకపోయినా ప్రభుత్వానికి బాగా తెలుసు. ఇది లేబరుకు బాగా అవకాశం ఇచ్చేటువంటి ఫీల్డు. చాలా రెవిన్యూ వచ్చే అవకాశం ఉన్నటువంటి డిపార్టుమెంటుకు 7 కోట్ల 90 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ కేటాయింపును పెంచవలసిన అవసరం ఉంది. రాయలసీమలో మినరల్స్ తప్ప, ఎగ్రికల్చరల్‌గా గాని, ఇండస్ట్రియల్‌గా గాని ఇక్కడ ప్రజలకు ఉపాధి కలుగదు. మినరల్స్ కలిగినటువంటి ప్రాంతము రాయలసీమ. మినరల్స్ మీద టాక్సు పెంచేటప్పుడు మన రాష్ట్రములో ఇతర రాష్ట్రాలలో లేనటువంటి పద్ధతిలో యం.ఆర్.ఎన్. పిచ్చి తుగ్లక్ వారి మాదిరిగా 900 పర్సెంటుకు పెంచి తిరిగి దానిని 300 పర్సెంటుకు తగ్గించారు. 300 పర్సెంటు నుంచి మరొక్కసారి ఇంకా తగ్గించవలసిన అగత్యం ఉంటుంది. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు ......

శ్రీ టి. సత్యనారాయణ :— వారు "పిచ్చితుగ్లక్‌మాదిరి" అని అంటే ఎట్లాగు?, ఆ మాటలు రికార్డ్సు నుంచి తొలగించాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— మీ అంతట మీరే పెంచారు. మీ అంతట మీరే తగ్గించారు. అటువంటప్పుడు ఆ మాట అనవలసి ఉంటుంది. మిగతా రాష్ట్రాలతో

పోల్చినప్పుడు యం ఆర్ జి ని 300 పర్సెంటునుంచి యింకా తగ్గించవలసి ఉంటుంది. మినరల్స్ విషయంలో ప్రభుత్వము కొన్ని మెజర్సు తీసుకుంటే ప్రభుత్వం ఆశించిన దాని కంటె ఇంకా ఎక్కువఆదాయం రావడానికి అవకాశంవుంది. మినరల్స్ మీద ప్రభుత్వానికి ఎటువంటిఅజమాయిషీలేదు. అక్కడఎవరి ఇష్టం వచ్చినట్లు వారుమినరల్స్ అమ్ముకోవడం జరుగుతున్నది. హైదరాబాదు సిటీకి రోజు యిసుక, కంకర లారీలు 100 వరకు వస్తూ ఉంటాయి. దీని మీద రావలసిన ఆదాయం రావడం లేదు. దీని మీద ప్రాపరు చెక్-అప్ లేదు. అంతేకాక ప్రభుత్వ విధానం చూస్తూ ఉంటే పెట్టుబడిదారులకు ప్రోత్సాహము యిచ్చే పద్ధతి కనపడుతున్నది కాని పేదవారికి ప్రోత్సాహము యిచ్చే పద్ధతి కనపడడం లేదు. ఈ మధ్యన ప్రభుత్వము బ్లాకు గ్రేనైట్ మీద ఒక ఆర్డరు ఇస్యూ చేశారు. మెషినరీ ఖరీదు ఎంత ఉంటుందో తెలుసా ? ఒక్కొక్క మెషిన్ 30. 40 లక్షల రూపాయల వరకు ఉంటుంది. ఆ మెషిన్ ఎంతమంది కొనగిలరు ? ఎంటర్ ప్రెన్యూర్స్, పెద్ద పెద్ద పెట్టుబడిదార్లు ఈ మెషినరీ కొనగలరే తప్ప సామాన్య ప్రజలు కొనలేరు అని మనవిచేస్తున్నాను. మైనర్ మినరల్ లీజు కొరకు 16-7-1985వ తేదీన జి.ఓ. పాసు చేశారు. వారి అభిప్రాయం ఆక్షను చేసి మినరల్స్ అమ్మాలని వారి అభిప్రాయం అయి ఉండవచ్చు. కాని ఈ పద్ధతి పెట్టుబడిదార్లకు ఉపయోగపడుతుంది కాని పేదవారికి ఉపయోగపడదు. కాబట్టి ఈ జి.ఓను ప్రభుత్వము ఉపసహరించుకోవాలని కోరుతున్నాను. రాయలసీమలో కడప జిల్లాలో నాపరాళ్ళ సాప్స్ ఉన్నాయి. అవి ఎవరి యిష్టము వచ్చినట్లు వారు తీసుకుని పోతున్నారు. తాడిపత్రిలో 300 నాపరాళ్ళ స్లాబ్ పోలిషింగ్ యూనిట్స్ ఉన్నాయి. ఇక్కడ క్రమబద్ధమైన మార్కెట్ యార్డు లేదు. ఇక్కడ క్రమబద్ధమైన మార్కెట్ యార్డు లేనందువలన ఇక్కడ ఇల్లీగల్ మైనింగు ఆపరేషను జరుగుతున్నది. కాబట్టి దీని వలన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోతున్నది. కాబట్టి ఇక్కడ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి క్రమబద్ధము చేసే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం వస్తుందని మనవి చేస్తున్నాను. ఈవాళ రాష్ట్రములో 24 జిల్లాలుంటే 16 ఎ.డి.ఎం.జి. ఆఫీసులున్నాయి. ఈ 16 12 Noon
ఎ.డి.ఎం.జి. ఆఫీసులను ఎలా ఆపరేట్ చేస్తున్నారో ఆలోచన చేయాలి. ప్రతి జిల్లాకు ఒక ఎ.డి.ఎం.జి. ఆఫీసు పెట్టాలని కోరుతున్నాను. ఎం.ఆర్.టి.సి ఏన్‌హాన్స్ చేసినందు వల్ల రావలసిన సిమెంటు ఫ్యాక్టరీలు రాకుండా వెనక్కి పోతున్నాయి. దీన్ని ఆలోచన చేయాలి. సిమెంటు గ్రేడ్ లైం స్టోన్ వేరే రాష్ట్రాలలో అమ్మేది కాదు. ఎవరయినా ఇక్కడకు వచ్చి పరిశ్రమను నెలకొల్పాలంటే ఇక్కడ కాంపిటిటివ్ రేట్స్ వుండాలి.

కాంపిటీటివ్ రేట్స్ వుండాలంటే, ముఖ్యమైన ముడి ఖనిజము లైం స్టోన్‌గాని, బొగ్గుగాని ఎక్కువ వున్నప్పుడు ప్రొడక్షన్ రేటు ఎక్కువ పడుతుంది. ప్రొడక్షన్ రేటు ఎక్కువ వుంటే మిగతా ఫ్యాక్టరీతో కంపీట్ చేయాలంటే కష్టమవుతుంది. ఆ టెక్నాలజీతో చాలా మంది నాకు తెలిసినంతవరకు రెండు ఫ్యాక్టరీలు కాంట్రాక్టర్లకి చెందినటువంటివి, వేరే చోటకు పోవాలని ఆలోచన చేస్తున్నారు. దీనిని ఆలోచన చేయాలి. మినరల్స్‌పైన ఇందాక చెప్పిన జి.ఓను విత్‌డ్రా చేసుకోవాలి. వెంటనే మైనింగ్ మినరల్స్‌ని గ్రాంట్ చేసి, అక్కడ తరువాత పిట్ హెడ్‌లోనే మెషినరీ వుండాలనే నిబంధన పెట్టాలని కోరుతున్నాను. అప్పుడు డబ్బు ఎంత ఎక్కువ రావాలంటే అంత ఎక్కువ వచ్చే అవకాశం వుంది. ప్రతిపక్షమువారు ప్రతిపాదించారని ఎంచుకోకుండా, ఇవి సమంజసమని అనిపిస్తే, వాటినన్నిటినీ రిలాక్స్ చేసేదానికి ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామక్రిష్ణరావు :— అధ్యక్షా, ఈ స్టేట్‌లోని పరిశ్రమల సంగతి చూస్తే, ఇక్కడకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీ పోయింది. మంగళగిరి టైర ఫ్యాక్టరీ, అణు విద్యుత్ కర్మాగారము పోయాయి. జలాన్ని చేకూర్చే పెద్దపెద్ద ప్రాజెక్టులు పోయాయి. ఖమ్మం జిల్లాలో హెవీ వాటర్ ప్లాంటును పెట్టారు. దానిప్రక్కన ఒక థర్మల్ పవర్ స్టేషన్ పెడతామని ప్రపోజల్ వుందింది. అది ఏమైంది ? రాలేదు. హెవీ వాటర్ ప్లాంటుకు టెక్నికల్ పర్సనల్ అవసరం వుంటుంది. దానికిగాను, అక్కడ స్థానికంగా భూములు పోగొట్టుకొని కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్నారు వాళ్ళు టెక్నికల్‌గా తయారు కావాలంటే, స్థానికులకు ప్రిఫరెన్స్ యివ్వాలంటే అక్కడ ఒక పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌ని ఏర్పాటుచేసి, వాళ్ళకు ప్రిఫరెన్స్ యివ్వాలని కోరుతున్నాను.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఫూట్‌వేర్ పరిశ్రమ రావడం లేదు. దానికి ప్రధాన కారణం, నిన్న జరిగిన సేల్స్‌టాక్స్ బిల్లు. ఇక్కడ తయారుచేసే షూస్‌మీద ఇతర కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలలో వున్నదానికంటే ఎక్కువగా మల్టిపుల్ టాక్స్ చేస్తున్నారు. అందువల్ల చెప్పుల పరిశ్రమను పెట్టడానికి ఇండస్ట్రియలిస్టులు ముందుకు రావడం లేదు. పరిశ్రమలు రావాలంటే నేను చెప్పిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సిక్ పరిశ్రమలు చాలా వున్నాయి. ప్రధానంగా గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీ గాని- ఎ.పి. కార్బయిడ్సు ఎలెక్ట్రికల్ వేస్టు ఫ్యాక్టరీ అవి. సర్‌సిల్క్, డి.బి.ఆర్. మనదగ్గర సిక్ మిల్స్ వున్నాయి. వాటిన్నిటినీ ఒక సక్రమమైన మార్గానికి తీసుకొని రావడానికి ప్రభుత్వము ఏమి చెబుతున్నదంటే కార్మికుల ప్రావిడెంటు ఫండును, గ్రాట్యుయిటీని

షేర్ కాపిటల్‌గా, వారి యొక్క వర్కింగ్ కాపిటల్‌గా పెట్టి బ్యాంకుల నుండి అప్పు ఇపిస్తామని అంటున్నారు. అయితే బ్యాంకులు ముందుకు రావడం లేదు. అవి ముందుకు వచ్చేటట్లు సిక్ పరిశ్రమలు పనిచేసేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. కొత్త పరిశ్రమలు తెస్తామని అంటున్నారు. వున్నవే పనిచేయడం లేదు. చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీ 2-3 నెలల నుండి పని చేయడం లేదు. బందులో వుంది. దాని అనుబంధ పరిశ్రమలను తయారు చేస్తామని అన్నారు అవి తయారు కాలేదు. అసలు పరిశ్రమే మూతబడింది పరిశ్రమల విషయంలో మనము చాలా వెనుకబడి వున్నాము.

లేబరు విషయంలో ఈ ప్రభుత్వానికి ప్రాపర్ పాలసీ లేదు జూలై 11న సుప్రీం కోర్టు జడ్జిమెంటు యిచ్చింది. ఏ విచారణ లేకుండా ఉద్యోగం నుండి తీసివేయవచ్చునని అన్నారు. పశ్చిమ బెంగాలులో అక్కడ వామపక్షం వుంది. వాళ్ళు వారి రాష్ట్రములో సుప్రీం కోర్టు జడ్జిమెంటు అమలు జరుపకుండా, షోకాజ్ నోటీసు యిచ్చిన తరువాతనే, ఉద్యోగము నుండి తొలగిస్తామని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము ప్రకటించింది. అదేవిధంగా ఇక్కడ కూడా అమలు చేయకుండా, ఇక్కడున్న ఉద్యోగస్తులకు షోకాజు నోటీసు యిచ్చిన తరువాతనే మనము జడ్జిమెంటును అమలు చేసేటట్లు చేయాలని కోరుతున్నాను. ఎస్మా యాక్టు విషయంలో ఈ ప్రభుత్వము 1983-84లో పునరాలోచన చేస్తామని ఇక్కడ అన్నారు. కలకత్తాలో తెలుగు దేశం పార్టీ ఎస్మా, నాసా చట్టాలు దేశానికి పనికి రావని సంతకం కూడా చేశారు. స్థిరమైన పాలసీ లేకపోవడంవల్ల, మొన్న పార్లమెంటులో జరిగిన చర్చలలో మిగతా ప్రతిపక్షము వాళ్ళు వాకౌట్ చేస్తే, తెలుగు దేశం ఎం.పి.లు వాకౌట్ చేయలేదు. చవాన్ గారు నేను ఆంధ్ర, కర్నాటక, ప్రభుత్వాలను సంప్రతించాను, ఆ రెండు ప్రభుత్వాలు ఎస్మా యాక్టుని అంగీకరించాయని చెప్పారు. ఈ ఎస్మా యాక్టువల్ల మనకు ఎంత మేలు జరుగుతున్నదో-అసలు ఈ ప్రభుత్వము కార్మికుల పక్షాన వున్నామని ఫూరికె కబుర్లు చెప్పడంతప్ప ఈ యాక్టుని తొలగించడం లేదు. ఈ యాక్టు కార్మికులను దోచుకోవటానికి ఇండస్ట్రియలిస్టులకు ఉపయోగపడుతున్నది. పశ్చిమ, బెంగాలులో చేసినట్లుగా, ఈ ఎస్మా యాక్టు విషయంలో ఇక్కడ కూడా చేయాలని కోరుతున్నాను.

గ్రామీణ పరిశ్రమలు చూడండి. చేనేత పరిశ్రమ చూస్తే, మన రాష్ట్రములో 10 లక్షల మగ్గాలున్నాయి. వాటికి సహాయార్థంగా 1984-85లో 6 పైసలు కార్మికులు పెట్టుకుంటే, 3 పైసలు స్టేట్ గవర్నమెంటు, 3 పైసలు సెంట్రల్ పెడుతుందని, ఆవిధంగా మాడర్నైజు చేస్తామని అన్నారు. అయితే 2 వేల చేనేత కార్మికులకు మాత్రమే చేశారు. 40 లక్షల మంది కార్మికులున్నపుడు ఎన్ని శతాబ్దాలు పడుతుందో ఆలోచించండి.

చిల్డ్రన్ లేబరు అనేక వేల మంది వున్నారు. 14 సంవత్సరాల లోపలవున్న వారికి సహాయమైన వేతనం ఇస్తామని అన్నారు. అనేక మంది వర్క్-చార్జిడు ఎన్. ఎం. ఆర్స్. వున్నారు. బ్రిటిషు కాలం నుండి ఈ పేరు వచ్చింది. 10 సం. లు పని చేస్తే పర్మనెంటు చేస్తామని అన్నారు. ఆ పేరును తొలగించడం లేదు. వీళ్ళను పర్మనెంటు చేసి, ఆ పేరును తొలగించాలని కోరుతున్నాను.

ప్రభుత్వము యొక్క పాలసీ స్పష్టంగా వుండాలి. అది లేకపోవడం విచారకర మని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

## NON-OFFICIAL RESOLUTIONS

re: Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handloom Weavers.

శ్రీ బి. సుందరరామిరెడ్డి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జక్కా వెంకయ్యగారు ప్రవేశపెట్టిన రిజల్యూషనుని మనస్ఫూర్తిగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. రిజల్యూషన్ సారాంశం

"This House recommends to the Government to take immediate steps to supply yarn, colour and chemicals at subsidised rates, arrange regular credit facility of a minimum of Rs. 3000/- per loom through financial institutions by supplying pass books and purchase the cloth from the handloom weavers for direct supply to the economically poor consumers under the subsidised cloth supply scheme".

ఇదే మొదటి అంశం. అధ్యక్షా, ఈ చేనేత పరిశ్రమ అనేది ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో చాలా పురాతనమైనటువంటి పరిశ్రమ. ఈనాడు సుమారు 5 లక్షల కుటుంబాలు చేనేత పరిశ్రమమీద ఆధారపడ్డ విషయం మీకు తెలుసు. ముఖ్యంగా చాలామంది చేనేత కార్మికులు దయనీయ పరిస్థితిలో జీవితము గడుపుతున్నారు. ప్రభుత్వం ఈనాడు ఈ బడ్జెటులో కూడా కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది. చేనేత పరిశ్రమవారి అభివృద్ధికి కొన్ని కార్యక్రమాలు చేపట్టే విషయంలో కూడా ప్రస్తావన చేశారు. ఇంకు

మించు వెంకయ్యగారు ప్రతిపాదించినటువంటి రిజల్యూషనుకి ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రపోజల్సులలో ఇంచుమించు కొన్ని సిమిలారిటీస్ వున్నాయి. కాబట్టి ఈనాడు ఈ చేనేత పరిశ్రమమీద ఆధారపడి జీవితం గడుపుతున్నటువంటి కార్మికులను ఆదుకొని వారికి సహాయపడవలసిన అవసరం ఎంతైనావుందనే విషయం కూడా తెలియజేస్తూ ముఖ్యంగా ఈ కోపరేటివ్ సంస్థలద్వారా చేనేత పరిశ్రమను, చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే విషయం ప్రస్తావన చేస్తున్నారు కాని వాస్తవ పరిస్థితులలో ఈ కోపరేటివ్ సంస్థల ద్వారా ఈనాడు చేనేత కార్మికులకు సరియైన ఆర్థిక ప్రయోజనం కలగలేదు అనే విషయం కూడా మీకు నేను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు వారికి కావలసినటువంటిది వారు ఉత్పత్తి చేసినటువంటి గుడ్డకు అంతా కూడా ఈనాడు మార్కెట్ లేని పరిస్థితి ఉంది. కేవలం ప్రయివేటు వ్యక్తులపైన ఆధారపడి వారు జీవితాలు గడుపుతున్నారు. అనేక మంది మధ్య దళారీలు ఏర్పడి ఈ కార్మికులకు కావలసిన నూలుగాని, రంగులుగాని లేకపోతే కెమికల్సుగాని ఎక్కువ ధరలకు సప్లయిచేసి వారు ఉత్పత్తి చేసే బట్టను అంతా కూడా తక్కువ ధరకి వారు కొనుగోలుచేసే పరిస్థితిని కూడా ఈనాడు మనం గమనిస్తూనే ఉన్నాము. కేవలము వారు ఉత్పత్తి చేసినటువంటి ఈ బట్టను సహకార సంస్థలవారు కొనుగోలు చేయకుండా ప్రోత్సాహం లేకుండా వారు ఉత్పత్తి చేసిన బట్టను అంతా ఇదివరకు ఇతర దేశాలకు ఎగుమతిచేసే పరిస్థితి అంతా ఉంది. కాని ఇతర దేశాలకు ఈనాడు ఈ బట్టను ఎక్కువగా ఎగుమతిచేసే పరిస్థితి లేదు. కేవలం మనదేశంలోనే ఇప్పుడు దీనికి మార్కెట్ వసతి కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని కూడా మనవిచేస్తూ వారు ఉత్పత్తి చేసినటువంటి బట్ట అంతకి కూడా మార్కెట్ సౌకర్యాలు కల్పించవలసిన ఏకైక బాధ్యత ఈనాడు ప్రభుత్వంమీద ఉన్నది. ఈ కార్మిక వర్గాన్ని ఏదో విధంగా ఆదుకోవాలి ఆర్థికంగా వారికి ప్రయోజనం కలిగే విధంగా వారికి తోడ్పడాలి అంటే ఈ మధ్య దళారీల చేతులలో వారిని వదిలిపెట్టకుండా ప్రభుత్వమే ముందుకువచ్చి వారికి కావలసినటువంటి పరపతి సౌకర్యం వారికి కావలసినటువంటి ముడి పదార్థాలు, వాటికి కావలసినటువంటి కెమికల్సు ఇతర వస్తువులు అన్నీ కూడా కల్పించవలసినటువంటి ఏకైక బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా కోపరేటివ్ సంస్థలద్వారా ఏ విధంగా కూడా వారికి ఆర్థికంగా ప్రోత్సాహం పొందడంలేదు. ఏ విధంగాను వారికి పరపతి సౌకర్యాలు కల్పించడంలేదు అనే విషయం కూడా మనందరికి తెలుసు. పెద్దూళ్లు

బ్యాంకులద్వారా అయినా కనీసం వారికి ఉన్నటువంటి పాస్ బుక్కు ఆధారంగా ఏ కార్మికుడికి అయినాసరే అవసరమైనప్పుడు వారికి కావలసినటువంటి నూలు కానివ్వండి ఇతర సామగ్రిగాని కొనాలి అనుకున్నప్పుడు వారికి కావలసిన ధన వసతి కల్పించేదానికి నేషనలైజుడు బ్యాంకుల ద్వారా, వారి దగ్గరకు వెళ్ళి ఈ పాస్ బుక్కు చూపిస్తే వారికి కనీసం మూడువేల రూపాయలు పరపతి సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం బ్యాంకులను సంప్రదించి వెంటనే పరపతి సౌకర్యం కల్పించాలి. ఈ రిజల్యూషనుని ప్రభుత్వం ఆమోదించాలని మనవి చేస్తున్నాను. పోతే ఈనాడు ఈ చేనేత కార్మికులు ఉత్పత్తిచేసే ఈ బట్ట పెద్ద పెద్ద మిల్లువారు తయారుచేసే బట్టతో పోటీకి తట్టుకోలేని పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కొన్ని విధానాలు ఉన్నాయి. కొంత పెర్సంటేజి వారు చేనేత కార్మికులు ఉత్పత్తిచేసే బట్ట అంతా విధిగా ప్రభుత్వం కొనాలి అనే విషయం కూడా ఉంది. కాని ఎంతవరకు, ఎంత పెర్సంటేజి వరకు వారు ఉత్పత్తిచేసే బట్టను కొంటున్నారు అనేది మనం పరిశీలిస్తే వారికి సక్రమంగా న్యాయం జరగడం లేదనే విషయం కూడా మనకు అర్థం అవుతూ ఉంది. కాబట్టి ఈనాడు చేనేత కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో ఉత్పత్తిచేసే ఈ బట్టను అంతా కూడా ఈ ప్రభుత్వం సహకార సంస్థల ద్వారా అయితేనేమి లేకపోతే ఇతరత్రా ఈనాడు ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి జనతా వస్త్రాల సప్లయి విధానంలో అయితేనేమి, పచ్చ కార్డు ఉన్నటువంటి వారికి అందరికీ కూడా సప్లయి చేయడానికిగాను. దానిని ఒక సబ్సిడైజుడు రేట్సుకి కొని వారికి మార్కెట్ సౌకర్యాలను కల్పిస్తే దానిద్వారా ఆర్థికంగా వారు నిలబడేదానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తూ ఏదో ప్రిస్టేజికి పోకుండా ఈ రిజల్యూషనను ఖచ్చితంగా ప్రభుత్వం ఆమోదించి బలపరిస్తే వారి ప్రతిష్ట కూడా పెరుగుతుంది చేనేత కార్మికులలో, ప్రజలలో అని మనవి చేస్తున్నాను. ఈనాడు వెంకయ్యగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ రిజల్యూషన్ ప్రభుత్వం ఆమోదిస్తే బాగుంటుంది. ఇది చిన్న విషయం, మూడువేల రూపాయలు వారికి పరపతి సౌకర్యం కల్పించడం వారు ఉత్పత్తిచేసే బట్టను అంతా కూడా ప్రభుత్వమువారు కాని ప్రజలకు ఈనాడు చౌకగా వస్త్రాలు విక్రయించే కార్యక్రమాలలో ఈ బట్టను కూడా ఉపయోగిస్తే లక్షలాది చేనేత కార్మికులకు మేలు జరుగుతుంది. తద్వారా ప్రభుత్వం కూడా వారికి సహాయపడే దానికి అవకాశం ఉంటుందనే విషయం మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

డా ఎస్. చంద్రమౌళి :— ఓరాల చేనేత కార్మికుల పరిస్థితిని గురించి ఈ రిజల్యూషను తీసుకు రావడం సమంజసంగానే ఉంది. కాని ప్రభుత్వం లోటులను

re: Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handloom Weavers.

ఎత్తి చూపించే విధానం అవలంభించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. నిజంగా మన రాష్ట్రంలో రైతుల తరువాత చేనేత కార్మికులు రెండవ స్థానాన్ని పొంది ఉన్నారు. మన రాష్ట్రంలో 30 లక్షల చేనేత కార్మికులు ఉన్నారు. 7 లక్షల మగ్గాలు ఉన్నాయి వారు ఎవరిమీద ఆధారపడకుండా ఏ ఉద్యోగాలు ఏవీ లేకుండా సెల్ఫ్ ఎంప్లాయిడ్ సెక్టారుగా ఉంటున్నారు. అందువల్ల ఈ చేనేత పారిశ్రామికుల పరిస్థితులను మెరుగు పరచడం చాల అవసరం. వారికి నిత్యము పని కల్పించడం అవసరం. ఆ రూపేణా మన ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడం చాల గమనార్హం. చేనేత కార్మికుల సంక్షేమం కొరకు ఎన్నో రకాల కార్యక్రమాలు తీసకుంటూ ఉన్నారు ఈనాడు సొసైటీలలో వారికి షేర్ కేపిటల్ కంట్రిబ్యూషన్ ఏర్పాటుచేసి వారికి మూడువేల రూపాయలు వరకు ఏర్పాటు చేసినటువంటి విషయం మనం గమనించాలి. అలాగనే వారికి త్రిఫ్టు ఫండు స్కీము ఒకటి ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నెలకు 150 రూపాయలు పైన ఆదాయం వచ్చేటటువంటి వీవర్సుకి వాళ్ళ కంట్రిబ్యూషన్ ఆరు పైసలు అయితే గవర్నమెంటు కంట్రిబ్యూషను మూడు పైసలుగా ఉంటుంది. అయితే ఇది నెలకు 150 రూపాయలకు పైన వచ్చేవారికి ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం చేనేత పారిశ్రామికులందరికి, సొసైటీలో ఉన్నటువంటివారికి అందరికి కూడా ఈ విధంగా ఏర్పాటు చేస్తే మంచిదేమోనని మన మంత్రి వర్యులకు సూచన చేస్తున్నాను. అంతేకాక పూర్వంలాగా గుంటలలో మగ్గాలపై నేయడం కాకుండా ప్రభుత్వం మోడర్నైజేషన్ సెంటర్స్‌ను ఏర్పాటుచేసి ప్రస్తుత అభిరుచికి అనుగుణంగా నాణ్యతగల వస్త్రాలను తయారుచేయడానికి ఎన్నో చర్యలు తీసుకొంటోంది. ఇంకాపోతే చేనేత కార్మికులకు వర్కింగ్-కమ్-రెసిడెన్షియల్ కాంప్లెక్సులను ఏర్పాటు చేయడం జరుగుతోంది. 25 మందికి తక్కువ కాకుండా గ్రూప్‌గా వారిని కలిపి ఈ కాంప్లెక్సును ఏర్పాటు చేయడానికి 2,3 లక్షల వరకు నిధులు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాక ఇండివిడ్యువల్‌గా పనిచేసేవారికి షెడ్ ఏర్పాటుచేసుకోడానికి 3 వేల రూపాయల ఋణ సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. ఇక చేనేత కార్మికులకు తయారుచేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధర చెల్లించి ఆప్కో ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకొంటోంది. చేనేత కార్మికులకు మినిమం వేజెస్‌ను కూడా గిట్టడంలేదని ఆరోపణ సర్వత్రా వినిపిస్తోంది. వారు బట్టను తయారుచేసిన ధరకూ, ఆప్కో ద్వారా ప్రొక్యూర్ చేసే ధరకూ చాలా వ్యత్యాసం ఉంది. దాదాపు వెయ్యి రూపాయల నష్టంతో ప్రొక్యూర్ చేయడం జరుగుతోంది. ఇది గమనించి వారికి గిట్టుబాటు అయ్యే పద్ధతిలో

బట్టను కొనవలసిన అవసరం వుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న చీరలు, దోవతులు చేనేత రంగంనుంచి కొనటమే కాకుండా మిల్లుల నుండి కొనడం చేనేత రంగానికి కేటాయించిన విషయం మీకు తెలుసు, ఈ విధంగా అన్ని విధాల చేనేత కార్మికులకు రక్షణ కల్పించి వారి స్థితిగతులను మెరుగుపరచటానికి ప్రభుత్వం నిర్విరామంగా కృషిచేస్తున్నది అంతేకాకుండా ఎగ్రికల్చరల్ లేబరుకు పెన్షన్ ఇస్తున్నట్టుగానే చేనేత కార్మికులకు కూడా అలాంటి సహాయం చెయ్యాలనే ఉద్దేశంతో దానిగురించి ప్రభుత్వం స్టాటిస్టిక్స్ సేకరించడం జరుగుతోంది. ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు చేస్తున్న సమయంలో రాష్ట్ర చేనేత కార్మికులకు అన్ని విధాల రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వమే ఒక బిల్లును ఏర్పాటుచేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అందువల్ల ఈ రెజల్యూషన్‌ను ప్రవేశపెట్టిన గౌరవ సభ్యులు ఉపసంహరించుకోవడం మంచిదని నేను మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఓంకార్ :—అధ్యక్షా, ఇక్కడ [illegible]గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇది చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే తీర్మానం. చేనేత కార్మికులకు రసాయనిక పదార్థాలు మొదలైనవి సబ్సిడైజుడ్ ధరలకు సరఫరా చేయడం, ప్రతి కార్మికుడికి పాస్‌బుక్స్ ఇచ్చి పది వేల రూపాయలవరకూ రుణ సదుపాయం కలుగజేయడం మొదలైన అంశాలు ఇందులో వున్నాయి. ఇవి చేస్తే వారికి ఎంతో ఉపయోగకరం అవుతుంది. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పదలచుకొన్నాను. అదేమిటంటే ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో ఒక కోటి గ్రీన్‌కార్డ్సు వున్నాయి. ఈ కార్డ్సు వున్న వారందరికి 5 మీటర్ల పొడవు చీర, 4 మీటర్ల పొడవు పంచె సప్లయి చేయాలంటే అందుకు సంవత్సరానికి 9 కోట్ల మీటర్ల గుడ్డ అవసరమవుతుంది. ఆ రకంగా చూస్తే ఒక చిన్న మగ్గంపై రోజుకు 4 మీటర్ల గుడ్డ ఉత్పత్తిచేస్తే నెలకు 100 మీటర్లు, అంటే సంవత్సరానికి 1200 మీటర్ల గుడ్డ ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల రాష్ట్రంలో ఏడున్నర లక్షలమంది కార్మికులకు పని లభిస్తుంది. 9 కోట్ల మీటర్ల గుడ్డ ఉత్పత్తి చేయడమంటే ఏడున్నర లక్షలమంది కార్మికులకు సరిపోని పని. ఈ పని చేసినట్లయితే రాష్ట్రంలో జనతా వస్త్రాల అవసరం తీరుతుంది, కార్మికులకు ఉపాధి లభిస్తుంది అందువల్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ పనికి పూనుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇక ఇదివరకు చేనేత కార్మికులకు సహకార సంఘాలను ఏర్పాటుచేశారు. అయితే వాటిని రీఆర్గనైజేషన్ చేస్తున్నామనే

re : Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handlooms Weavers.

పేరుతో వయబుల్ యూనిట్స్‌గా మార్చారు. అయితే ఆలా మార్చేటప్పుడు దానికి సంబంధించిన లూమ్స్‌ను అన్నిచోట్లా ఒకే విధంగా అమలుపరచలేదు. వయబుల్ యూనిట్స్ చేయడానికి సహకార సంఘాలను ఒకదానితో మరొకటి మర్జ్ చేశారు. ఇలా మర్జ్ చేసే సందర్భంలో 500 మగ్గాలుగాని లేక 7 లక్షల టర్నోవర్‌గానీ వుండాలనీ, ఏరియా ఆఫ్ ఆపరేషన్ 8 మైళ్ళు వుండాలని-ఇలా కొన్ని గైడ్‌లైన్స్ వుంటే అన్నిచోట్లా ఈ గైడ్‌లైన్స్‌ను ఒకే విధంగా పాటించడం జరగలేదు. ఈ గైడ్‌లైన్స్ ఒక రాష్ట్రంలో ఒక విధంగా ఉంటే మరొక రాష్ట్రంలో మరొక విధంగా వున్నాయి అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మన రాష్ట్రంలో 1981 నుంచి 1983-84 దాకా 24 ప్రాజెక్టు సొసైటీస్ ఉన్నాయి వాటిలో సుమారు 3 కోట్ల 64 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వాటిద్వారా కార్మికులకు ఉపాధి కల్పన చేయాలనుకొన్నారు. అయితే ఈ 24 ప్రాజెక్టు సొసైటీలలో మూడు మినహా అన్ని దివాలా తీసాయి. ఆలా ఎందుకు జరిగిందో కమిటీవేసి విచారణ జరిపించవలసిన అవసరం ఉంది. ఇది ఆషామాషీగా జరిగింది కాదు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 2171 చేనేత సొసైటీలు ఉంటే అందులో 671 సొసైటీలను లిక్విడేటు చేశారు. మిగిలిన 1500 సొసైటీలను 738 సొసైటీలనుగా మర్జ్ చేసి వయబుల్ సొసైటీలుగా చేశారు. అయితే ఈ విధంగా చేసేటప్పుడు ఇష్టం వచ్చినట్లు చేశారు దీని విషయంలో డైరెక్టర్ ఆఫ్ హాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌తో పెద్ద కుంభకోణం జరిగింది. ఏ సొసైటీ వారయితే డబ్బు ఇచ్చారో ఆ సొసైటీలు దివాలా తీసినప్పటికీ వాటిని ఉంచారు. డబ్బు ఇవ్వని సొసైటీలను విచక్షణారహితంగా మర్జ్ చేశారు. ఈ సందర్భంలో కొన్ని ప్రధానమైన విషయాలను ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను. అవేమిటంటే చిత్తూరు జిల్లాలో ఉన్న పాలమంగళం సొసైటీ పూర్తిగా దివాలా తీసిన సొసైటీ, అది ఎందుకూ పనికిరాదు. దానిని బోగస్ సొసైటీ అన్నారు. దానిమీద విచారణ జరుపుతున్నారు. అలాంటి సొసైటీతో మంచిగా నడిచే మరొక సొసైటీని కలిపి ఒక వయబుల్ సొసైటీ పెట్టారు. అట్లాగే నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి సొసైటీ పూర్తిగా దివాలా తీసిన సొసైటీనే కాకుండా దానిపై విచారణ జరపడానికి నెల్లూరు జిల్లా కలెక్టరు సుజాతారావుగారు ఆదేశాలు కూడా జారీ చేసారు. కాని దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఆ ఆదేశాలు ఇప్పటికి అమలు జరగలేదు. ఆ బోగస్ సొసైటీ క్రింద మరో మంచి సొసైటీ పెట్టారు. ఈ రకంగా చేయడంవల్ల వాస్తవంగా పనిచేసే సొసైటీలన్నీ క్రింద మీద అయిపోయాయి. దీనవల్ల కార్మికులకూ, ప్రభుత్వానికి నష్టం. చేనేత సొసైటీలన్నింటికి సంవత్సరానికి

మూడు కోట్ల రూపాయల అప్పు బ్యాంకులనుంచి ఇప్పించే బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది. ఈ బాధ్యత ప్రభుత్వంపై ఉండడమే కాకుండా గత సంవత్సరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ సొసైటీలన్నీ పని చేయడానికి వీలుగా షేర్ కేపిటల్ క్రింద ఒక్కొక్క దానికి 10 వేలు 50 వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి పూనుకొన్నారు. ఈ రకంగా కోట్లాది రూపాయల ధనం ఎవరి కోసం ధారపోస్తున్నారు ? వరంగల్ జిల్లాలోని బోగస్ సొసైటీలను వారు కోట్లాది రూపాయల ధనం దుర్వినియోగం చేసారని నేను మూడు సంవత్సరాల క్రితం పేర్లతో సహా అన్ని వివరాలు అందజేసాను, గత సంవత్సరం కూడా ఇచ్చాను కాని దురదృష్టవశాత్తూ ఈరోజువరకూ వాటిపై విచారణ జరిపిన పాపానపోలేదు. ఈ సొసైటీల మధ్యలో డైరెక్టరేట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఇందులో బాధ్యులుగా అధికారులు ఉన్నారు. దీనిపై విచారణ జరిపించండి. అవసరమైతే యాంటీకరప్షన్ బ్యూరోకు అప్పగించండి లేదా ఒక హౌస్ కమిటీని వేసి దీనిపై విచారణ జరిపించవలసినదని మనవిచేస్తున్నాను. అంతేకాదు, జనతా వస్త్రాల కొనుగోలులో కూడా పెద్ద కుంభకోణం జరిగింది. ఒక్కొక్క చీరకు, ధోవతికి ఒక్కొక్క రూపాయి చొప్పున చేనేత కార్మికులనుండి వసూలు చేసారు ఆ విధంగా లక్షలాది రూపాయలు వసూలయ్యాయి. ఆ విధంగా వసూలయిన డబ్బు అధికారులకు ఎంత పోయిందో. అనధికారులకు ఎంత పోయిందో విచారణ జరిపించండి.

2-30P.M. కడప, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన డిస్ట్రిక్టు మార్కెటింగు ఆఫీసర్లు వీరయ్య, రాజారామ్ అనే వారిని ఎం.డి. గారు సస్పెండు చేశారు. కార్మికుల వద్ద జనతా ధోవతులు, జనతా చీరలు యిచ్చి వారిదగ్గర రూపాయి, రూపాయి వసూలు చేశారు. ఎట్లా వసూలు చేశారు ? ఆయన చేసిన చర్యను హర్షించలేకపోయి ఆయన మీద ఒత్తిడి తీసుకొచ్చి మళ్ళీ వీరి సస్పెన్షన్ రివోక్ చేసిపెట్టారు. ఆ ఫైలు తెప్పించండి-చూడండి. ఈ మొత్తం కుంభకోణాన్ని మీరు ఏసిబి వారికి అప్పగించండి లేదా హౌసు కమిటీ వేయండి. ఉత్తగా వదిలిపెడితే లాభంలేదు. కాంగ్రెసువారు లంచగొండి తనం గురించి మాట్లాడడం సరిపోదు. యీ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో యీ రకంగా లంచగొండితనం చేనేత రంగంలో విచ్చలవిడిగా పెరుగుతున్నది. అధికారులు, అనధికారులు దీనిలో బాధ్యులుగా వున్నారు. ఎవరెవరు వున్నారో వ్యక్తుల పేర్లు సమాచారంవుంది. రుజువు చేస్తాను. దానికి కావలసిన రికార్డు అంతా వుంది.

నేను బాధ్యతతో చెప్పున్నాను. ఆరోపణ చేస్తున్నాను. హౌసు కమిటీ వేయాలని కోరుతున్నాను. ఇదే సమయంలో వెల్ఫేర్ మేజర్స్ వచ్చినప్పుడు-జక్కా వెంకయ్యగారు చెప్పిన సూచనలతోదాటు నేను 2, 3 విషయాలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. యిపుడు సుమారుగా యిండ్లు అవసరంవున్న పేద కార్మికులు 7 లక్షలు మగ్గాలు వున్నాయి. మనం సగం వరకు అయినా అవసరం అనుకుంటే మూడున్నర లక్షల యిండ్లు కట్టాలి. యీ బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారు. రెండువేల యిల్లు కేటాయిస్తున్నారు. రెండువేల యిల్లు కేటాయిస్తే, సంవత్సరానికి రెండువేల చొప్పున యిచ్చుకుంటూపోతే, ఎన్ని సంవత్సరాలలో యీ మూడున్నర లక్షల కుటుంబాలకు మనం యిస్తాము. కాబట్టి దీనికోసం అదనంగా డబ్బు కేటాయించండి. అట్లాగే, సెక్యూరిటీ కమ్ సేవింగ్స్ స్కీమ్ కూడా పెట్టారు. అదే విషయంలో వెయ్యి రూపాయలు మాత్రమే ఇన్‌స్యూరెన్సు చేశారు. దానిని మూడువేలకు పెంచండి. కార్మికుల దగ్గర 12 రూపాయలు, 12 రూపాయలు ప్రభుత్వం షేర్ ధనంగా యివ్వాలని చూస్తున్నారు. మద్రాసులో సుమారుగా 50 రూపాయలు ప్రభుత్వం భరించేదిగా చూడాలి. యీ సంఘాల్లో మూడు సంవత్సరాలు నిండిన తరువాత ఒక అధికారి పనిచేస్తుంటే అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయాలని వుంది. కాని యీ సూత్రం అమలు జరపడంలేదు. అందులో యీ డైరెక్టరేటులో 15 ఏళ్ళ నుంచి వున్నారు. జాయింటు డైరెక్టరు వం.వారు 6 సంవత్సరాలు పైగా వున్నారు. కుంభకోణాలన్నింటికి బాధ్యత వహించినవారు యిక్కడ వుండి స్వంత గుత్త సంస్థగా చేసుకున్నారు. అది అంతా రూల్సు ప్రకారంగా, మూడు సంవత్సరాలు నిండిన వారిని ట్రాన్స్‌ఫర్ చేయండి. ఈ మొత్తం వ్యవహారంలో అంటే, ఈ ఆర్గనైజేషన్ దాంట్లో అదేరకంగా ఈ ప్రాజెక్టు సొసైటి విషయంలోనూ, జనతా చీరలలో వసూలు చేసిన డబ్బుల విషయంలో యీ మూడు అంశాలమీద ఎ సి బి వారికి అప్పగించండి. లేకపోతే ఒక హౌసు కమిటీ వేయాలని డిమాండుచేస్తూ యీ తీర్మానాన్ని బేషరతుగా అంగీకరించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— చేనేత కార్మికుల విషయంలో రాష్ట్రప్రభుత్వంగాని కేంద్రప్రభుత్వంకాని, కేవలం చిన్నచూపు చూస్తున్నదనే విషయంలో సందేహంలేదు. ఒకవైపు కేంద్రప్రభుత్వం సబ్సిడీ-కేవలం సొసైటీల్లో వుండే చేనేత కార్మికులకు రెండు రూపాయల సబ్సిడీ అనడమే కాకుండా వ్యక్తిగతంగా చేస్తున్న కార్మికులకు కూడా అందుతుందని చెప్పడం సంతోషమే అయినప్పటికి దురదృష్టం ఏమిటంటే, ఆ చేనేత

re : Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handloom Weavers.

కార్మికులు చేసుకునే మాలుకాని, రంగులుకాని, కెమికల్స్‌కాని వాటిమీద ఎక్సైజు టాక్సెస్ కేంద్ర ప్రభుత్వం 41.5 శాతం వసూలు చేస్తున్నది. 30.5 శాతం రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్నది. ఒక్కొక్క ఎకరం నుంచి వచ్చే [illegible] పత్తినుంచి తీసి [illegible] చేసి కార్మికులకు [illegible] ఏమిరాదు. ఈ టాక్సెస్ తగ్గకుంటే ఉపయోగం లేదు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాలు హాండ్లూము మినిస్ట్రీలో కెబినెట్ మంత్రిని వేస్తున్నారు. చేనేత కార్మికులు లక్షలాది మంది ఈ వృత్తిమీద బ్రతుకుతున్నారు. కేంద్రప్రభుత్వం కూడా సపరేట్‌గా కేబినెట్ మినిస్టరును వేసి కార్మికుల పరిస్థితులను చూడవలసినదిగా [illegible] చేస్తు న్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం కూడా చేనేత కార్మికుల విషయంలో [illegible] చేస్తున్నది చాలా తక్కువ బడ్జెటును కేటాయించటం జరిగింది. ఈ గ్రూప్ ఇన్సూరెన్సు 10 వేలు కావాలని, కనీసం హోటల్ వర్కర్స్, మిగతా లేబర్స్ వారికాగా ఏవిధంగా కోరు తున్నారో అలాగే యీ చేనేత కార్మికులకుకూడా 10 వేల గ్రూప్ ఇన్సూరెన్సు స్కీము ఇంట్రడ్యూస్ చేయాలి. చేనేత కార్మికులను కనీస వేతనాల చట్టం క్రింద తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, హోటల్లలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాల చట్టాలు వర్తింపచేస్తున్నటువంటి పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం 500రూపాయలు కనీసం వేతనాల చట్టం క్రిందకు చేనేత కార్మికులను తీసుకురావాలని మనవి చేస్తున్నాను. చేనేత మీద 30 లక్షలమంది మన ఆంధ్ర రాష్ట్రంలో ఆధారపడివున్నారు. వారి యొక్క పిల్లలకు వైద్య, విద్య సౌకర్యాలు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం కలుగచేయాలని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికుడు తన యొక్క ఎంటైర్ ఫేమిలీ [illegible] 5 మంది సభ్యులు కలిసి పనిచేస్తే కూడా నెల మొత్తం 250 రూపాయలు కంటే ఎక్కువ సంపాదించే స్థితిలో లేడు. ఎలా బ్రతుకుతాడో ఆలోచించవలసినది మనవిచేస్తున్నాను అధ్యక్షా, విచారకరమైన విషయం. ఈపురుపాలెంలో 6000 మంది కార్మికులు బాండెడ్ లేబరర్స్‌గా 350 కొట్టాలలో పని చేస్తున్నారు. వారి గురించి ప్రభుత్వం ఏమి ఏక్షన్ తీసుకుంది? రు 167-50 పైసలు నెలకు [illegible] సంపాదిస్తున్నారు. మూడు వేల మంది ఈపురుపాలెంలో చేనేత కార్మికులు దుస్థితిలో వున్నారని మనవి చేస్తున్నాను. ఈ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా అంగీకరించాలని చేనేత కార్మికులకు బ్యాంకు సౌకర్యాలు, ప్రతి కార్మికునికి ఒక పాసు బుక్ ద్వారా నిర్ణయం చేసి ప్రతి బ్యాంకు నుంచి ఆ గ్రామాలలో వుండే చేనేత కార్మికులకు వెయ్యి, రెండువేల, మూడువేలు లోన్స్ ఇచ్చి వాళ్ళు తీర్చుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న యీ

చర్యలలో టాన్సెషన్ సిస్టం రద్దు చేయాలని కోరుతున్నాము. యీ చేనేత కార్మికులను మేము ఎంతో చూస్తున్నామని చెప్తూ దానికి పవర్ లూమ్స్ ఒకవైపు పెంచే పరిస్థితి వల్ల లాభం లేదు. రెస్ట్రిక్షన్స్ ఆన్ పవర్ లూమ్స్ పై తీసుకొంటేనే చేనేత కార్మికులు బాగుపడే అవకాశం వున్నదని మనవి చేస్తున్నాను. పవర్‌లూమ్స్‌పై రెస్ట్రిక్షన్స్ లేవాలి. చేనేత కార్మికులకు చేయడానికి సరిపోయిన కూలి గిట్టడానికి మరి జనతా చీరలు కాని ధోవతులు కాని వద్దుప కాని అనేక రకాల ప్రక్రమలలో పనిచేసే వారి బట్టలు, స్కూలు డ్రెస్సులుగాని ప్రత్యేకంగా వారు మాత్రమే నేయడానికి స్పష్టంగా రిజర్వేషన్ సిస్టం అమలు పరిస్తే తప్ప చేనేత కార్మికులకు లాభం లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నిన్న కాక మొన్న పేపర్లో మీరు ఆప్కో ఆఫీసర్ రాయలసీమలో చేనేత కార్మికులు చేసినటువంటి వాటిని కొనడానికి మీటరుకు రూపాయి, రెండు రూపాయలు లంచం యిస్తే తప్ప కొనమని అన్నట్లు మూడు రోజుల క్రితం పేపరులో వచ్చింది. ఈ విధంగా ఆఫీసర్లు చేనేత కార్మికులను బక్కచిక్కి వారే చచ్చిపోయే పరిస్థితిలో వుంటే వారిని వేధించే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చూసి కనీస వేతనాల చట్టం వర్తించేటట్లుగా 800 రూపాయలు వచ్చేటట్లు, గ్రూపు ఇన్స్యూరెన్సు 10 వేలు వచ్చేటట్లు, పవర్ లూమ్స్‌పై రెస్ట్రిక్షన్ పెట్టేటట్లు చీరలు ధోవతులు మిగతావన్నీ కేవలం వారిచే ఉత్పత్తి చేసేటట్లు కేంద్రంలో సెపరేట్‌గా ఒక కేబినెట్ మంత్రి చేనేత కార్మికులు లక్షల మంది దీని మీద ఆధారపడినటువంటి వారి గురించి ఆలోచించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెపుతూ యీ రిజల్యూషన్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, చేనేత కార్మికులలో మూడు భాగాలుగా వున్నారు. కొందరు సహకార రంగంలో, కొందరు సహకారేతర రంగాలలో....

చైర్మన్ :— యిప్పుడు. యిదే విధంగా డిస్కషన్‌ను అందరినీ పిలుస్తూ పోతుంటే రిజల్యూషన్ గురించి నలుగురైదుగురు మాట్లాడితే బాగుంటుంది. ఎక్కువ మంది మాట్లాడతామంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎంత మంది అయినా పార్టిసిపేటు చేయవచ్చు. నెక్స్ట్ ఫ్రైడేకు క్యారీ ఓవర్ అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డిగారు :— ఒకటి సహకార రంగం రెండు, విడిగా వారు నేసుకుంటున్నవారు మూడు, మాస్టర్ వీవర్స్ దగ్గర షెడ్‌లో నేసేవారు.

శ్రీ సి. హెచ్. విఠల్లురెడ్డి :— వీరు ఏమో అనధికార తీర్మానం ప్రవేశపెట్టారు మాకు అభ్యంతరం లేదు, మేము సపోర్టు చేస్తున్నాము. రెవెన్యూ మినిస్టరుగారు ఏమంటున్నారంటే రెండు, మూడు వారాలు అయినా పెట్టుకునే అవకాశం వుంది కదా యని. ఎందుకంటున్నారంటే భూసంస్కరణలకు, సంబంధించిన రెజల్యూషన్స్ వున్నాయి.-వాన్ని తప్పించుకునేందుకు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఆ ఉద్దేశ్యంతో కాదు. మామూలుగా అనధికార తీర్మానం మీద ఎవరైనా యివ్వాలి. యివ్వడం సంప్రదాయం. అంతేకాని- ఏదో ఆరోపణలు విఠల్‌రెడ్డిగారు చేయడం మంచిది కాదు. అవి వ్యక్తిగతంగా ఆ విధంగా దురుద్దేశాలు ఆపాదించడం మంచిది కాదని హెచ్చరిస్తున్నాను.

శ్రీ యు రామచంద్రరాజు :— వారు ఉద్రేకంగా మాట్లాడుతున్నారు. నేను వారిని కించపరచడంలేదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఇది పొద్దుపోక మాటలుగా వుంది. అసలు విషయం మీద మాట్లాడితే బాగుంటుంది. ప్రభుత్వ పరంగా అయినా ఏదయినా అనధికార తీర్మానం మీద మాట్లాడవచ్చు. దానికి రెస్ట్రిక్షన్ లేదు. రూల్స్ చదవండి లేనివి ఆపాదించుకొని అనవసర సమస్యలను సృష్టించుకోవడం బాగాలేదు.

3 రకాల చేనేత కార్మికులు మాస్టర్ వీవర్స్ దగ్గర షెడ్స్‌లో నేసే వారు, సొసైటీల ద్వారా నేసేవారు, విడిగా నేసేవారు ఇలా మూడు రకాలవాళ్ళు వున్నారు.

సంబంధిత మంత్రిగారు సభలో లేనట్లుంది

మన ప్రభుత్వానికి, డైరెక్టరేట్‌కు ఒక విషయం బాగా బుర్రకు పట్టిపోయింది, అది ఏమిటంటే "మేము చేనేత రంగానికి బాగా కేటాయిస్తున్నాము" అనేది. మీరు కేటాయిస్తున్నది ఏమిటి ? సొసైటీస్, మాస్టరు వీవర్సు నేయించిన బట్టలు తెచ్చి సొసైటీలకు యిస్తున్నారు. ఈ సొసైటీలకు యివ్వడం ద్వారా చేనేత బట్టలు అమ్మినామంటూ రు. 2 కోట్లో ఎంతో రిబేట్ యిస్తున్నామంటున్నారు. మీరు యిచ్చే రిబేట్ ద్వారా సొసైటీస్ మాస్టర్ వీవర్స్ పాలు అవుతున్నాయే తప్ప నేత కార్మికులదాకా వెళ్ళడంలేదు. మేము అడిగింది ఒక్కటే. మాస్టర్ వీవర్స్ క్రిందవున్న లేదా డైరెక్ట్ మగ్గం వున్న కార్మికునికి సొసైటీద్వారా లేదా ప్రభుత్వం ద్వారా నూలు యిప్పించండి, మాకు డబ్బు కూడా అప్పుగా అక్కరలేదు. ప్రతి కార్మికుడు 15 రోజులకో, వారానికో ఒక పెట్టె

నూలు నేయగలుగుతాడు. ఆ 10 కిలోల నూలు పెట్టి మీరే కొని ప్రతి కార్మికునికి యిచ్చి బట్ట తీసుకోండి. కనీస వేతనం రూ. 500/- అయినా వారికి గిట్టే విధంగా చూడండి. మేము అడిగేది ఒక్కటే, మీరు నూలు, రంగులు, రసాయనాలు యిచ్చి బట్టను తీసుకుంటే మేము కూలికి చేసినట్లు అవుతుంది. అది సొసైటీనా లేక ప్రభుత్వమా అనేది నాకు అవసరంలేదు. ఎలా చేసినప్పటికి ప్రతి కార్మికునికి పని వుండడం అనేది ప్రధానం. మాస్టర్ వీవర్స్ క్రింద పనిచేసే వారికి సరియగు కూలి గిట్టేటట్లు చూడండి. జనతా వస్త్రాలవాళ్ళు మాకు తక్కువకూలి వస్తోంది, మీకు తగ్గించి యిచ్చి నేయిస్తామని చెబుతున్నారు. అలా కాకుండా నూలు ఎంతకు యిచ్చి బట్ట ఎంతకు తీసుకుంటున్నారనేది దయచేసి డైరెక్టరేట్ తో అంచనా వేయండి. అలా అంచనావేసి, కార్మికునికి ఎంత గిడుతున్నది అనేది లెక్కవేసి కనీస వేతనం గిట్టే విధంగా చేయాలని మనవి చేస్తున్నాను. మీరు సొసైటీస్ ద్వారా యిదివరకు కంటే ఎక్కువ బట్ట అమ్మిస్తున్నామని ఎన్ని శాస్త్రాలు చెప్పినా లాభంలేదు. నేను మీ డైరెక్టర్ గారిని అడిగేది ఏమిటంటే దయచేసి వారిని నాతో నల్గొండ జిల్లాకు రమ్మనండి. వారికి అక్కడ వున్న కొన్ని సొసైటీలను తనిఖీ చేయమనండి. ఎంతమందికి పని కల్పించగలుగుతున్నారో చెప్పమనండి. వారి మగ్గాలదాకా నేను తీసుకువెడతాను. 2 రోజుల కాలం వారిని స్పేర్ చేయమనండి. మంత్రిగారిని కూడా నేను ఇదే విధంగా ఆహ్వానిస్తున్నాను. 5 శాతానికి కూడా సొసైటీలు పని కల్పించడంలేదు. మిగతా 95 శాతం కార్మికులు ఏమి కావాలో చెప్పమనండి ? ఈ పనిలేదు, యింకొక పనిరాదు. ఇంకో పనికి వెడదామంటే అసలే వ్యవసాయ కూలీలు పనులులేక వలసపోతున్నారు. చేనేత కార్మికులు బొంబాయి, మహారాష్ట్ర గుజరాత్ లకు భీమండి, సూరత్ లకు హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్స్ ను వెతుక్కుంటూ పోదామంటే, అక్కడి పరిస్థితులు మీకూ తెలుసు అధ్యక్షా. మహారాష్ట్రకుపోతే శివసేన వెంటపడింది. గుజరాత్ కు వెడితే కూలీలు వెంటపడి తరిమారు. ఏమి చేయాలో వారికి అర్థం కావడంలేదు. అక్కడి నుండి మిల్లులు తీసివేసినటువంటి పవర్ లూమ్స్ ఒకటి, అదా కార్మికులు ఇండ్లకు తెచ్చుకుంటున్నారు. బొంబాయి టెక్స్ టైల్స్ లో రెండు, మూడు సంవత్సరాలు పని చేసినవారు తమకు వచ్చిన ప్రావిడెంట్ ఫండ్ వగైరాలతో తీసివేసిన మగ్గాలు, మరమగ్గాలు తెచ్చి పెట్టుకుంటూ వుంటే యిక్కడ ఇండస్ట్రియల్ రూల్స్ అప్లెయి చేస్తున్నారు. ఒక్క మగ్గాన్ని తెచ్చి ఇంట్లో పెట్టుకొని నడుపుకుంటూ వుంటే దాన్ని కుటీర పరిశ్రమగా గుర్తిస్తే మీకు వచ్చే నష్టం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. అలాగే 200 లేదా 500 దాకా

మరమగ్గాలు వున్నచోట ట్రైయింగ్ సెంటర్ పెట్టించండి. 10 మంది నిరుద్యోగ యువ కార్మికులను తీసుకొని వారికి డి. ఆర్. డి. ఏ. లేదా మరే సంస్థ ద్వారా అయినా అప్పులు యిప్పించి ట్రైనింగ్ సెంటర్ పెట్టించండి. రంగులు, అద్దకాలు, బట్టలపై ప్రింట్ చేసే పద్ధతి వస్తే మధ్య దళారీలు చేసే దోపిడి కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పనులను మధ్య దళారీలు చేసే వీలుపడకుండా చేస్తున్నారు ప్రధానంగా ఈ వసతులు కల్పించవలసిందిగా కోరుతున్నాను. వెల్ఫేర్ మెజర్స్ కాదు, ప్రధానంగా వాళ్ళకు పని కల్పించడానికి మీ శక్తిని కేంద్రీకరించండి. వెల్ఫేర్ మెజర్స్ గురించి శ్రీ సజ్జా చంద్రమౌళిగారు చెబితే ఆశ్చర్యం కలిగింది. వారు ఇక్కడ నుంచే వచ్చారు. "అంతా బాగానే వున్నారు, బాగానే చేస్తున్నారు, తీర్మానాన్ని ఉపసంహరించుకోండి" అని వారు అన్నారు. నేను చంద్రమౌళిగారిని చేతులు జోడించి అడుగుతున్నాను "అయ్యా నూటికి 80 మందికి పని గ్యారంటీ యిస్తే, నేను ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటాను". నూటికి 80 మందికి పని కల్పిస్తామని మంత్రిగారు హామి యిస్తే .

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి. అలాగే మీరు ఇల్లు కట్టిస్తున్నామని, అదని, ఇదని చెబుతున్నారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎంతమందికి ఇళ్లు కట్టించారో మంత్రిగారిని చెప్పమనండి. అలాగే ట్రెయినింగ్ యిప్పిస్తున్నామంటున్నారు. ఎంతమందికి మీరు ట్రయినింగు ఇప్పించారు ? ఎంత ప్రొడక్షన్ చేశారు వారు ? వారికి ఎంత కూలీ గిట్టుబాటు అయింది, చెప్పమనండి. ఇవన్నీ కాగితాల మీద చూసి సంతోషపడితే సరిపోదు. వాస్తవాన్ని కూడా ఆలోచించాలి. కొంచం క్రిందికి దిగండి. ఎందుకంటే గతంలో కాంగ్రెస్ కూడా కొంతకాలం కాగితాల మీద నమ్మించింది. మొదటి ప్రణాళిక అన్నారు. "అరచేతిలో బెల్లం పెడితే మోచేతిలో నాకవచ్చు" అన్నారు. మొదటి ప్రణాళిక రెండవ ప్రణాళిక అలా అంటూనే 6 ప్రణాళికలు గడచిపోయాయి. కాని వచ్చింది ఏమీ లేదు. వెనుకటికి ఒకాయన పెండ్లి అయింది అరుంధతి చుక్కను చూడవయ్యా అంటే, అరుంధతి చుక్క ఏమో కని పెండ్లికి అయిన ఆరు వందల రూపాయల అప్పు మాత్రం కనబడుతోంది అన్నాడట, 6 ప్రణాళికలు గడిచాక ఆఖరుకు కనబడింది ఏమిటంటే ఏమీ లేదు. వీళ్లు కోటీశ్వరులను బ్రతికిస్తున్నారు తప్ప పేద వారికి ఏమి చేయడం లేదని అర్థం చేసుకొని కాంగ్రెస్ దించి మిమ్ములను తీసుకువచ్చారు. మీరు కూడా కాగితం మీద లెక్క చెబితే లాభం లేదు. వాస్తవంగా పని కల్పించడానికి

ఆలోచించండి. మీరు యిచ్చే 2 కోట్ల రూపాయల రిబేట్‌లో కొంత మధ్య దళారీలకు, కొంత మాస్టర్ వీవర్స్‌కూ పోతోంది. అలా పోకుండా వుండడానికి వీలుగా ప్రతి కార్మికునికి, మీరు యిచ్చే సబ్సిడి చెందే విధంగా చేయండి. నేను కో ఆపరేటివ్స్‌కు వ్యతిరేకం కాదు. కో ఆపరేటివ్ సెక్టర్ నూలు సప్లయ్ చేసి బట్ట కొంటే మాకు అభ్యంతరం లేదు. మీరు సభ్యులుగా చేరండి అంటే వారు చేరడానికి సిద్ధంగా వున్నారు. 5 నుండి 10 శాతం వరకు మాత్రమే యిప్పుడు పని కలుగుతోంది. సొసైటీ పది మంది చేతుల్లో పది వాళ్ళ యిష్టం మీద నడపబడుతోంది. నేను చెప్పేది ఏమంటే కార్మికునికి నేరుగా అందించడానికి మంత్రిగారు ఏమి చెబుతారో దయచేసి చెప్పమనండి. అది సంతృప్తికరంగా వుంటే తీర్మానాన్ని ఉపసంహరించుకుంటాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— మా మైనారిటీస్ గురించి కూడా నాన్ ఆఫిషియల్ రిజొల్యూషన్ సాయంత్రం పెడితే బాగుంటుంది.

చైర్మన్ :— ఆ విషయం స్పీకర్ గారితో చెబుతాను. డిస్కస్ చేస్తాము. ఇప్పుడు మాత్రం కుదరదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, సాయంత్రం లేదండి. రూల్‌లో వుండేవి ప్రతి శుక్రవారం చివరి రెండుగంటలు నాన్‌ఆఫిషియల్ రిజొల్యూషన్స్‌కు కేటాయించారు. అంతేగానీ దీనికి సాయంత్రం కూర్చునేది లేదు.

చైర్మన్ :— నెక్స్ట్ వీకు వస్తుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— గ్యారంటీ ఏమి వుంది ?

చైర్మన్ :— థర్డ్ వీకు యు విల్ గెట్.

శ్రీ డి. చిన్న మల్లయ్య :— అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ జక్కా వెంకయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను ఒకటి, రెండు విషయాలు మనవిచేయదలచుకున్నాను. ఇంతవరకూ ప్రధానంగా మిత్రులు రాఘవరెడ్డి గారు, ఓంకార్ గారు చెప్పిన విషయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే వేరే వారు మాట్లాడవలసిన అవసరం లేదు.
ఈ చేనేత పరిశ్రమ ఆంధ్ర రాష్ట్రములో చాలా పెద్ద పరిశ్రమ. ఇటువంటి పరిశ్రమకు

చేస్తున్నటువంటి న్యాయం ఎట్లా వుంది అంటే బడ్జెట్ పరిశీలన చేసినా, మన రేటూ [illegible] చూసినా నాకు ఆశ్చర్యముగా ఉంటూ పోతున్నాయి. ఆ [illegible] నాకు ఉన్నటువంటి ప్రభుత్వం [illegible] సరియైన న్యాయం [illegible] తప్ప నవినయముగా మనవి చేయదలచుకొన్నాను ఈ సందర్భంలో [illegible] పైన బట్టలు ఇచ్చేటువంటి కార్యక్రమం [illegible] చేనేత [illegible] దగ్గర బట్టలు కొనకుండా మద్రాసు, ఇతర రాష్ట్రాల [illegible] తెప్పించి సేల్ కార్యక్రమానికి పూనుకుంటూ ఉందే ఆ [illegible] వారికి చెందకుండా ఈ కార్యక్రమం తీసుకోవడం [illegible] మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో చేనేత [illegible] కూడా చేనేతవారు తీసుకువచ్చేటటువంటి బట్టలు ఖరీదుచేసి [illegible] మాత్రమే ఈ రూపములో సరఫరా చేసే కార్యక్రమం తీసుకుంటున్నారు. [illegible] చేనేత కార్మికునికి పంపిన బట్టను అతను తయారు చేసేదానికి [illegible] రంగులు సరఫరాచేసి అతనికి సరియైన [illegible] ధర వచ్చే విధంగా దీనిని అన్ని విధాలా సవరించాలని కోరుతున్నాను. ఈనాడు బట్టల మిల్లులు [illegible] పెందాయి. ఈ చేనేతను మనము రక్షించలేకపోతే అది పూర్తిగా నాశనం [illegible] ఉంది. ఇక్కడ సరయిన రక్షణ లేక చేనేత కార్మికులు [illegible] రాష్ట్రాలకు [illegible] భివాండి మున్నగు [illegible] చేనేత కార్మికులు [illegible] రాజమండ్రా అని అంటున్నారు [illegible] బిడ్డలను పోగొట్టుకొని వారు సంపాదించుకొన్న [illegible] నాశనం చేసుకొని తిరిగి మన రాష్ట్రానికి రావలసిన పరిస్థితి వచ్చింది. [illegible] కూడా వారికి చాలా అన్యాయం జరుగుతోంది. రాష్ట్రానికి తిరిగి వచ్చిన [illegible] మనము సరయిన పద్ధతులలో సహాయం అందించడంలో విఫలత చెందాము. [illegible] అన్ని సదుపాయాలు ఇక్కడ లేకనే అక్కడికి పోయారు. చేనేత [illegible] అవసరమైన పద్ధతులలోకాక కాకికి ఎంగిలి చేతితో విదిలించినట్లు [illegible] పద్ధతిలో కాకుండా దీనిని ఆలోచించి సక్రమంగా, [illegible] అభివృద్ధి చేయడానికి కావలసినటువంటి బడ్జెటును కేటాయించాలని మనవిచేస్తూ [illegible] తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, వెంకయ్యగారు ప్రతిపాదించిన తీర్మానం పైన చేనేత కార్మికుల యొక్క సంక్షేమ కార్యక్రమాలపై ఎంతో ఆసక్తితో భక్తితో చాలా మంచి సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 25, 30

re : Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handlooms Weavers.

లక్షల చేనేత కార్మికుల యొక్క ఆర్థిక పరిస్థితి, సర్వదా వ్యాప్తమైన వారి ఆర్థిక అమంగళాన్ని నిర్మూలించి వారి దీన హీన దైన్య దౌర్భాగ్య పరిస్థితులను సంస్కరించాలనే సదుద్దేశములో తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటికే కావలసిన కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యముగా మాస్టర్ వీవర్స్ ఆధ్వర్యములో కార్మిక శక్తిని దోపిడీ చేసే విధానాన్ని పరిశీలించక ప్రతి చేనేత సహకార సంఘములో ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసమున్న ఏ వ్యక్తి అయినా తప్పనిసరిగా సహకార రంగానికి కావలసినటువంటి గౌరవభావాన్ని ప్రతిపాదించవలసిన సందర్భములో మాస్టర్ వీవర్స్ ఆధ్వర్యములో వున్నవారిని సహకార పరిధిలోకి తీసుకురావడంకోసం రు. 160 ప్రభుత్వం అప్పుగా మంజూరుచేస్తూ కేవలం రు. 20 వారు చెల్లించడంద్వారానె వారందరిని సహకార పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఈ రంగానికి నిధులు చాలా తక్కువగా వున్నాయని అన్నారు అది సమంజసం కాదు. 1985-86 సంవత్సరానికి రు. 12 కోట్లు కేటాయించడం జరిగింది. దానికి కావలసిన కార్యక్రమాలు, ముఖ్యముగా వయిబుల్ సొసైటీస్ 2173 వున్న సందర్భములో స్వయంపోషక సంఘాలుగా అలాంటి సొసైటీలను రూపొందించేసి లాభాన్ని పెంచుకునే సంస్థలుగా వుండాలనే ఉద్దేశంకొద్దీ 775 వయిబుల్ సొసైటీస్‌గా వాటిని డిక్లేర్ చేయడంకూడా జరిగింది. నష్టపోయిన సొసైటీలు మరో సంస్థతో చేరడం ద్వారా బాగుపడ్డ సంస్థలకు ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచి నాబార్డ్ ద్వారా, సెంట్రల్ కోపరేటివ్ సొసైటీస్ ద్వారా డిపాజిట్ పెంచడానికి కావలసిన ధనాన్ని ఆ సొసైటీస్‌కి కేటాయించడం జరిగింది. అదే విధంగా 1985-86 వరకు రిబేటుక్రింద ఇవ్వవలసిన రు 680 లక్షలు ప్రభుత్వం బాకీపున్న సందర్భములో దానిని రు. 200 లక్షలకు, రు. 480 లక్షల రిబేటు ధనాన్ని వారికి చెల్లించడం జరిగింది. ప్రొక్యూర్‌మెంట్ ఏస్పెక్టుతో కూడా గత మూడు నాలుగు నెలల్లో ప్రొక్యూర్‌మెంట్ చేసేటటువంటి సొసైటీలకు ధనాన్ని చెల్లించడానికి కావలసిన కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. ఈరోజు చేనేత కార్మికులయొక్క నిత్య కార్యక్రమాలకోసం ఏమైనా ప్రయివేటు సంస్థలు, జాతీయం చేయబడని బ్యాంకులలో 18 శాతంతో రుణం తీసుకోవలసిన అవసరం ఏర్పడుతూ వుంటే నాబార్డ్‌ద్వారా కేవలం ఏడున్నర శాతానికి ఈ చేనేత కార్మికులకు రుణసౌకర్యం కల్పించేటటువంటి పదవకాశాన్ని, సదావకాశాన్ని కల్పించడం జరిగింది క్రెడిట్ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్‌నుంచి సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ డిస్ట్రిక్టు స్థాయిలో వున్నటువంటి సొసైటీస్‌ద్వారా పంపిణీ కార్యక్రమం సందర్భంగా సర్వీస్ ఛార్జెస్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ వగైరావల్ల వచ్చిన నష్టాన్ని భర్తీ

చేయడానికి కూడా సబ్సిడీ రూపంగా 3 శాతం మొత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయించడం జరుగుతూ వుంది. అదే కాకుండా సహకార పరిధిలో ఈరోజు 5.28 లక్షల మంది వున్నారు. ఇందుకుగాను మొత్తం 5.28 లక్షల చేనేత మగ్గాలలో 3.80 లక్షలను సహకార పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఉన్న 1.70 లక్షలను ఈ ఏడవ ప్రణాళికలో సహకార పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వపరంగా లభించే సహాయ సహకారాలను వారికి అందించాలనే ఉద్దేశముతో 1985-86 సంవత్సరములో [illegible] మందిని సహకార పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయం తీసుకున్నాము. దీనికి కావలసిన నిధులు కూడా కేటాయించడం జరిగింది. అదే కాకుండా రీమోడర్నైజేషన్ అన్నారు. సహకార పరిధిలో వున్న ఈ మగ్గాలు పాతపడిపోవడంవల్ల ఈరోజు కొత్తగా రావలసిన మగ్గాలకు రు. 3 వేలని వెంకటయ్యగారు తమ రిజల్యూషన్‌లో అన్నారు. కాని సహకార పరిధిలో రు. 5 వేలు ఆర్థిక సహాయం అందించడానికి అందులో మూడవ వంతు గ్రాంటుగా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా థ్రిఫ్ట్ స్కీమ్. కార్మికుడికి రు. 150 లభిస్తూ వుంటే ప్రతి రూపాయకు 6 పైసలు వంతున, రాష్ట్ర ప్రభుత్వం 3 పైసలు, కేంద్ర ప్రభుత్వం 3 పైసలు వంతున 12 పైసలు ప్రోగుచేసి థ్రిఫ్ట్ ఫండ్‌గా డిక్లేర్ చేసిన విషయం కూడా ఈ ప్రభుత్వం చేపట్టింది. అదే విధంగా థ్రిఫ్ట్ స్కీమ్‌కి అర్హత కలిగిన ప్రతి సభ్యునికి ఇన్సూరెన్స్ స్కీమ్‌లో చేరడానికి అవకాశం కల్పించాము. దీనికి ఇన్స్యూరెన్స్ ప్రీమియమ్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తూ వుంది. ఈ రకంగా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికిగాని, రాష్ట్ర ప్రభుత్వానికిగాని అవసరమైన మొత్తం క్లాత్ హాండ్‌లూమ్ సెక్టర్‌నుంచే తీసుకోవాలనే నిర్ణయం తీసుకోబడుతూ వుంది. ఈ పరిస్థితులలో టెక్స్‌టైల్ మిల్స్‌నుంచి కాకుండా చేనేత సహకార సంఘాలద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలనే ఆలోచన వుంది. గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు జనతా చీరలు, ధోవతులు సప్లయిచేసే కార్యక్రమంలో చేనేత కార్మికులకు పని కల్పించాలనే ఉద్దేశముతో ఈ చేనేత ఏక్టివిటీ టేకప్ చేయడం జరిగింది. గతంలో ప్రక్క రాష్ట్రాలనుంచి మాస్టర్ వీవర్స్ నుంచి కొనుగోలు చేయడం జరిగింది ఈ సంవత్సరములో సహకార పరిధిలో వున్న సహకార సంఘాలనుంచి కావలసిన కార్యక్రమాలు రూపొందించాము. ప్రొక్యూర్‌మెంటు జరుగుతూ వుంది. స్పిన్నింగ్ మిల్స్ ఫెడరేషన్‌ద్వారా నూలు కూడా సహకార సంఘాలకు సరఫరా చేస్తున్నాము. సహకార సంఘానికి చెందిన ఏ సభ్యునికి నూలు ఇచ్చినా ఆ విషయం, అతను గుడ్డలు తయారుచేసిన తరువాత ప్రొక్యూర్ చేసిన

సందర్భాన్ని పాస్‌బుక్‌లో ఎంటర్ చేయడం జరుగుతూ వుంది. సహకార పరిధినుంచే కాకుండా బయటి ప్రదేశాలనుంచి ఒనలా చీరలు ప్రొహర్ చేసే సందర్భాలు లేవు. 60 నుంచి 70 శాతం వరకు నూలు కూడా మేమే సప్లయి చేస్తున్నాము. ఆ నూలుతో ఒక కట్టకు రు 2 ప్రకారం కన్సెషన్ ఇచ్చి సహకార సంఘాలకు సప్లయి చేస్తున్నాము. ఇదే కాకుండా పాత పద్ధతులు వున్న ఈ కార్యక్రమాన్ని చైతన్యవంతమైన ఈ సమాజానికి ఆ పద్ధతిలో నచ్చకపోవచ్చునన్న ఉద్దేశముకొద్దీ ఆధునీకరణ చేయడానికి, రంగములో కొత్త విధానాలు అవలంబించడానికి డిజైన్స్, డ్రాయింగ్స్ వగైరా ట్రెయినింగు ప్రోగ్రాము సెటప్ చేయాలనే ఉద్దేశంకొద్దీ ఏడవ ప్రణాళికా కాలములో మూడు స్థలాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడం, ప్రస్తుత సంవత్సరానికి హిందూపూర్‌లో ఈ కార్యక్రమాన్ని స్టార్ట్‌చేసే నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం తీసుకుంది.

ఏడవ ప్రణాళికా కాలంలో మూడు ప్రాంతాలలో శిక్షణా కార్యక్రమాలను 1-00P.M. ప్రారంభించడం జరుగుతుంది. ఈ సంవత్సరం హిందూపురంలో ఒక శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే ప్రతిపాదన వున్నది. కాలక్రమేణ ఇటువంటి కేంద్రాలను ఒకటి కోస్తా జిల్లాల లోను, ఒకటి తెలంగాణా ప్రాంతములోను నెలకొల్పి, తద్వారా సహకార పరిధిలో వున్న చేనేత సహకార సంఘాల సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యము వుంది. స్వంత ఇల్లు లేనివారికి శాశ్వత గృహ నిర్మాణానికి సహాయాన్ని అందివ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం 2500 మంది సభ్యులకు యిళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని చేసుకోవాలనుకుంటున్నాం. ఇది కేంద్ర ప్రభుత్వంనుండి పొందే సహాయంపైన ఆధారపడి వుంది కాబట్టి అంచెలవారీగా ఈ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలనే సంకల్పంతో వున్నాము. సహకార పరిధిలో లేని చేనేత కార్మికులకు కూడా సహాయాన్ని అందచేసే విషయం. డిస్ట్రిక్టు రూరల్ డెవలప్‌మెంటు ఏజెన్సీ, జిల్లా ప్లానింగ్ బోర్డు ఆధ్వర్యంలో సంవత్సరానికి 200 మందికి వారికి కావలసిన పరికరాలు, లూమ్స్ సప్లయిచేసే కార్యక్రమం వుంది. అవకాశం వుంటే ఇంకా ఎక్కువ కేటాయించే ప్రయత్నం చేస్తాము. ఈ రోజు ఉదయం కొంతమంది చేనేత కార్మికులు ముఖ్యమంత్రిగారిని చూసి విజ్ఞప్తి చేశారు. వారిని అభివృద్ధి పథంవైపు తీసుకువెళ్ళడానికే కార్యక్రమాలు చేపట్టాము. నూలును సబ్సిడీ ధరలకు సప్లయిచేసే విషయం. నూలు ధర మన చేతిలో లేదు. ప్రైవేటు మిల్స్ చాలా వున్నాయి. నూలు ధర విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది. అది వారి పరిశీలనలో వుంది. సహకార పరిధిలో లేనివారు కూడా సహకార సంఘాల పరిధిలోకి వస్తే బాగుంటుంది.

re : Supply of inputs at subsidised rates and arrangement of credit facilities to Handloom Weavers.

సహకార పరిధిలో లేని చేనేత కార్మికులకు కూడ ఆర్థిక సహాయం చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంటుందని అన్నారు. నేషనల్ డెవలప్మెంటు కార్పొరేషన్‌ను స్థాపించ వలసిన ఫలితమైనటువంటి నూలును సరఫరా చేసేటట్లు ఆలోచన చేస్తున్నారు. డి ఆర్ డి ఎ కార్యక్రమం ద్వారా తీసుకోవడానికి అవకాశం వుంది. డివిజనల్ మేనేజర్లుగా అధికారులయిన శ్రీ వీరయ్య, రాజారామ్ అనేవారిని సస్పెండ్ చేసి తరువాత రీఇన్‌స్టేటు చేశారన్నారు, శ్రీ ఓంకార్‌గారు చెబుతూ. వారు చెప్పినట్టు వారిద్దరిని సస్పెండ్ చేసిన చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి కాదు. వారిద్దరిని సస్పెండ్ చేసింది వెదర్‌షీట్స్ ప్రొక్యూర్‌మెంటులో అవినీతికి పాల్పడినారని. దానిపైన రెగ్యులర్ ఎంక్వయిరీ జరిగింది. తాత్కాలికంగా రీఇన్‌స్టేటు చేశాము. అవినీతి చర్యలు ధృవీకరించబడితే నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికి ఆక్షేపణ ఏమీ లేదు. డైరెక్టరేట్‌లో సంవత్సరాల తరబడి రిష్టవేసుకొని సంఘాలను శాసిస్తున్నారు అనే విషయం. అవినీతి, అక్రమ కార్యక్రమాలను పాల్పడే ఉద్యోగులను శిక్షించడానికి ఏ రకమైన ఆక్షేపణ లేదు 3 సంవత్సరాలపైన ఒకేచోట వుండే ఉద్యోగులను మార్చడానికి చర్యలు తీసుకొంటాము. సభ్యులు వ్యక్తపరచిన ఆందోళన అర్థమైనది. వీటిని పరిశీలించడానికి ఆక్షేపణ ఏమి లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— సహాయం సహకార రంగం ద్వారా ఇచ్చినా గవర్నమెంటు ఇచ్చినా, ఎవరిద్వారా ఇచ్చినా ఫరవా లేదు. నూలు ఇవ్వండి. బట్ట తీసుకోండి రిబేటు ఇస్తున్నారు అంటే అది సహకార సంఘాల వారికి ఇస్తున్నారు. వారు 5 శాతం కంటే పని చేయడం లేదు. ఎవరిద్వారా సహాయం చేసినా ఫరవాలేదు. కాని నూలు ఇవ్వండి, బట్ట కొనాలనే మనవి చేస్తున్నాను. ఆర్థిక సహాయం మేము 3000 ఇవ్వాలంటే 5000 రూపాయలు ఇస్తామంటున్నారు. రు. 2000/లు ఇప్పించండి. బ్రతుకుతారు రు. 5000 లు వెయ్యికి ఏ ఒకరికో ఇస్తారు. తమాము అవకాశం ఇన్‌ఫ్లూయన్స్ చేయగలిగిన కొద్దిమందికి దొరుకుతాయి. 5 లక్షల పైన చేనేత కార్మికులు సహకార రంగ పరిధిలోకి వచ్చారన్నారు. 3 లక్షల మందికి పని చూపించే మార్గం చూపించండి. నల్గొండ జిల్లాలో 4 సొసైటీలు చూపిస్తాను. నెల్లూరులో చూపిస్తాను. వారి పరిస్థితి ఏమిటి ? ఎంతమందికి నూలు ఇస్తున్నారు? బట్ట సహకార సంఘానికి దగ్గరే కొందరు అన్నారు. నిజమే సహకార సంఘాల వారు బయట నుంచి కొని ఇస్తూ వుంటారు కనీసం చేనేత కార్మికులకు అప్పు అయినా ఇప్పించాలని మనవిచేస్తున్నాను. బ్రతుకుతెరువు చూపించండి. ఇప్పుడున్న పరిస్థితి

ప్రకారం అయితే 50 సంవత్సరాలు అయినా వారికి ఇల్లు రాదు, మగ్గం రాదు. మాష్టర్ వీవర్స్ దగ్గర పని చేయడం తప్ప ఏమీ రాదు.

శ్రీ ఎం. ఓంకార్ :— 24 సొసైటీలు డబ్బు దుర్వినియోగం వల్ల దివాలా తీసినవి. రీ ఆర్గనైజేషన్ పేరులో, వయబుల్ సొసైటీలుగా పెట్టి మిగతా సొసైటీలను పాడు చేశారు. కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది తగిన ఆధారాలున్నాయి. హౌస్ కమిటీ అయినా వేయండి. లేకపోతే ఎసిబికి అయినా అప్పగించండి. జనతా బట్టల విషయంలో చీర ఒక్కొంటికి ఒక రూపాయి చొప్పున వసూలు చేశారు. ఎంక్వయిరీ పెట్టి ఆఫీసర్లను సస్పెండు చేయడం జరిగితే సందర్భంలో కాదని మంత్రిగారు చెప్పినట్లు నాకు అర్థమయింది ఫైల్ ఎసిబికి ఇవ్వండి. తెలుస్తుంది. లేకపోతే హవుస్ కమిటీ అయినా వేయాలని కోరుతున్నాను. షెడ్ షెడ్స్ దగ్గర తీసుకొంటే తప్పులేదా ?

శ్రీ వి. శ్రీరాములు :— నేనే వారికి నూలు సప్లయి చేసి బట్ట కొనాలని శ్రీ రాఘవరెడ్డి గారు చెప్పినది నేను కూడా బలపరుస్తున్నాను. జనతా చీరలు సొసైటీలకు ఇస్తున్నామని మంత్రిగారంటున్నారు. అందరు చేనేత కార్మికులు సహకార సంఘాలలో చేరే ప్రయత్నం చేస్తామన్నారు. అది సాధ్యం కాదు. 2000 సొసైటీలు వుంటే వయబుల్ సొసైటీలు అంటూ. 600 చేశారు మద్రాసు, బీహారు రాష్ట్రాలలో పెట్టినట్లు నూలు బ్యాంకు పెట్టండి. సబ్సిడీ ధరకు నూలు సప్లయి చేసే గిట్టుబాటు ధర రావడానికి అవకాశం వుంటుంది. హాండ్లూమ్ ఇండస్ట్రీకి సంబంధించిన ప్రొగ్రెస్‌కి అప్రోచ్ కావాలి. వేలాది చేనేత కార్మికులు పని లేకుండా వున్నారు. చేనేత పరిశ్రమ ఎక్కువమందికి ఉపాధి కల్పించే పరిశ్రమ నెగ్లెక్టు చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య :— అధ్యక్షా. ఈ అనధికార తీర్మానమును రాజకీయ భేదాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా అందరూ బలపరచినందుకు అభినందనలు. ప్రభుత్వం చేపట్టిన అనేక స్కీములను మంత్రిగారు చదివారు. చేనేత పరిశ్రమకు చేసిన కేటాయింపు ఏ మాత్రం సరిపోవడం లేదనేది గుర్తించాలి. 30 లక్షల చేనేతవారి జనాభాకు రు. 12 కోట్ల కేటాయిస్తే అది ఏ విధంగా సరిపోతుంది ? మూసివేసిన 107 టెక్స్టైలు మిల్స్‌ని రు. 80 కోట్లు ఖర్చు పెట్టి జాతీయం చేసి వాటి మోడరనైజ్ చేయడానికి రు. 500 కోట్లు ఖర్చు పెట్టి ప్రతి సంవత్సరం రు. 40 కోట్ల నష్టాన్ని

ఖరీస్తున్నారు. 107 మిల్సులో 4 లక్షమంది కంటె ఎక్కువ లేరు. దీనిలో పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందచేస్తున్న సహాయం ఏ విధంగాను సరిపోదు. 5 లక్షల 28 వేల మగ్గాలలో 3 లక్షల 58 వేల మందికి సహకార రంగములోకి తీసుకువచ్చామన్నారు. ఈ రోజున ఆంధ్రదేశములో సహకార రంగములో చేనేత పారిశ్రామికులు పని చేయడం లేదు దీనిని మంత్రిగారు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, లోన్స్ తీసుకోవడానికి మాత్రమే చేనేత సహకార రంగం పని చేస్తున్నది. ఉత్పత్తికి సంబంధించి ఆ సంఘాలు పని చేయడం లేదని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. సంవత్సరం పొడుగునా పని యివ్వడం లేదు. వయబుల్ సంఘాలుగా చేసిన తరువాత కూడా అవి పని చేయడం లేదని గుర్తించాలి. దీనిమీద కమిటీ వేసి గాని, స్వయంగా గాని పరిశీలన చేయాలి 705 వయబుల్ యూనిట్స్‌గా చేశారు. ప్రైవేటు కార్మికులు ఉత్పత్తి చేసిన బట్టను ఈ సహకార సంఘాలు కొని, ఉత్పత్తి చేసినట్లుగా లెక్కలు చూపించి ఆప్కోకు అమ్ముతున్నవి. గ్రామ స్థాయిలో ఈ సంఘాలు పని చేయడం లేదు దీని విషయం ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేయించాలి. నెలకు 25 రోజులైనా పని చూపించే స్థితిలో లేరు. సహకార సంఘాల దివాలా తీసే పరిస్థితిలో వున్నాయని వారు గుర్తించడం మంచిది. గ్రీన్ కార్డ్ హోల్డర్స్ 40 లక్షల మందికి జనతా వస్త్రాలు యిస్తామని ప్రకటించారు దీనివల్ల 40 వేల మగ్గాలకు పని కలుగుతోంది. అంతకంటే ఎక్కువ కలుగదు. జనతా స్కీములు కాని, ఆహార స్కీములు కాని చూస్తే చేనేత కార్మికుల పరిస్థితిని మెరుగుపరచే దానికి ఏ మాత్రము ఉపయోగపడతాయని భావించడం లేదు. మన జనాభాలో 5 శాతం వున్న చేనేత వారికి 100 కోట్లు ఎందుకు కేటాయించకూడదు ? కేటాయించిన 12 కోట్లలో అధికారులకు ఎంత పోతుంది ? మధ్యలో ఎంత పోతుంది ? రిబేటు విషయం. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం. కేంద్రం 50 శాతం కేటాయిస్తుంది. అయినప్పటికీ 3 లక్షల రూపాయల టరన్ ఓవర్ వున్న సొసైటీలకే ఇది వర్తిస్తుంది. ప్రతి సొసైటీకి రిబేటు వర్తించే సూత్రం ఎందుకు పెట్టుకోలేదు ? చేనేత కార్మికుల పరిస్థితి గురించి గుర్తింపు చేయడానికే ఈ తీర్మానము పెట్టాం. నూలు ధర నిర్ణయించడం మన చేతుల్లో లేదంటున్నారు కో ఆపరేటివ్ స్పిన్నింగు మిల్స్ వున్నాయి. కొన్ని నష్టముతో నడుస్తున్నాయి. కొన్ని లాభముతో నడుస్తున్నాయి. ముఖ్యముగా మిస్‌మేనేజిమెంటువల్ల ఈ స్పిన్నింగు మిల్స్ నష్టముతో నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రింద వున్న స్పిన్నింగు మిల్సుకి పనికిమాలిన, నాసిరకం పత్తిని సరఫరా చేయడంవల్ల నష్టాలు

వచ్చి మూతపడే సితికి వచ్చాయి చేనేత పారిశ్రామికుల జీవన పరిస్థితిని మెరుగు పరచడానికి కావలసిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యముతో ఈ తీర్మానమును ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. మంత్రిగారు ప్రకటించనిది ఏమి సరిపోవు చేనేత పారిశ్రామికుల పరిస్థితిని పరిశీలించడానికి వారి జీవనపరిస్థితులను మెరుగుపరచడానికి ఒక నిపుణుల కమిటిని వేసి స్పష్టంగా వారిని బయటకు తెచ్చేదానికి పరిశీలన జరుపుతామని మంత్రిగారు వాగ్దనం చేయకపోవడ విచారకరము ఇప్పుడు జరిగేవి అన్ని సక్రమంగా జరుగుతున్నవనే అభిప్రాయముతో మంత్రిగారు ఉన్నట్లుపున్నారు. అవి సరైనవి కాదు మా పిష్కస్తి మేరకు అటువంటి పరిశీలన జరిపి చేనేత పారిశ్రామికుల సంక్షేమానికి ఒక సంపూర్ణమైనటువంటి చర్య తీసుకుంటామని మంత్రిగారు హామి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఎలపయ్యగారు చెప్పినట్లుగా స్పిన్నింగ్ మిల్స్ ఫెడరేషనుకు యింతవరకు నష్టం వచ్చిన మాట వాస్తవం. గత రెండు నెలల నుంచి దానికి నష్టం రావడం లేదు. నష్టాలు భర్తీ చేయడానికి సాధ్యమైనటువంటి పత్తిని కొనుగోలు చేసి దారం పుష్టంను పెంచడానికి యీ మధ్యన టెక్నోక్రాట్సును మేనేజింగు డైరెక్టర్సుగా వేయాలని నిర్ణయము తీసుకోవడం యింటన్స్ఫ్యాన్స్ కండక్టు చేయడం జరిగింది ముఖ్యంగా చేనేత పారిశ్రామికులకు సరఫరా చేసే పత్తి తద్వారా ఉత్పత్తి అయ్యే నూలు నాణ్యత వగైరా తెలుసుకోడానికి వారం రోజుల క్రిందట ఒక ప్రత్యేగు మిషనరీని ఏర్పాటు చేయడం జరిగింది. నేరం చేసినటువంటి వారిని బెడ్ షీట్స్ ప్రొక్యూర్‌మెంటులో చేసినా జనతా సారీస్ ప్రొక్యూర్‌మెంటులో చేసినా, వారు చేసినా నేరం గురించి ఎంక్వయిరీ పూర్తి అయిన తరువాత తప్పనిసరిగా శిక్షించడానికి ఏ రకమైనటువంటి ఉపేక్షణ లేదు ఓంకారు గారు చెప్పినట్లుగా యీ శాఖకు సంబంధించిన అధికారులు అనధికారులు చేసిన అవకతవకల గురించి ఎ సి. బి కు అప్పగించి విచారణ చేయడానికి ఏ విధంగాను ఆక్షేపణ లేదు. సహకార పరిధిలో లేనటువంటి వ్యక్తులకు సబ్సిడీ రేట్ను పైన నూలును సరఫరా చేసే విషయము గురించి రాఘవరెడ్డి గారు చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సహకార రంగములో వున్నా లేకపోయినా అందరికి యివ్వాలి. అసలు సహకార సంఘాలు పని చేయడం లేదు. సహకార సంఘాల ద్వారా వారికి నూలు యిప్పించబట్టను కొనండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇంతవరకు ప్రభుత్వం ఆశయం, సహకార

పరిధిలో వున్నటువంటి సంస్థను పటిష్ఠం చేసి వాటికి ఆర్థిక సహాయం అందజేసి సంవత్సరం వరకు పని కల్పించాలనే వుద్దేశము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అది జరిగేది లేదు. సంవత్సరం పొడుగునా కార్మికులకు పని కల్పించాలి. సహకార సంఘంలో వున్న 3 లక్షల 50 వేల మందికి సంవత్సరం పొడుగునా నూలు సరఫరా చేసి వారి నుండి బట్ట కొంటారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సంవత్సరం పొడుగునా చేనేత కార్మికులకు పని కల్పించాలనే తుది నిర్ణయముతోనే కావలసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ రూపొందిస్తున్నది. కంట్రోలు క్లాథ్‌ను ఎక్సైజ్‌ల్స్ నుండి విరమింపు చేసి హ్యాండ్లూం సెక్టారుకు యివ్వాలనే కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. విధానసభలో కూడ వున్న ఆశయం లక్ష్యం అదే. కార్మికుడికి సబ్సిడీ ధర మీద నూలు సరఫరా చేసే విషయము తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలిస్తుంది. డి ఆర్ డి ఏ ద్వారా సహకార పరిధిలో లేని మిగతా కార్మికులకు ఋణ సౌకర్యాలు కల్పించే విషయాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఒక పని చేయండి. ఈ శాసనసభ అయిపోయిన తరువాత అయినా రెండు మూడు మీటింగులు పెట్టండి. డైరెక్టరుతోసహా కార్మికులను పిలుద్దాము. కొన్ని సొసైటీలను చూద్దాము. ఆ విధంగా ఒప్పుకుంటే, వారు వ్రాసింది కరక్టా మేము చెప్పేది కరక్టా అనేది తెలుస్తుంది. ఎంతసేపు కాగితాలమీద వున్నదే ఒకటైతే ఏట్లా ? ఆచరణలో వారు వృత్తిని కోల్పోయి లబలబ మొత్తుకుంటున్నారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రాఘవరెడ్డిగారు ఈ విషయాన్ని నిన్న ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కేవలం అధికారులు వ్రాసింది వాస్తవమని ధృవీకరించడంలేదు. అధికారుల అనధికారుల మధ్యన అవగాహన వుండాలి. కార్మికుల శ్రేయస్సుదృష్ట్యా అసెంబ్లీ ముగిసిన తరువాత చేనేత పారిశ్రామికులను పిలువనంట వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నాలు చేద్దామని నిన్న ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. తప్పనిసరిగా పై విషయాలు అన్నీ పరిశీలించబడతాయి.

శ్రీ జక్కా వెంకయ్య :— సొసైటీలు ఉత్పత్తి చేయడంలేదని స్పష్టంగా చెబుతున్నాను. నామకః 5 పర్సెంటుకూడ లేని సొసైటీల పని చేసి దానిమీద పరిశీలన జరుపుతారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సొసైటీలు పనిచేసే విషయంపైన తరువాత కార్మికులకు సబ్సిడీపైన నూలు సరఫరాచేసే విషయముపైన వారికి ఆర్థిక స్తోమతను సమకూర్చే విషయంమీద, అన్ని విషయాలమీద సమగ్రంగా పరిశీలించబడుతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— చేనేత పారిశ్రామికులకు సబ్సిడీ రేట్సు పైన కలర్స్ కెమికల్స్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? కార్డు సిస్టం పెట్టి

ఎవిబిలిటీని బట్టి వాటిని అందజేయడానికి చూస్తారా ? కమిషనరు, సేల్స్‌టాక్సు జక ఎగ్జంప్షన్ యిస్తే దానిని ఆధారముగా తీసుకొని ఎక్కువ మంది రప్పుడు పనులు చేస్తారనే అభిప్రాయం వుంది. ఆ లాభం లేకుండా ఫూల్ ప్రూఫ్ మెథడ్ పెట్టి 30 లక్షల కార్మికులకు కాస్టు సిస్టం పెట్టి డైర్స్ కెమికల్స్ సబ్సిడీ రేట్సు మీద అందిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఇదివరకే చెప్పాను. నూలు పట్ట పైన రెండు రూపాయల సబ్సిడి యిచ్చే కార్యక్రమం చేస్తున్నాము. వారు చెప్పినట్టుగా హ్యాంక్ యార్న్ మీద డైరెక్ట సేల్స్‌టాక్సు లేదు. కెమికల్స్ విషయం సెంట్రల్ గవర్నమెంటు పాలసీ తీసుకున్న యింటిమేషన్ చేసి తద్వారా వాటి సప్లయి చేసే విషయం ఎకౌంట్సు పెట్టే విషయం తరువాత ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— అన్నింటికి మంత్రిగారు పరిశీలిస్తాం, ఆలోచిస్తాము అంటున్నారు. యితమిద్ధంగా స్పష్టంగా చెప్పడం లేదు. పేట లో ఆపరేటివ్ సొసైటీలద్వారా యిప్పిస్తే అభ్యంతరం లేదు. ఆ సొసైటీలను నాగా రన్ చేయించి వారికి వాటి ద్వారా రంగులు, రసాయనాలు యిప్పించి తయారు చేసిన బట్టను కొనండి. అప్పుడు మీరు యిచ్చే రిబేటు సొసైటీలకు గాకుండా కార్మికులకు పోతుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అద్దకం రంగుల కార్యక్రమం సొసైటీలు చేస్తున్నవి.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి :—వారు చేస్తున్నారని అంటున్నాను. మీరు మ ంగు పెట్టండి.

శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి :—మీరు పెట్టినారని, మాకు చెప్పడానికి ఉపేక్షణ లేదు. ప్రస్తుతం సహకార సంఘాలు చూస్తున్నవి అయినా గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలు పరిశీలిస్తానని చెబుతూ ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఎక్స్‌పెర్టు కమిటీని ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రాఘవరెడ్డిగారు చెప్పిన ప్రకారము అసెంబ్లీ ముగిసిన తరువాత చేనేత పారిశ్రామికుల మహాసభను ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కారం పడడానికి వీలు కాని పరిస్థితిలో పరిష్కారం కాని విధంగా వుంటే, ఆలోచన చేస్తాము ప్రస్తుతానికి యీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి వారు అన్ని విషయాలు చెప్పారు గాబట్టి తీర్మానాన్ని పునసంహరించుకుంటే బాగుంటుంది.

శ్రీ జక్కా వెంకయ్య :— చేనేత పారిశ్రామిక పరిస్థితిని మెరుగుపరచడానికి కృషి చేస్తామన్నారు. వారు ఎంతవరకు అమలు చేస్తారో చూద్దాము, అంతవరకు దానిని ఉపసంహరించుకుంటాను.

Chairman :— Now the question is that leave be granted to withdraw the following resolution :

"This House recommends to the Government to take immediate steps to supply yarn, colour and chemicals at subsidised rates, arrange regular credit facility of a minimum of Rs. 3000/- per loom through Financial Institutions by supplying pass books and purchase the cloth from the Handloom Weavers for direct supply to the economically poor consumers under the subsidised cloth supply scheme".

The motion was adopted and the resolution was withdrawn.

re: Rajection of the proposals of the State Government for setting up heaey Industries such as Railway Coach Factory, Ordnance Factory, Atomic Power Plant etc.

Sri G Butchaiah Choudary : Sir, I beg to move :

1-30 P.M "This House expresses its displeasure and unhappiness at the attitude of the Union Government in rejecting the proposals of the State Government to set heavy Industries such as Railway Coach Factory, Ordnance Factory, Atomic Power Plant etc, inspite of the assurance from the State Government to provide all the requisite infrastructural facilities".

Chairman :— Resolution moved.

శ్రీ పి రామచంద్రారెడ్డి :-- ఈ రోజునుంచి కార్యక్రమం ఇచ్చారు. 30వ తేదీనుంచి ఆ కార్యక్రమం ప్రకారం జరుగుతుందని మాకు చెప్పారు. పేపర్లలోను వచ్చింది. మాకు టైం బౌండు టైం టేబులు ఇచ్చారు. దాని ప్రకారం 1-30 అయిన తరువాత బిజినెస్ చేసుకొనడానికి వీలులేదు. అందుచేత హవుస్‌ను ఎడ్జర్న్ చేయాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— హాఫ్ యాన్ అవర్ డిస్కషన్స్ అడిగింది వారు. వారు హవుస్‌ను ఎడ్జర్న్ చేయాలని అంటే మాకేమీ అభ్యంతరం లేదు, ఎడ్జర్న్ చేయండి.

(ఇంటర్రప్షన్స్)

Sri K. Bapiraju :— There are no 'ifs and buts'.

Chairman :— Let us stick to it.

(Interruptions)

Chairman :— I adjourned the House to meet again on Monday at 8-30 a.m.

(The House then adjourned at 1.32 P.M. till 8.30 a.m. on Monday, the 2nd September, 1985).